GOVERNMENT ORIENTAL MANUSCRIPT LIBRARY
INDEXING FOR TELUGU MANUSCRIPT

Sl.	Particulars	Details
1	Language	TELUGU
2	Material	Paper Mss.
3	Bundle Number	TEL B 0813
4	Work Number	R 2624
5	Page No (From... To)	1 to 140
6	Name of the Work	JAGANNATHA STHALA VRITTANTAMU
7	Subject	JAGANNATHA

JAGANNĀTHA STHALA VṚTTĀNTAMU

జగన్నాథ స్థల వృత్తాంతము

Restored from the Library Ms.
D. No. 2612 in the year 1971-72.



శుభమస్తు

మాధళా పంజీ - వోండ్ర ప్రాకృతంగా

ఉన్నందున తెనిగింపు [జగన్నాథ స్థళ వృత్తాంతము].

శ్రీ పురుషోత్తమం శ్రీ జగన్నాథ స్వామి వారి తెంకర్ర సేవకులకు నిరంమించిన ప్రంతెరాజనములు ముధురస్త (దు) సేవా। అనే వృత్సవాలకి అగ్నిశర్మ గడునన్ను విష్ణుశర్మ గడునన్ను జనులు ఉద్దరుంన్ను। ఉరా రాజుగారు తెందటు నానివింత్రత శాత్ర మోజరు తెని సమంచు వండు। రాజుగారి ప్రత్యామ్నాయము దురస్త సేవ చెయ్యం గలవాడు। శ్రీ బల(రామ)స్వామి వారికి అగ్నిశర్మ శ్రీ జగన్నాథ స్వామి వారికి విష్ణుశర్మ ఉరా ఉద్దరుంన్ను వృపనయ 23 నానంతరం పన్నెండు సంవత్సరములు పర్యంతం బ్రంహ్మచర్యాశ్రమ మండే సేవ చేస్తూ వుండ వలసినది. మరిన్నీ సన్యాసుల వద్ద పూజా విధులున్ను జాతర విధులున్ను నేర్చి వుండవలసినది. ఉత్సవాలలోను భోగాలు చెల్లక ముందే। రాజు ప్రసాద పతిని. అగాపట్టు శిరోపావ్ర్య స్వామి వారికి అలంకరించి వృత్సవం ఆఖరం అయిన పిమ్మట। ఆ పట్టు శిరోపావ్ర్యా రాజుగారు ధరిస్తారు। ఉరా రాజు ప్రసాదపతి నే ముందుగా శ్రీ జగన్నాథ స్వామి వారికి అలంకరించి దర్పణం మాలిక ధరించి। చతుస్సముల్లాగే అనగా చువావ చందనాది సుగంధ ద్రవ్యముల చాత స్వామి వారికి పూశి। చందనం చాత సర్వాంగమున్ను పూశి। వస్త్రాలున్ను చూళ్ళా అనే కిరీటమున్ను అలంకరించ వల్సినది। ఉతను అలంక 24 రించిన త॥ పశం పాలకా అనే సేవకుండు వచ్చి ఉరా పైన జర్గిన ప్రకారమే స్వామి వారికి శృంగారంగా - అలంకారములు సవరించు

వలసినది. జాతర మహోత్సవం అయిన త॥ సదరు మందురస్తు
సేవకుండైన విష్ణుశర్మ కర్పూర హారతిన్ని। దూరావక్షతలున్నూ
సప్తవత్తి హారతిన్ని యిచ్చేది. మరిన్ని సంధ్యాకాలమందు హారతి
యివ్వ వల్సినది. తదనంతరం స్వామి వారికి అలంకరించ్చబడ్డ
రాజ ప్రసాదు। మనెక పట్టు వస్త్రంన్నూ పూలల దండ్లు। దవ్వనం
దండలు మొదలయినవి తీసి రాజుగారు వున్న తావుకు
అప్పగింత చెయ్యవలశినది. రాజుగారు హాజరు లేని
పక్షమందు దేవళ పరీక్షా చేతికి యివ్వవలసినది. దేవస్థాన
జాతర నిమిత్తం జ్యేష్ఠ శుక్ల త్రయోదశీ దినమందు భాగవత్
ఆజ్ఞ నూతిలో బురద తీయించ్చి సంప్ర ప్రతిష్ఠ చేయించి
చతుర్దశి రోజున రాత్రి మళ్లీ బావిలో నుంచ్చి (సంప్ర ప్రతిష్ఠ
చేయించి చతుర్దశి రోజున రాత్రి మళ్లీ బావిలో నుంచ్చి) నీళ్ళు
తోడి భంగార పుటిందెలలో వుంచి ఆ నీళ్లకు సంస్కారం
చేసి వస్త్రం చుట్టి వుంచవలసినది। దేవస్థాన మంహోత్సవాన
కున్నూ, గుండిచా మహోత్సవానకున్ను స్వా......... కు
గుళ్లో నుంచి పైకి విజయం చేశినప్పుడు స్వామి వారి పట్టు
తాళ్లు ప.......ని వాండ్లు విజయం చేయించవల్సినది-
వెం యాత్రకు [Page 2] యేం వాక్యాలు స్వామి వార్ని అన
వల్సినదో। ఆ వాక్యాలు —ఆ సమయంకాలల్లో పాడవల్సినది.
రాజుగారు వుత్సవ కాలాల్కు హాజరు లేని పక్షమందు రాజా
గారు తమెవరికి యెవరుకా యిచ్చి లేం చెప్పిన జిల్లాస్త్రాలో
స్వామి వారి తమెదుల .... వుపచారములు చేతురో।
అవి అన్నిన్నీ రాజుగారికి బదులుగా యీ విష్ణుశర్మ చేయాల్సినది.
దేవళ పరీక్షా శివాలయమును గూర్చిన సంగతులు విచారిస్తు

వున్నప్పటియున్నూ, కార్ఖానా జరిగించేటప్పటున్న దేవళ
పరీక్ష..... కూడా ఇతను వుండ్డి। అన్ని భాగల్లో
చెయ్యవల్సినది. స్వదేశస్థలకున్నూ। విదేశస్తులకున్నూ।
స్వామి వారి పుష్పాలు ప్రసాదాలు తమెవరికి లేం బా॥
యిచ్చి శెలవు యివవ వల్సినా వారిక ఆ బా॥ శెలవు యివ్వ
వలసినది. శ్రీ స్వామివారి సింహాసనాను యింతను వెళ్లేటప్పుడు
తలను వేష్టను చుట్టుకొని వెళ్లవలసినది. తేం తేం వుత్సవాల
లో యీ పైన చెప్పిన ప్రకారం యితను స్వామివారికి అలంకారం
చి కార్ఖానా జరిగిస్తారో ఆ అన్ని వుత్సవాలకున్ను స్వామివారి
భాండాగారం నుంచి ఒక సొడీ దుప్పటిన్ని మరిన్నె రెండేసి
బట్టల బా॥ న యితను పుచ్చుకొంటూ వుండవల్సినది. శ్రీ
జగన్నాథ స్వామి వారికి పూజలు చేసే పండాలను పదముగ్గు
రిని నిర్మించినారు. సముద్ర తీరమందు నెలకు ఒక పం
డ చొప్పున 12 నెలలున్ను జపము చేయువల్సింది. విరంత
రమున్ను 3 గ్గురు పూజారి పండాలున్ను వక సుదర్శన
పండా యీ నల్గురు శ్రీ స్వామివారికి పూజ చేయవలసి
నది. స్వామివారి పూజ చేస్తున్న పూజారులు శ్రీ స్వామి
వారి దంత ధావన సేవ మొదలుకొని రాత్రి స్వామివారు
పవళించే పర్యంతరమున్ను వుపవాసము వుండవల్సినది.
అరుణోదయం వరకే స్నాన సంధ్యలు కాచేని దేవాలయం
లోనికి వెళ్లి పాద ప్రక్షాళన చేసి ఆచమనం చేసి స్వామి
వారికి దంత ధావనం సేవ చేయువల్సినది. యీ పండా
స్వామివారికి దంత ధావన చేసే వరకు హాజరు కాలేక
పోతే పనుపాలక ఆనగా స్వామి వారికి స్నంగారంచే

సేవకుడు దంత ధావన సేవ చేయగలడు... త్రిధూపా
లయందున్న స్వామివారు సింహాసనం మీద పీఠ వేసి
కాని కూర్చుండి స్వామివారికి పూజ చెయ్యవలసినది.
ద్వాదశాక్షర మంత్రంచేత శ్రీ బలరామ స్వామి వారికిన్ని,
మంత్రరాజంచేత శ్రీ జగన్నాథ స్వామి వారికిన్ని, భువ
నేశ్వరీ మంత్రంచేత సుభద్రా దేవికిన్నీ, సుదర్శన మం
త్రంచేత సుదర్శనమున్ను, పూజ షోడశోపచారము
లను చెయ్యవల్సినది. పర్వ జాతరలయందున్న
సింహాసనం మీద పీట వేసి కాని ఆ పీట మీద వుండి
శ్రీ స్వామి వారిని షోడశోపచారములుగా పూజ చెయ్య
వల్సినది. కార్తీక మాసమందు, బాల ధూప పూజా
భోగములన్నీ ఆ పీఠమీద వుండే చెయ్యవల్సినది.
కడమ . . . . పూజలు మొదలైనవి సింహాసనం దిగువ
నుండి పూజ చేయవలసినది. వోఢణా జాత్రకు
మార్గశిర శుద్ధ 6 మొ. [Page 3] మకర సంక్రాంతి వరకు
స్వామి వారికి బట్టలు కప్పి వుంటారు గనుక యీ దిన
ములలో దిగువనుండే పూజ చెయ్య వల్సినది. యీ
పూజా ధూపాలున్ను అయిన తరువాత త్రికాలా
లయందున్న హోమం చెయ్యవలసినది. మూడు ధూపా
లున్ను అయిన తరువాత వుప్పన పూజలు మూడు
చెయ్యవలసినది. ప్రాతఃకాలమందు స్వామివారి పాక
శాలలో హోమం చేసి వైష్ణవాగ్నిచేత సంస్కారం
చేసి నిత్యం హోమం చెయ్యవలసినది. యీ పూజ
వంతు పూజార్లకు దేహా రుగ్మత చేతనేమి, మరేదైనా

నిమిత్తంగా అనుపపత్తి సంభవించినప్పుడు మరి
ముగ్గురు పండాలు సిద్ధంగా వారికి బదిలీ పూజ
చెయ్యడానికి వుండవల్సినది. చూళా, నూళా,
అనగా పుష్పాలు మాలికలు వస్త్రాలు మొదలైనవి
స్వామి వారికి పండా కించిన్మాత్రం అలంకరించిన
పిమ్మట పసుపాలకా అనే సేవకుడు వస్త్ర మాల్యాది
లేపనాలు స్వామి వారికి శృంగారంగా చెప్ప అలంకరించ
వలసినది. జాతర వుత్సవాలలో పూజచేసే ముద
రస్త్ర సేవకులు జ్క 2కి శ్రీ జగన్నాథ స్వామివారి ముదు
రస్త్ర సేవకుడైన ~~వా~~ విష్ణుకర్మ నిర్వంశం అయినందున
పండా యీ సేవ చేయగలందులకు నియమించబడ్డాడు.
గుండిచా మండపాలు, దేవస్నాన మండపం, దాళా మండ
పం యీ మూడున్ను పండా ప్రతిష్ఠ చెయ్యవల్సినది.
ఏదైనా వుత్సవాలకు సమస్తమైన దేవాలయాలలో
వున్న దేవతా మూర్తులు సవారీ సేవలకు బయలు వెళ్లే
టప్పుడు శ్రీ జగన్నాథ స్వామివారి వద్దనుంచి ఆజ్ఞా మా
లా అనగా ఆ దేవతలకు బయలుదేరే నిమిత్తం ఆజ్ఞ
యిచ్చినట్టుగాను శ్రీ జగన్నాథ స్వామివారి మాలికె వా
కటి అన్ని దేవతలకు పంపించే మర్యాద గనుక ఆ జా
ప్పన ఆజ్ఞా మాల కూడా వుత్సవ దినములలో యీ
పండాయే సమస్త దేవతలకు యివ్వగలడు. ఏటా
రథోత్సవానకు నూతన రథాలు చేసే ఆరంభమందు
స్వామివారి పూజ చేస్తూ వున్న వంతు గల ముగ్గురు
పూజార్లును మూడు మాలికలు ముగ్గురు మూర్తులు

శ్రీ బలభద్ర శ్రీ జగన్నాథ శ్రీ సుభద్రా స్వాముల వద్ద
నుంచి తీసుకొని రథం మీద కర్రకు అలంకరించ వల్సి
నది. రథ యాత్రకు తొలినాడు ఇలా ముగ్గురు
పండాలున్ను మూడు ఆజ్ఞా మాలికలు స్వామివారి వద్ద
నుంచి తీసుకొని వెళ్లి రథాలకు అలంకరించి రథాలు
స్వామివారి సింహద్వారం వద్దకు తెప్పించ వల్సినది. మ
రిన్ని రథాలకు ప్రతిష్ఠ కూడా ఇతడే చేయించ వల్సి
నది..... ను దినంన గుళ్లోన్ స్వామివారు వున్న
ప్పుడు రథాలకు మేడు దున్నలున్ను బలి ఇవ్వ
వల్సినది. రుక్మిణీ వివాహమందు రుక్మిణీ దేవి స్వామి
వారి వద్దకి బ్రాహ్మణ్ణి కుంటియస్మా(దో) ద్వారా అనే బ్రా
హ్మణ్ణి పంపించినప్పుడు అందు స్వామివారు చెప్ప
ప్రత్యుత్తరము సదరహి పూజా పండా యథావిధిగా
చెప్పవలసినది. శ్రీకృష్ణ జన్మదినానకు తొలినాడు
భూదేవి భారం వహించ లేక బ్రహ్మతో చెప్పుకొన్న
మీదట భూభార నివారణార్థం స్వామివార్ని గూర్చి
బ్రహ్మ ప్రార్థన చేసినట్లుగా ఒక బ్రాహ్మణుడు బ్రహ్మ
వేషం వేసుకొని స్వామివారి వద్దకు మనవి చేయ వచ్చి
నప్పుడు (Page 4) అందుకు స్వామివారు ప్రత్యుత్తరవు
పూజారే ఇవ్వ వలసినది. సమస్తమైన సర్వ ఉత్స
వాలయందున్ను గుళ్లోన్ వున్న విగ్రహాలతో రేం విగ్రహం
రెంకట వుత్సవ దినమందు ఆ వుత్సవము పూజారే
చేయించ వలసినది. చందన యాత్రకు చిత్రక చందనాల్
బిహారి చందనాల్, ఇలా నలభై దినములున్ను బంగారపు

కట్లు పట్టుకుచ్చులతోటి వున్న విసన కర్రలు ముగ్గురు
పండాల చేత బుచ్చుకొని మూడు మూర్తులకు విసర
వలసినది. సర్వ యాత్రలందు స్వామివారికి యజ్ఞోప
వీత ధారణమున్ను, వస్త్ర ధారణమున్ను మంత్ర యు
క్తంగా పండాతే చేయించ వల్సినది. దేవాలయం
పరీక్షకు సమస్తమైన పూజలలోని ప్రసాదమున్ను
ఇస్తూ వుండ వలసినది. జ్యేష్ఠాభిషేకం అయిన పిమ్మ
ట రథోత్సవ పర్యంతం స్వామివారు అనాసర ఘరాన్
అన్న స్థలమందు వుంటారు గనుక ఇలా సమయమందు
దాయితా పతి అనే సేవకులతే స్వామివారి పూజలు
అన్నీ చేయు వల్సినది. వీరు చేసే పూజల వద్ద ఒంటో
వృద్ధుడున్ను బుద్ధిమంతుడున్ను జాగ్రత్త పరుడు
అయిన ఒక పండా మాత్రం కని పెట్టుకొని యుండ వల్సి
నది. స్వామివారికి సమస్తమైన భోగాలకున్ను మూడు
మూర్తుల వద్ద ముగ్గురు పండాలను ముగ్గుల పెట్టుతూ
ఉండడానికి వుండ వలసినది. ప్రాతఃకాలమందు ము
ఖ ప్రక్షాళన భోగం, త్రికాల్యాలయందు మూడు ధూపా
లు, మూడు కాలాలయందున మూడు పుష్పాన్న
భోగాలు, మధ్యాహ్నమందు దవాకడమా భోగం
బాడా శింగార భోగం రాత్రి భాగమందు, వుదయ
కాలమందు వల్లభ భోగం, శయన కాలమందు పుష్పాం
జలి భోగమందున్ను, యథావిధిగా జర్గుతూ యున్న
భోగాలు గాక జాతర దినములయందు జాతర భోగాన
కున్ను, ఇలా చెప్పిన సమస్త భోగాలయందున్ను బాండా

గారం నుంచి బాల్యం ముగ్గు తెచ్చి పందా పెట్టుతూ వుండవలసినది. ఇలా చెప్పిన యావత్తు భోగాలకున్ను పందారే పోయవలసినది.

పశుపాలకుల నియామకం:- పశుపాలకులు 12కి నిత్య సేవకు ముగ్గురున్ను, వీరిలో ఎవరికైనా అశుచి మొదలైన నిమిత్తములు వచ్చి అనుపపత్తి సంభవించును అని వీరితో కూడా మరి ఒక పశుపాలకుడున్ను కనిపెట్టుకుండవలెనది. ఇలా పశుపాలకులు వుదయాన్న స్నానం చేసి దేవాలయం లోకి వచ్చి కాళ్లు కడుక్కొని ఆచమనం చేసి భండారం వద్ద కాపు వున్న మేకావో అనే వానితో తన రాకడనున్ను, తాను స్వామివారి వద్దకి గర్భగుడిలోకి వెళ్లడమున్ను తెలియజేసి మరి గుళ్లోకి వెళ్లవలెనది. స్వామి వారికి వస్త్ర మాల్యాది నిర్మాల్యములు విసర్జన చేయించి మళ్లీ ఒక వస్త్రం ధారణ చేసి సింహాసనం దిగువ పీట వేసుకొని కూర్చుండి మూడు అద్దాలు మూడు మూర్తుల కెదురుగా వుంచి దర్పణంలో ప్రతిఫలించిన బింబుకు దంతధావన చేయించి, ఆచమనం చేయించి ధూపదీప పంచామృత స్నానం చేయించి సుగంధ ద్రవ్యములు కల్పిన వుశీరిగ పిండి శుద్ధి ఆమలక స్నానం ప్రథమ ముందు వుష్ణోదకము చేత నున్ను తరువాత చల్లని నీళ్ల చేత నున్ను చేయించి సింహాసనం మీదకు వెళ్లి స్వామివారి నిజ మూర్తికి సన్నపు బట్టతో తుడిచి కర్పూరం పూసి। వస్త్రాలు అలంకారములు మాల్యములు సుగంధమయిన చందనాది ద్రవ్యములు చేత నున్ను అలంకరించి

-[illegible]

బాహ్యైన వుదంతు ధూపం చేయు వల్సినది. మరిన్ని స్వామి వారికి ఏమి సమయంతాన్న ఏం వేషము వేయించ వలెనో। ఆ ప్రకారం వస్త్రమాల్యాదులను విసర్జించి ఆ వేషానుగు తగిన వస్త్రమాల్యాదులు అలంకరించ వల్సినది. ద్వాదశ యాత్ర — [Page.5] ప జాత్ర లేదు యాత్రలలో ఏమి వేషము వేయించ వల్సినదో అది వేయించ వల్సినది. స్వామి వారి నుంచి విసర్జన చేసిన వస్త్రాలు అలంకారాలు వుత్తరం ఇంటి భండారం మీద మనిషి అయిన మేకావో చేతికి ఇచ్చి అప్పగించి తిరిగి కావలసినప్పుడు పుచ్చుకొంటూ వుయుండ వల్సింది. సమస్త మైన జాతర్లలో పందానున్ను ముడుకస్త సేవకుడున్ను స్వామి వారి వస్త్ర మాల్య సుగంధాదులు కొద్దిగా అలంకరించిన పిమ్మట పశుపాలకో అనే సేవకుడు సర్వాంగంకు చందనాది లేపనములు మాల్యాలు మొదలైనవి యథావిధిగా అలంకరించవలసినది. సింహాసనం మీద నుండి చందన జాతరల్యాజాన విసర వలసినది. వారి తోడో పక్షికి। అధిభాస వస్త్రం। అనగా తెలనాడే తెప్పించి సిద్ధంగా వున్న నూతన వస్త్రాలు। పందా ముడుకస్తా। ఇలా ఇద్దరితో కూడా। పశుపాలకో ఇలా ముగ్గురు వస్త్రాలను పుచ్చుకొని గుడిచుట్టు ప్రదక్షిణం చేసిన పిమ్మట పశుపాలకో అని అతను ఆ వస్త్రాలు స్వామి వారికి ధారణ చేయు వలసినది. మరింకా అలంకారములు మొదలైనవి స్వామివారికి భూషణ చేసి। ఏమనగ, బాగా చేయించ వల్సినదో। ఏమనగ వంకర అయినదో, అతికినదో। ఇవి బాగు చేయించడమునకు

దేవాలయం పరీక్షకు రిపోర్టు చేసి ఆ వస్త్రములు అతనికి అగపర్చు వల్సినది. సంవత్సరం మధ్యన స్వామి వారికి దశావతారాల వేషాలు వేసేటప్పుడు, బలరామ స్వామి వారికిన్నీ, జగన్నాథ స్వామి వారికిన్నీ యిద్దరు పశుపాలకులు వేషాలు వేయించేది. జ్యేష్ఠాభిషేకాలు అయిన తరువాత స్వామి వారు (అనసరంలో) (దాయితా పతి (మహా) రా)లతో వున్నప్పుడు దా(యి)యితాపతి అనే సేవకులతో కూడా అలంకరించడానికి పశుపాలకులు కూడా వుండవల్సినది. స్వామి వారికి శృంగార వేషాలు వేయించి పారకార్। ముదలీ। అనే యిద్దరు కాపు వున్న వారలకు యీ పశుపాలకులు తమ కట్టుకొన్న వస్త్రాలు యథావత్తు బహుదానిచ్చి వెళ్ళవల్సినది. స్వామి వారికి సమస్తమైన ధూపావసరముల యందున్ను స్వామి వారి నిర్మాల్యం దేవళ పరిచారకునితో ఏకంపాయసం యిస్తూ వుండవల్సినది.

స్వామి వారి వద్ద దాయితా, పతి, అనే సేవకులను నియమించబడ్డ విధానం:—

సత్యయుగమందు శ్రీ నీలమాధవ స్వామి వారికి శబర వంశీకుడైన విశ్వావసు అనే ఒక చెంచు వాడు శ్రీ స్వామి విగ్రహమునకు సేవ చేస్తూ వుండె వాడు గనుక వాడికి బదిత వాడి వంశీకుడైన దాయితా అనే వాడు సేవ చేయవల్సినది. ఇంద్రద్యుమ్న మహారాజు పురోహితుడైన విద్యాపతి అనే బ్రాహ్మణుడు సేవ చేస్తూ వుండే వాడు గనుక యిప్పుడు ఆ సేవ చేసేటందుకు గాను ఆ వంశీకుడే పతి అనే సేవకులు సేవ చేయ్యం గలరు.

యీ దాయితా, పతి, యీ రెండు వంశీయుల లోను వయో వృద్ధులయిన యిద్దరు సరదార్లు కావలసినది. దాయితా సరదారుడు తన వంశీకులు జాగ్రత్త గలిగి సేవ చేస్తూ వుండేలాగు శిక్షించడానికి పెత్తనం వహించవల్సినది. పతి వంశ సరదారుడు తన వంశీకులు సేవ చేసే యెడల జాగ్రత్తగా చేసే లాగున్ను శిక్షించ వల్సినందుకు పెత్తనం వహించి యుండవల్సినది. శ్రీ స్వామి వారికి దక్షిణాంగం పతి అనే సేవకుడు సేవ చేయుచున్నాడు। వామాంగం దాయితా అనే వాడు సేవ చేయ్యుచున్నట్టు కావల్సినది. శ్రీ స్వామి వారి దేహం బహు కాలంకు జీర్ణాంగ అయిన్ను [Page 6]లో తెల్పిన జ్యేష్ఠాభిషేకానంతరమందు స్వామి వారు అనసరఘరా। అనే స్థలములలో వున్నది ౧౫ దినములలోను విగ్రహం బాగు చెయ్య వలసినది। అది కాషాఢ మాసం వచ్చినప్పుడు। విశ్వకర్మను వెంటను తీసుకొని అరణ్యానికి వెళ్ళి పండు వేప చెట్టు చూచి అది తెప్పించి। దేవాలయము ఉత్తర భాగమందు। కయిలి కుంట్టి వంరా। అనే యింట్లో విశ్వకర్మ చేత నూతన దారు విగ్రహం చేయించి ఆ విగ్రహంకు సప్తావర్తిగా వస్త్రాలు చుట్టి। కస్తూరి చందనాది ఔషధ లేపనములు లేపన చేసి ఘటన చేసేది. స్వామి వారికి ప్రతి యేటా జరుగుతూ వుండే జ్యేష్ఠాభిషేక మహోత్సవము మొదలు కాని రథ మహోత్సవము ఆఖరు పర్యంతం। యీ మధ్యను యీ దాయితా పతి అనే సేవకులు జాగావృత్తాదులు సంతకాలు పట్టడానికి నిమిత్తము లేదు. జ్యేష్ఠాభిషేక

తృ
వృత్తివాన కున్ను। రథోత్సవమున కున్ను స్వామి వార్ని
స్థానం నుంచి ప్రైకి తీయ్య వల్ప ఉంటుంది కనుక అందుకు
పట్టుకాబ్వరుమునకు స్వామి వారికి పట్టుదారాల చేతుల
వద్ద కట్టుగలందులకు ముందుగా స్వామి వారికి
పట్టు బట్టలు చుట్టే నిమిత్తం యీ వృత్తివారు తాంబారు
షారకాబ్ అనే సేవకులును బెంక్రా అనే సేవకుడును।
కుమారింకా భట్టబ్। యీ ముగ్గురున్ను మహాల్ బీ
వాళ్ళ తేసుకొని। దాయిత పతి అనే యిద్దరు సేవ
కుల యింట్లకు వెళ్ళి వారిని తేసుకొని రావలసినది.
వారు అప్పుడు వచ్చి దేవళ పరీక్షా చోట బట్టలు బహు
మానమున్ను చందనాది తేపనములు పుచ్చుకొని స్వామి
వారి— పట్టు వస్త్రాలు పట్టుదారాలు చుట్టు వల్పనది.
యీ దాయిత, పతి, అనే సేవకులు స్వామి వారికి।
పాండు విజయం। అనగా స్వామి వార్ని విజయం
చేయించ వల్పనది. యీ చెప్పిన స్వామి వారి—
విజయం చేయించడానికి నాను స్వామి వారి అడుగు
పడే స్థలాల్లో తలగడా దిండ్లు వేయు వల్పనది. దేవ
స్నా స్థానం అనగా జ్యేష్ఠాభిషేకాత్తైన స్వామి వారు దక్షిణా
ముఖం అయి అక్కడే నుంచి। అనాసర్ ఘరా। అనే
యింట్లోకి పశ్చిమ ముఖంగా వెళ్తారు కనుక స్వామి
వారు దక్షిణాముఖమాన్నప్పుడు హారతులు పతి అనే
సేవకుతే యివ్వ వల్పనది. రథాంగయాత్రల యందు
దూర్వాక్షతలు హారతులున్ను స్వామి వారికి యిచ్చి
దూర్వాక్షతలు విజ్జల్లడమున్ను, పతే యివ్వ వల్పనది.

ద్వాదశ యాత్రలకున్ను (శ్రీ) సుభద్రా దేవి అలంకారము
లు వస్త్ర కౌల్యాదులు మొదలైనవి అలంకరించి వేషం
వేయడం యీ పతి సేవకుడే చేయవలసినది. [Page 7)
మరిన్ని దూర్వాక్షతలు హారతులను యివ్వవలసినది.
శ్రావణ మాసంలోన్ శంఖచక్రయోగ దినమందు మాధవు
మార్పులకున్ను పతే సేవకుడున్ను వేషం వేయవలసినది.
శ్రావణ పౌర్ణమి దినమందు సుదర్శన మహాత్ముని
నివాసం లోంచి మార్కండేశ్వరుని వద్దకు తేసుకొని
వెళ్ళ వల్పనది. మరిన్ని ఆ దినమందు బలభద్ర
జన్మం కనుక। గావమావలోన్। అనే మ(శ్రీ) చెట్టు వద్దకు
(శ్రీ) సుదర్శన మహాత్ముని తేసుకొని వెళ్ళి యథావిధిగా
పూజలు చేయ్య వల్పనది. (శ్రీ) జగన్నాథ స్వామి వారి—
యజ్ఞోపవీత ధారణం చేయించేది. స్వామి వారి
అవయవాలు ఏమన్నా భిన్నం అయినట్టయితే।
అనాసరా। లో స్వామి వారున్నప్పుడు బాగు చేయించ
వల్పనది. స్వామి వారు అనాసర ఘరాలో వున్న
పదిహేను దినములలోను పదమూడవ దినమందు
స్వామి వారి దేహము మీద నుంచి రాలిన చందనం
నిర్మాల్యం రాజుగారికి యివ్వగలందుకు దేవళ పరీక్ష
చేతికి యివ్వవల్పనది। పరీక్షకున్ను। పరకురణో
అనగా దేవాలయం కరణం కున్ను చందన నిర్మాల్యం
యివ్వ వలసినది. స్వామి వారు। అనాసర। గృహంలోన్
పదిహేను దినములు వున్నప్పుడు హారతి అయిన తరువాత
యీ దాయిత పతి అనే సేవకులు అందరున్ను పచ్చ...

జన
బట్టలు౹ ౧కి – బా॥న పుచ్చుకొనవలసినది. స్వామివారికి
ఖావి అనగా బియ్యం పిండి ముదక పెట్టి, అనసర స్నానం
తో స్వామివారి దేహమునకు లేపనం చెయ్యవలసినది. కనుక
అందుకింద ధాన్యం ఆయా సేవకులు పుచ్చుకోవలసినది.
7 (కనుక అందుకింద ధాన్యం ఆయా సేవకులు పుచ్చుకోవలసినది)
స్వామివారి దేహానికి అవుషధం కింద ఆయాపై కమాణాల
గవ్వలు పుచ్చుకొనవలసినది. మరి వేరు ఆయా సేవా
క్రమ కింద అనుస్కారు గమాణా గవ్వలు పుచ్చుకొనవల
సినది. స్వామివారు 'అనసర' స్నానములో వున్న
దినములలో పదో దినమందు మూడు మూర్తులకు
మధ్య వున్న సుభద్రా దేవియొక్క భోగాలు ఆయా సేవ
కులు పుచ్చుకోవలసినది. జ్యేష్ఠాభిషేకానికి తొలి
నాడున్న సునాబా వుత్సవం అనగా రథోత్సవం
తొమ్మిది దినములున్న సుభద్రా దేవి భోగం ఆయా సేవ
కులు పుచ్చుకోవలసినది. అనసర స్నానమందున్న
స్వామివారికి సమస్త మాయినవారు చేయించిన భోగా
లున్న పుచ్చుకోవలసినది. స్వామివారి పాత వస్త్రా
లున్న చందనం మొదలైనవి ఆరు వేసాలు రాజుగారి
కిన్నీ కడమ పది వేసాలున్న ఆయా సేవకులు పుచ్చు
కోవలసినది.

స్వామి వారి 'వస్త్రా' అనగా ఆయుష సామానులు
ఎంతవత్తూ ఆయా సేవకులు పుచ్చుకోవలసినది. అధికాషా
ఢ మాసం వచ్చినప్పుడు నూతన దారువులు ప్రతిష్ఠ
చేస్తారు కనుక ఆ సంవత్సరం స్వామివారి వస్త్ర చంద

నాదులు, శస్త్రాదులు మొదలైన సమస్త వస్తువులన్ని
జీర్ణ (Page 8) ధారువతోటి కూడా పుంచవలసినది
గాని ఎవరికిన్ని చెందవలసినది లేదు. స్వామివారికి
జ్యేష్ఠాభిషేకాది మొదలు కాని రథయాత్ర ఆఖరు
పర్యంతం ఆయా మధ్య స్వామివారికి సమస్తమయిన
వారు యిచ్చిన వస్తువులతో పట్టు వస్త్రాలు కుడి
శిఖర చక్రానకు కట్టే నిషాని గుడ్డ చందనం చామ
రలు రేసుమగల భత్తాలు మినహా కడమ వస్తువు
లు ఆయా సేవకులు పుచ్చుకొనవలసినది.
శ్రీముఖ శింగారి అనగా చిత్రకారుల నిరుపించిన
క్రమము:-

ఆషాఢ కృష్ణ 13 నాడు మొదలు ధూపం
అయిన తరువాత ఛత్ర, చామరం, వీర కహాళ్,
బాజా బజంత్రి ఆయా నౌకర్లు అందరున్ను ఆయా వస్తు
వులు పుచ్చుకొని కర్పూర చందనాలు కలిపిన సుద్ధ
రంగు పట్టుకొని చిత్రకారి యింటికి వెళ్లి, ఆయా
వాయిద్య విశేషాలు, ఛత్ర చామరాదులతో కూడ
ఆ చిత్రకారుని దేవాలయంలోకి తీసుకొని వెళ్లిన
తరువాత దాయితాపతి అనే సేవకులు కించి
న్మాత్రం స్వామివారికి రంగు పూసిన తరువాత ఆయా
శ్రీముఖ శింగారి బాగా రంగు వెయ్యవలసినది.
ఈ శ్రీముఖ శింగారి అనే చిత్రకారుడు స్వామివారికి
సర్వాంగమున్ను రంగు చేసి నేత్రాలు సమదృష్టిగా
రంగుతో తీర్చవలసినది. ద్వాదశ యాత్రలలో నున్న

మరిన్ని చిత్రరువు వెయ్యవలసిన దినములయందు
స్వామివారికి రంగు వెయ్యవలసినది. రథాయాత్ర
లో స్వామివారు ఇంద్రద్యుమ్న గుళ్ళికి వెళ్ళినప్పుడు
న్ను మళ్ళీ వచ్చి, యథాస్థానమందు ప్రవేశించినప్పు
డున్ను రథ ఘుట్టన చేత స్వామివారి దేహమందు రంగు
ఎక్కడైనా చిట్లినట్టాయిన ముందుగా దాయితా
పతి సేవకులు కొంచం రంగు చేసిన పిమ్మట శ్రీ
ముఖ చిత్రకారి బాగా రంగాయించవల్సినది. స్వా
మి వారికి రంగాయించిన దినమందు ఒక మొహరు
స్వామివారి భండారం నుంచి ఆ సేవకుడు పుచ్చు
కోవల్సినది. స్వామి వారికి, బాంధేలాగి, అనగా రంగు
వెయ్యడం అయిన తరువాత దేవళ పరీక్షా కున్ను,
పరకరణాల్ కున్ను, ప్రసాదం ఇవ్వవలసినది. స్వామి
వారికి బాగా తాలానాకా- అనగా చిక్కని పంచ
రంగులు విమానుగా రాయవల్సినది. నూలు తోటి
ఎక్కడా వంకరలు రాకుండా కొలచి ఆ కాలలో
వుంచవలసిన రంగులు రాయవల్సినది. ఇది ఆషాఢ
బహుళ చతుర్దశి దినమందు ఈ రంగు వెయ్య
వలసినది. ఆషాఢ బహుళ అమావాస్య రోజున
మిగిలి (Page 9) చిక్కని దిద్ది మెరుగు పెట్టే రంగు
మునుపటి రంగు మీద రంగాయించవలసినది.
శ్రీ బలరామ స్వామి వారికి ధవళ పుండరీకాక్ష మూర్తి
గా రంగు వేయవలసినది. అంశం అంతా బలరామ
స్వామి వారికి పన్నెండు మార్లు రంగు వేయవలసినది.

శ్రీ జగన్నాథ స్వామి వారికి నీల మేఘ శ్యామ రంగు
లాంటి శ్యామ సుందర మూర్తిగా రంగు రాయవల్సి
నది. మరిన్ని ద్వాదశ లేపనములు వెయ్యవలసినది.
శ్రీ సుభద్రా దేవికి కుంకుమ వర్ణం రంగు లాంటి రం
గు వెయ్యవలసినది. ఆషాఢ బహుళ అమావాస్య
వెళ్ళిన మర్నాడు ఆషాఢ శుక్ల పాడ్యమి రోజున స్వామి
వారికి నేత్రోత్సవము అనగా నేత్రాలకు రంగు వెయ్య
వలసినది.

అంగా మహా బనా- అనగా స్వర్ణ కాష్ఠ ప్ర
తిమలు పులకాపు చేసే బ్రాహ్మణ సేవకుల్ని నియ
మించవలెను. ఈ అంగా మహా బనా సేవకుడు
సువర్ణ ప్రతిమలకు పులకాపు చేసే వస్త్రాలు ధరించ
డం మొదలైన అలంకారములు వెయ్యవలసినది. అర్ధ
నారాయణా స్వామి వారిని నిరంతరమున్ను జగమో
హనం ద్వారా వద్దకు చేతుల మీద పట్టుకొని తీసు
కొని వచ్చి, దొంబారం- అనే ఆసనం మీద స్వామివారి
నిల్వ చేతల భోగమున్ను, పరతిన్ని ఇచ్చి భాండా
గారమందు వుంచవల్సినది. ఏ యాత్రలకు ఏ
విగ్రహంకు ఉత్సవం చేయించవచ్చునో నాడు ఆ
విగ్రహం శ్రీ జగన్నాథ స్వామివారి వద్దికి తీసుకొని
వెళ్ళి స్వామివారి ఆజ్ఞా మాలిక తీసుకొని తదనంతరం
ఆ విగ్రహాలను విమానం మీద ఎక్కించి ఉత్సవం
చేయించవల్సినది. ఉత్సవం అయిన తరువాత ఎ
ప్పటి వలె భాండాగారమందుంచవల్సినది. శ్రీ లక్ష్మీ

విగ్రహాంకు వుత్సవం చేయవలసిన దినమందు యధా
విధి వుత్సవం చేసి రెండొప్పటి వలెను లక్ష్మీ విగ్రహ
మును సుఖ్ఖాకి వేంచేపు చేసి శ్రీ జగన్నాథ స్వామి
వారి వామ భాగమందు నిల్ప వల్సినది. లక్ష్మీ విగ్రహం
భాండాగారమందు వుంచ నక్కర లేదు. స్వామి వారి
వామ భాగమందు నిల్ప వల్సినది. జ్యేష్టా నక్షత్రమం
దు పంచముఖి ప్రతిమను జేసుకు మీద ఎక్కించి
దేవాలయం చుట్టూ మూడు మాట్లు తిప్పి జగమో
హనం ద్వారం వద్ద దించి అక్కడ శైతల భోగం వరక
తిన్న యిచ్చి తదనంతరం భాండాగారమందు వుంచ
వల్సినది. శ్రీ జగన్నాథ స్వామి వారికి జ్యేష్ఠ మాసమం
దు దేవస్నాన మహోత్సవానకు స్వామి వారు అభిషేక
మంటపము మీదికి పోదు విజయం చేసేటప్పుడు
స్వామి వారి అడుగు పడే స్థలమందు వెంత్రుల పర్వదం
సరకు ఆయా మహాజన్ అనే సేవకుడు చెయ్యవల్సినది.

స్వామివారు అనాసర స్నానమందు వున్న దిన
ములలో (Page 10) త్రయోదశి లోపల స్వామివారి
కి అంకూమహాజన్ సేవకుడు విసరవల్సినది. గు
ండిచా వుత్సవంకున్ను, బహుదా గుండిచా వుత్సవ
ముకున్ను స్వామి వారు రథం మీదికి వెంకేటప్పుడు
రేమి, దిగేటప్పుడు జేమి, స్వామి వారికి వెంత్రుల
పరుస్తూ రయుండవల్సినది. శ్రీ రామ జన్మమందు,
శ్రీ కృష్ణ జన్మమందున్ను శ్రీ వామన జన్మమందున్ను
దశరథ కౌసల్య, వసుదేవ దేవకీ, కశ్యప అదితి,

యీ వేషాలు యుద్దేశి సేవకులు వేస్తూ రయుండవల్సి
నది. ప్రతి యాత్రకున్ను స్వామి వారి పూజ చేసిన తరు
వాత ప్రసాదం పరీక్షా చేతికి యివ్వవలసినది. రాజు
గారికి యిచ్చే ప్రసాదము పరీక్షాకు చూపించిన తరు
వాత రాజు గారి సముఖమందు యివ్వవల్సినది. నిత్యం
రెండొంత కాలమందు అవకాశ సేవ మొదలాగుని బడా
శృంగార సేవవరకు శ్రీ సుభద్రా దేవికి వేసే వేషాలకు
ఆయా సమయములకు కావలసిన అలంకారములు,
వస్త్ర మాల్య చందనాదులు అలంకరించి పశుపాలకా
సేవకుడికి సింహాసనం దిగువ నుంచి, యీ అంకూ-
మహాజన్ సేవకుడు అంది యిస్తూ వుండవల్సినది.
నిరంతరం స్వామివారి వస్త్రాలు. లెఖ చూన చాకలి
వాడికి వేయుడమున్ను మళ్ళీ తయ్యారుకలవారు
తెచ్చిన వస్త్రాలు లెఖ ప్రకారం పుచ్చుకొని భాండా
గారమందు అప్పగింత చేస్తూ వుండవలసినది.

స్వామివారి భాండాగారం నుంచి బహుమా
నాది నానా రూపకాలుగా ప్రయమంత్స్య వస్త్రాలు
స్వామివారి పాదసన్నిధికి తీసుకొని వెళ్ళి అక్కడి
నుండి తెచ్చి పరీక్షా చెయ్యు ముట్టు యిచ్చి తదనంతరం
ఎవరికి యివ్వవలసినదో వారికి యివ్వవలసినది. ఈ
వస్త్రాలలో మారుకుళ్ళు అయినా, పోయినా, అందుకు
యితనే పూచీదారుడు అయి పోవున్ను అచ్చుకొనవల
సినది. రాజుగారు సువర్ణ విగ్రహాల వద్ద ప్రసాదం
పుచ్చుకొన్నప్పుడు చెయ్యు కడుక్కున్న తరువాత

చెంబ్బు తుడుచుకొనడానకు బట్ట యీ ఆయా మహా
జనా సేవకుడు అంది యివ్వవల్సినది. యీ పైన శాస్త్ర
ప్రకారం వస్త్రాల బాకింటి చెంబ్బుడం, అంది పుచ్చుకొన
డం భాండాగారంలో అప్పగించడం మొదలైన సేవల
సువర్ణ విగ్రహాల వస్త్రాలకై చెయ్యవలసినది గాని శ్రీ
జగన్నాథ స్వామి వారి వస్త్రాలకు యీ బాకీన చెంబ్బు
నిమిత్తం లేదు. (Page 11).

స్వామి వారికి చమంగడా! మెంకాప్తా! అనే సేవ
కులను నియమించే క్రమం:- స్వామి వారికి చలవ వస్త్రాలు
సింహాసనం మీద తెలు ప్రకారం పరిపాలకులకు వశంగా
అప్పగించి స్వామి వారు విసర్జించిన వస్త్రాలు మళ్లీ
తీసుకొని వచ్చి చాకలి ఖాడి వశంగా అప్పగించి చాకలి
వాని వద్దనుండి తీసుకొని వచ్చిన బట్టలు సదరు మంగడా
మెంకాపో! అందుకొని భాండాగారమందు వుంచ
వల్సినది. యాత్రాపరులు మొదలు భక్తులు లేమి
సమస్తమైన వారలు స్వామి వారికి సమర్పించిన
బట్టలు! చీ వారలోకి షాలా! నుంచి తీసుకొని
వచ్చి స్వామి వారికి వాడికకు యిచ్చే వస్త్రాలు, స్వామి
వారికి యిచ్చి కడమ వస్త్రాలు భాండాగారమందు
అప్పగించవల్సినది. స్వామి వారి సమస్తమైన
వుత్సవాలకు వుత్సవ విగ్రహాలు సవారీ బయలు వెళ్లి
నప్పుడల్లా మొందర వస్త్రం చేత యిటులు కొని
విసురుతూ వుండవల్సినది. చాంగడాంపూరా అనగా
స్వామి వారికి వాడిక మప్పుతూ వున్న వస్త్రాల గృహం

యిందులోనుంచి ఎవరికైనా వస్త్రాలు యిచ్చేటప్పుడు
ఆ వస్త్రం పరీక్షా, చెంబ్బు ముట్టించి తదనంతరం యివ్వ
వల్సిన వారికివ్వవలసినది. యీ వస్త్రాలలో యేదైనా
పోయినా, మూడుగుళ్లు అయినా, అందుకు యితనే పూ
చీదారుడై సొమ్ము అచ్చుకొనవలసినది. స్వామి వారి వద్దకి
రాజుగారు వచ్చి ప్రసాదం పుచ్చుకొన్నప్పుడు చెంబ్బు
కడుక్కున్న తరువాత తుడుచుకోడానికి బట్ట
యీ సేవకుడే అందివ్వవలసినది.

అఖండమేకాపో అనే సేవకులను నియమిం
చిన క్రమము:-

ఈ అఖండమేకాపో తెల్లని వత్తులను నూ
నెలో తడిపి దీపాలు పెట్టవల్సినది. స్వామి వారికి సిం
హాసనం మీద బంగారపు కొలుసులను మొదటి [illegible]
వున్న నాలుగు షమ్మాలను దీపాలను పెట్టవలసినది.
గుడి గూళ్లలో మంటి ప్రమిదెల లోటి పది దీపాలు
పెట్టవలసినది. ముమాశీ కాదా. అనే యింట్లో నా
లుగు దీపాలు పెట్టవల్సినది. జగన్మోహన ద్వారం
వద్దనుంచి కాళాపాన్ ద్వార పర్యంతరం నాలుగు దీ
పాలు పెట్టవలసినది. యివి మంటి దీపాలు పద్దెనిమి
ది వెరశి (Page 12) భాండార గృహ ద్వారంలో ఒక
దీపం, భాండాగారము యింటి లోపల ఒక దీపం,
పరిచా, దేవారా, తాళిచా, యీ ముగ్గురు కూర్చుం
డే కూటములో మూడు దీపాలు పెట్టవలసినది.
యీ స్థలాలలోను ఉదయం అవకాశ సేవ మొదలు

కాని రాత్రి బడా శృంగార వేళ పర్యంతం దీపాలు వెలుగుతూ వుండవల్సినది.

స్వామివారి సమీపమందున్న సువర్ణ పుష్పములు భాండాగారమందు బిందా శృంగారం తరువాత దాఖలు చెయ్యవలసినది. దేవళం కనిపెట్టుకొని వుండే వాకిట వద్ద ఒకటి దీపం తెల్లవార్లు వెలుగుతూ యుండవలసినది. సమస్తమయిన యాత్రలకును స్వామివారి ఆజ్ఞా మాలిక శిరస్సున ధరించిన విగ్రహాలు తిరువీధులు తిరగడానికి బయలుదేరి వెళ్ళేటప్పుడు ఒక దీపం చేత పట్టుకొని గుడి దాటే పర్యంతం ఆ విగ్రహాల వెంట వెళ్ళవలసినది. సమస్తమైన ధూపాల వద్దనున్ను పూజల వద్దనున్ను దీపాలు నిల్పవలసినది. రాజుగారు విజయం చేసినప్పుడల్లా దీపం అగుపరుస్తూ యుండవలసింది. పరీక్షా దేవుని దర్శనం చేసినప్పుడల్లా దీపం అగుపరుస్తూ యుండవలసినది.

స్వామివారి ఛత్తర భాండార మొకాషి- అనే సేవకుని నియోగించిన వైనం:-

సమస్తమైనవారు స్వామివారికి సమర్పించిన వస్తువులు, దేవళ పరీక్షా, తూనికలు, కొలల ప్రకారం వస్తువలు చూచి కానిన అనంతరమందు ఆ వస్తువులు యీ ఛత్తర భాండార మొకాషి- తన వారీ షత్తులో యున్న భాండాగారంలో వుంచవలసినది. ప్రతి దినమందు వుదయమందు

గుడి తలుపులు తియ్యగానే దీపం చేత బుచ్చుకొని గుళ్ళోకి వెళ్ళి స్వామివారి దేహమందు అలంకరించి యున్న నగలు, వస్త్రాలు వుండ చూచుకోవలసినది. స్వామివారు స్నానం తరవాత చందనాదులు పూసుకోవడానుకు యీ ఛత్రి భండార మొకాషి గంధం అందిస్తూ వుండవల్సినది. స్వామివారికి నిత్యం సమస్తమయిన ధూపావసరములందున్ను చందనం అందిస్తూ వుండవల్సినది.

(Page 13) తండా పశుపాలకో దాయితాపతి యీ మొదలయినవారు స్వామివారి సింహాసనం వద్దకు వెళ్ళేటప్పుడున్ను, మళ్ళీ స్వామివారి సన్నిధానం నుంచి పైకి వచ్చేటప్పుడున్ను వారి వద్ద కోడాలు పుచ్చుకొని మరీ వెళ్ళుతూ యుండవలసినది. పుష్పాభిషేకం మొదలుకొని సమస్తమైన జాతరలకున్ను స్వామివారి సింహాసనంమీద నిలుచుండి స్వామివారికి ఛత్రం పట్టవలసినది. సమస్తమయిన పూజలు అయిన తరువాత సింహాసనం శుభ్రంగా తుడవవల్సినది. త్రముఖి శింగారి స్వామివారికి మెరుగు రంగు పెట్టేటప్పుడల్లా యీ ఛత్తర భాండార మొకాషి దీపం అగుపరుస్తూ వుండవలసినది. ముదురస్త సేవకుడు పరీక్షాకు ప్రసాదం యిచ్చేకాలమందు యీ ఛత్తర భండార మొకాషి ఆ ప్రసాదం అందుకొనవలసినది. స్వామివారు ధరించే బట్టలు అంతా సమయాలను పశుపాలకా చేతికి అందియిస్తూ వుండవల్సినది..

స్వామి వారు విసర్జించిన బట్టలు అంది పుచ్చుకొంటూ
యుండవలసినది. భాండాగారపు మేకప్- స్వామి
వారికి అడిగిన వస్త్రాలు అతనికి ఛత్రర భాండార
మేకప్ ఇవ్వవలసినది. పర్వ దినాత్రులలో స్వామి
వారు బయలువెళ్లినప్పుడల్లా గొడుగు చేతబట్టు
కొని ఈ ఛత్రర భాండార మేకప్ వెళ్లవల్సినది.
రాజుగారు స్వామి వారి దర్శనానికి వచ్చినప్పుడు
రాజుగారు స్వామివారికి సమర్పించ నలందులకు
పారతి వారికి ఈ మొదలైనవి ఇస్తూ వుండవ
ల్సినది. రాత్రి స్వామి వారికి పవ్వళింపు అయిన
తరువాత ఛత్రర భండారంకు తాళాలు ముద్రలు
వేసి ఆ ద్వారం వద్దనే పడుకొండవలసినది

పత్రిభాండు అనే సేవకులను నియమించిన వైనం:-

స్వామివారికి సమస్త ధూపావసరములందు
దున్న పంచామృతం మొదలయిన ఉపచారములు
సిద్ధం చేస్తూ యుండవలసినది. ధూపం, దీపం ఈ
మొదలైనవి వుంచే ఉపకరణములు భాండారం
నుంచి తెచ్చి సమయాలకు అంది ఇస్తూ వుండవల్సినది.
(Page 14) పూజాకాలమందు పండాలను పిల్చుకు రావ
లసినది. సమస్త పండాలకు కావలసిన ఉపచారము
లు సిద్ధం చేస్తూ వుండవలసినది. స్వామి వారికి అలంక
రించడానికి కావలసిన అలంకారములు భాండాగా
రం నుంచి తేవల్సినది. వస్త్రాలు చమాంగదా గృహం
నుంచి తేవలసినది. సమస్తమైన విగ్రహాలకు

పర్వయాత్రలకు ఏమి, తీర్థయాత్రలకేమి కావల
సిన ఉపచారములు అమరుస్తూ యుండవలసినది.
పూజలు అయిన తరువాత వెండి బంగారం అలం
కార వస్తువులు లెఖ ప్రకారం భాండాగారమందు
అప్పగింత చెయ్యవలసినది. మూడు ధూపాలయం
దున్న ధూపానంతరమందున్న స్వామి వారికి అర్ఘ్యం
ఇచ్చిన ఉదకం శంఖంతో తీసుకొని వెళ్లి రాజుగా
రికి అప్పగింత చేస్తూ యుండవలసినది. రాజుగారు
గ్రామంలో లేని పక్షమందు పరీక్షా చేతికి ఈ
తీర్థం ఇవ్వవలసినది. వెండి పాత్రలు, బంగారం పాత్రలు
పోయినా, మారుగళ్లు అయినా ఆ నష్టంలో పత్రిబాండు
అనే సేవకుడున్ను, పండా ఈ యిద్దరున్ను ఆ సొమ్మును
ఇచ్చుకోవలసినది. రాజోపచార విధిలో పూజకు భాం
డారపు ఛత్రర జంధ్యాల భాండాగారం నుంచి తెచ్చి
ఇస్తూ, పూజ అయిన తరువాత మళ్లీ భాండాగా
రమందు అప్పగింత చేస్తూ వుండవల్సినది. ఏకాదశి
దినమందు సంధ్యా ధూపం అయిన తరువాత ముగ్గురు
పండాల చేతికి మూడు మూడు మహాదీపాలు అమర్చి
యిస్తూ వుండేది. రాజుగారి పెద్దకొమారుడు నర్సింగ
రాయుడు జయమంగళ దీపాలు శ్రీ జగన్నాథ స్వామి
వారికి యిద్దరు పత్రిబాండు సేవకులు ఇవ్వవల్సినది.

ఛత్రరగరా బాండు సేవకుని నియమించిన వైనం:-

స్వామి వారికి పూజ చేసేవారికి ఉదకం కావల
సి వచ్చినప్పుడల్లా ఈ సేవకుడు జాడీతో టి వెళ్లి

పోస్తూ అంది యిస్తూ వుండవలసినది. పూజ అయిన
తరువాత భాండార మొకాసు చేతికి ఆ తాళ(లు) అప్పగించ
వలసినది. రాజుగారేమి, పరీక్షాదారేమి స్వామి వారి దర్శ
నానకు వెళ్లినప్పుడు ఝార్నాడితో ఉదకం పోస్తూ
వుండవలసినది (Page 15). నిత్యమున్ను పుష్పాంజలికి
అర్ధజాముగా స్వామి బయలు వెళ్లినప్పుడు అంటూ
మహర్జాన్ ఒక పక్కనున్ను ఈ ఛత్రగాబాడు సేవ
కుడు ఒక పక్కను వెలాసుకొని స్వామివారిని వేంచేపు
చేయవలసినది. అర్ధజాముగా స్వామికి శీతల భోగము
ను పుష్పాంజలి అయి స్వామి వారిని శయనస్థానమునకు
వేంచేపు చేసి తదుపరి నాయకదే తాంబూలం యివ్వ
సేవకుడి(ని) పిల్వవల్సినది.
(బహు) బాహాళి బాదు అనే సేవకుడిని నియమిం
చిన వైనం:-

రక్షకుడు అనే నూతిలో నుంచి నీళ్లు తోడి
గంగాళాలలో నింపవల్సినది. లవంగాలు, ఏలకులు,
జాజికాయ, చందనాది వస్తువులు నూరి ముద్ద చేసి
వదలేసి నిర్మలోదకంలో యీ వాసన ముద్ద కల్ప
భోగం నిమిత్తమై ధూపకాలమందు పోబరు చెయ్య
వలసినది. స్వామివారికి భోగం అయిన పిమ్మట ఆ
నేల కడగడానికి కావలసిన నీళ్లు తెచ్చి సిద్ధం చెయ్య
వలసినది. దేవస్నాన జాతర, చందన జాతరకున్ను
స్వామివారి స్నానమునకు వాసన నీళ్లు సిద్ధం చేసి
అమర్చవలసినది. దేవస్నానములకు తాలపాదు

సాయంకాలమందు వాసన వుదకం చేసి తడిబట్ట కప్పి
వుంచి దేవస్నానం నాడు ఆ కాలమందు ఆ వుదకం
పండాల చేతికి అంది యివ్వవలసినది. స్వామివారికి
భోగం నిమిత్తం యీ వాసనోదకం రథయాత్రల
లో రథం మీదికి అంది యివ్వవలసినది. స్వామివారు
దేవస్నానమునకున్ను, రథోత్సవానకున్ను పొందు విజయం
అనగా వేంచేపు చేయించినప్పుడు సేవకులు అరుస్తారు
గనుక వారికి దాహానికి పానకం చేసి యివ్వవలసినది.
నిత్యమున్ను స్వామివారికి మొదటియ అనగా భోగం
అయిన పిమ్మట ఆ వుదకంని పరీక్షా మొదలయిన
వారికి కట్టళ్ల చా. న యివ్వవలసినది. యీ వుదకాని
కి కావలసిన కుండలు పెద్ద కుమ్మరి వద్ద నిత్యమున్ను
పుచ్చుకొంటూ యుండవలసినది (Page 16).

బిడియా బోజ్ ఖాడిరంగా అనే సేవకుణ్ణి నియ
మించిన క్రమమున్ను, తదుపరి నాయకుణ్ణి నియమిం
చిన క్రమమున్ను, పొత్తు పోతి బోజ్ కిరంగా నియోగం:-

బిడియా బోజ్ కిరంగా అనే వారు పానపోతి
బోజ్ కిరంగా వద్దనుంచి తెలి ప్రకారం తమలపాకులు
తెచ్చి విడియాలు ముడిచిన సమస్తమయిన ధూపావ
సరములందున యివ్వవలసినది. జాతరలలో
నేమి, పర్వాలలో నేమి ఎప్పటికప్పుడు యితడే యిస్తూ
వుండవలసినది. స్వామివారికి యీ తమలపాకులు
నివేదన అయిన పిమ్మట పరీక్షా పరకరణాల మొద
లైన వారందరికి వారి మర్యాదల చా. న యివ్వవలసినది.

మడపాంకా అనే సేవకుడు తోట మాలల వద్ద ఆకులు తెచ్చి సున్నము సురి పాకా అనే కాలంలో ఆకులు బట్టలో వుంచి ఈ కాలంలో రాత్రి మీద పెట్టి పాత్రం లో చితక కొట్టి భాండాగారం లోని సంఖ్య లవంగాలు, ఏలకులు, జాజికాయ, మంచి గంధము తమలపాకులో పెట్టి స్వామి వారి సమస్త ధూపావసరముల యందున్న ఇచ్చి స్వామి వారికి వారికి (ఆరగింపు) అయిన తరువాత పళ్ళెం మొదలైన వారికి మర్యాద చా. న ఇవ్వవలసినది. ఏకాంత పళ్ళాలయందు కర్పూర విడెములు ఇవ్వవలసినది. పానపతి జాన్ సుబియా అనే సేవకుడు నాగర ఖాండి కాళిబాడి అనే గొలుసుల తోటలలో వక్క (సొంపు)న్ను అనే తమలపాకు తెచ్చి, సమస్త మున్ను ధూపావసరములకున్ను హాజరు చేస్తూ వుండవలెనది. మరియున్ను తమల పాకుల తొడిమెలు కత్తిరించి కడిగి బడిలవా బారి జాలవాకున్న మడపొళ్ళాకు కొరకున్న హాజరు చేసి ఇస్తూ వుండవలెనది.

ధావళ (భావము) కుంటియవా అనే సేవకుడ్ని నియోగించిన వైనం:-

ఇతను సింహాసనం కనిపెట్టుకుంటూ ఉండవలెనది. తోట మాలి వద్ద పుష్ప గుచ్ఛలు, బంతులు, మాలికలు, కర పల్లవాలు మొదలైన నానా ప్రకార మాలికలు తెచ్చి పెట్టు కాని. అందు పుష్పం కాని పుష్ప గారెం అనే పుష్పాల ఇంట్లో వుంచవలసినది. స్వామి

వారికి సమస్తమయిన పూజావకాశముల యందున్ను శృంగారించి పశు పాలకాన్ మన్ను పిల్చి ఇలా పుష్పమాలికలు తట్టలో పెట్టి వారు స్వామి వారికి అలంకరించే కాలమందు అంది ఇవ్వవలసినది. ఇలా పూజావకాశమందు స్వామి వారి అధరోష్ఠమందు కర్పూరం రాచు దానకు భాండాగారం నుంచి కర్పూరం తెచ్చి అంది ఇవ్వవలసినది. సమస్తమైన జాతరలలో నున్ను దవ్వనం మాలికలు ఏ యాత్రకు ఒకటి స్వామి వారికి అలంకారాల అవి కరణం మూలంగా తెచ్చి కావల్సిన దండలు తెచ్చి చా.న పుష్పకాని పశుపాలకాన్ సేవకునికి స్వామివారి పూజా కాలమందు అంది ఇవ్వవలెనది. సమస్తమయిన ఏయాత్రల యందున్ను విత్తనున్ను ఏమి, సమస్తమయిన ధూపాల (Page 17) యందున్ను ఏమి సేవలు కావాలనే పక్కకు కబురు చేయవలసినది. సమస్తమయిన యాత్రలలో నున్ను మదురస్తే సేవకుడ్ని అతను వున్న మఠం వద్ద నుంచి పిల్చుకొని రావలెనది. డోలా యాత్రకున్ను దేవస్నాన యాత్రకున్ను గుడిచా అనగా రథ యాత్రకున్ను చాందినీలు మొదలైనవి కట్టవలెనది. నిత్యం స్వామి వారికి పుష్పాంజలి కాలమందు పుష్పాలు విబ్బల్లవలసినది. దేవస్నాన యాత్రకు, గుడిచా యాత్రకు స్వామి వారు పాండు విజయం వేంచేపు చేసేటప్పుడు పుష్పాలు విబ్బల్లవలసినది. నాటెం రాజభిషేక ఉత్సవమందు, రుక్మిణీ దేవికి స్వయంవరం చాటించడము, భీష్మక రాజు సంపున్న కుండి

కటకం నుంచి స్వామివారిని పిల్వడానికి వచ్చినట్లు యిష్టా
ముఖుంత్రీ అనే సేవకుడు స్వామివారి (అర్చన)కు పిల్వవల
సినది. మరిన్ని స్వామివారి వేషం వే(సిన) (స్త్రీ) కృష్ణుడు, రు
క్మిణీ దేవి అన్న రుక్మి తోటి పోట్లాడి కట్టివైచినట్టు రుక్మి
వేషకారిని బంధించవలె. స్వామివారికి నిత్యం ముఖం
తుడిచి మెరుగు పెట్టే కాలమందు యితను బట్ట తెర
పట్టవల్సినది. స్వామివారి చందన యాత్రలు నలభై
దినములున్ను స్వామివారికి విసరడానికి పంకాను పను
పాలకోవ పిట్టకాని రావల్సినది. స్వామివారికి విసరడం
అయిన తరువాత శంఖం పూరే సేవకునిన్ని పిల్వ
వల్సినది. రాజుగారు స్వామివారి దర్శనానికి వచ్చినప్పు
డల్లా జగన్మోహన ద్వారం వద్ద నుంచి స్వామివారి సన్ని
ధికి దాకా మెరగు పల్లాలు రాజుగారిని వేంచేపు చెయ్య
వలసినది.

ఏదైనా నిమిత్తములకు పరీక్షాను స్వామివారి
సన్నిధానమునకు పిల్వవలసి వచ్చినప్పుడు యీ సేవకు
డు వెళ్ళి పిలుస్తూ వుండవలసినది. పరీక్షా స్వామి సన్ని
ధికి వచ్చినప్పుడు ప్రసాదం యిస్తూ వుండవలసినది.
స్వామివారు అనసర గృహమందు వున్నప్పుడు ఆ
ద్వారం వద్ద కాపు వుండవలసినది. స్వామివారికి
దూప కాలమందు స్వామివారి సన్నిధికి వెళ్ళడానికి
అడ్డు వుండే అరగళ ఘాటు కర్ర తీసి ధూపావసాన
తరం మళ్లీ ఆ కర్ర దారికడ్డు తాలుప్పవలసినది.

(Page 18) ముదస్వర అనే సేవకులను నియమించిన క్రమం:-

పంచామృత పాత్ర యిచ్చే బిసోయి వద్ద
నుంచి తీసుకొని తెస్తూ వుండవల్సినది. స్వామి
వారి వంటకు కావలసిన కూరగాయలు తరిగి
యిస్తూ వుండవలసినది. ఆరు ఋతువుల ఆరు
ఫలాలు స్వామివారికి అరగింపు అయినాక అవి కడిగి
వలిచి నైవేద్యానికి సిద్ధం చేయవలసినది. స్వామి
వారి పర్వ యాత్రలయందు పూర్ణ కుంభాలు స్వామి
వారి సన్నిధిని నిల్పడం, మామిడి రాడ్డలు, దూర్వా
క్షతలు, శేసు పత్రి యీ మొదలయినవి స్వామివారి
పర్వయాత్రలయందున్ను, పంచామృతాలు బిసోయి వద్ద నుంచి తీసుకు వచ్చి స్వామి
సన్నిధిని అమర్చవలసినది. స్వామివారు అనసర
వారి సన్నిధిని అమర్చవలసినది.
గృహమందున్నప్పుడు వాసనం, బింద్యం, దేవాలయం
లో వున్న వడ్లా దంచే యంత్రంతో పిండి దంచి
మొప్పుల పప్పు నానవే కలిపి స్వామివారికి అవు
షధ సేవ చేసే తీసుకొన అనసర గృహ ద్వారం
వద్ద అప్పగించవలసినది. దాయితా పతి స్వామి
వారిని అడిగిన అవుషధాలు యిస్తూ వుండవలసి
నది. అనసర గృహమందు స్వామివారు ఉన్న దినము
లలో ద్వాదశి తీసుకొన అటూత అనే మందు వం
డి దాయితా పతి సేవకుల వశం యివ్వవలసినది.
స్వామివారి జీర్ణ వస్త్రాలు ఏమి వున్నప్పటికి స్వామివారు
అనసర గృహమందున్న దినములలో త్రయోదశి
నాడు సదరు వస్త్రాలు దేవాలయంలో వుత్తర
భాగమందున్న పాతాళ యింట్లో వెయ్యవలసినది.
స్వామివారికి పర్వ యాత్రలయందు హారతి ధూపాలు

అమర్చవలసినది. శ్రీ రామ జననం, శ్రీ కృష్ణ జననం, వామన జననం, యీ వుత్సవాల లో బులను, కౌసల్యా (Page 19) దేవకి అదితి దేవుల నొప్పుల పడేటప్పుడు యీ సేవకుడు మంత్రసాని అయి వారిని పట్టవలసినది. పర్వంరాత్రులలో పూజా స్థానాలను నీళ్లు పోసి సంస్కారం చెయ్యవలసినది. అవసర శ్యదామందు స్వామివారికి పానకం ఆరగింపు చేసిన స్థలమందు మార్జన చేసి సంస్కారంగా వుదకం చల్లవలసినది.

-: స్వరబోడు అనే సేవకులను నియమించిన క్రమం:-

నిత్యం స్వామివారికి అలంకరించేటప్పుడు సింహాసనం మీద ఎత్తుగా నిలుచుండి అలంకరించ డము, సింహాసనం మీద కర్ర గడమంచ వెయ్య వలసినది. పర్వంరాత్రులలో నున్న(అను) నిత్యం యీ జాన గడమంచ వేస్తూ వుండవలస్తిది. స్వామివారికి భోగాలు అయినప్పుడల్లా భోగం అయిన స్థలం రెండేసి మార్లు కడగవల్సినది. భాండాగారం నుంచి బట్టలు తెచ్చి ఆ వేళలను తుడువవలసినది. స్వామివారి ధూప కాలమందు తెర వెయ్యవలసినది. సమస్తమైన ధూపా వసరములయందు నిప్పు అంది యిస్తూ వుండవలసి నది. సంధ్యా ధూపమందు సంధ్యా హారతి అమర్చి పండా లకు అంది యిస్తూ వుండవలసినది. సమస్తమయిన ధూపావసరములయందు మళ్లీ హారతి అమర్చి యిస్తూ వుండవలసినది. ప్రతి ఏకాదశికిన్ని సంధ్యా ధూపకాల

మందు మహాదీపం అమర్చి యివ్వవలసినది. పర్వంరా త్రులలోను సంధ్యా కాలమందు హారతి అమర్చి యివ్వ వలసినది.

-: ఛత్రర బండారా సేవకుని నియమించిన క్రమం:- (Page 20)

యీ ఛత్రర భండారా సేవకుడు పిండివంటలు మొదలైన నానావిధ పక్వాన్నాలు స్వామివారికి భోగం అయిన తరువాత స్వర్గ్గా బ్రాహ్మణుడివల్ల యీమహన్ ప్రసాదం లెఖ ప్రకారం అప్పగించి పుచ్చుకొని భద్రం చేసేది. ఎవరెవరి కట్టళ్లు అందులో తీసి పంపించేది. పరీక్షా పరకరణాలో మొదలైనవారు కూర్చున్న కచేరి అయిన జిహారాలో నుంచి బరాతం చిట్లు వ్రాస్తే (వస్తే) ఆ ప్రకారం ప్రసాదం వ్యయం చేసి యీ లెఖ పరక ణాలో పరిముఖంగా పరిష్కరించుకొనవల్సినది. పర్వంరా త్రులయందు రాజుగారు పురుషోత్తమ క్షేత్రంలో వుంటే రాజుగారికిన్ని మహాదేవులకు రాజు/ మానుల్ గురువు(లు) దివానులు మొదలైనవారికి భట్టు మిశ్ర మొదలైనవారి ప్రసాదం మోసుకొని వెళ్లి యిచ్చేది. పరకరణాకు, పరీక్షాకు నిత్యం మహాప్ర సాదం మోసుకొని తీసుకువెళ్లి వారికి యివ్వవలసినది. పరీక్షా ఎవరికైనా ప్రసాదం యివ్వమని సెలవిస్తే ఆ ప్రకారం వారి వద్దకు మోసుకొని వెళ్లి అప్పగించవల్సినది.

ఘోటో చెబ్బా మెకాప్ అనే సేవకుడు చేయవల సిన ప్రయోజనం:-

శెజ్జ ఘసురా మెకాప్ చేయవలసిన ప్రయోజనం:-

దేవాలయం కార్యానాను గూర్చిన ఉదయ మానము
తమ మాట ఇచ్చిన స్వామి వారి శయ్యా సామగ్రి
పరుపు బాతిసు లోదు తక్కిలు కాళ్ళ కింద దిండ్లు
దోమ తెర ఇన్నా మొదలయినవి మూడు మంచాలు
సామగ్రి తమ వశంగా వుంచుకోవలసినది. పగలు
రెండు ఝాముల వేళ స్వామి వారి మధ్యాహ్నం ధూపం
అయిన తరువాత స్వామి వారి సింహాసనం దిగువ
మూడు మంచాలకు మూడు మూర్తులకు వేసి దోమ
తెర తలగడాలు మొదలైనవి యథా విధిగా పరచి
స్వామి వారి పాదాల వద్ద నుంచి మంచం మీదికి వస్త్రం
మూడు మూర్తులకు ప్రత్యేకంగా పరచి, మూడు
మూర్తుల మంచాల క్రింద పానకం, లేత కొబ్బరికాయ
లు చిన్న రంధ్రంగా కొట్టి మంచం క్రింద వుంచవలసినది.
స్వామి వారి శయనం అయిన తరువాత సంధ్యా కాలమం
దు ఆ మంచాలు తీసి సామాను తోటి కూడా తమ
వశంలో వుంచవలసినది. రాత్రి బడా శృంగారం అయి
న తరువాత యథా ప్రకారమే మూడు మూర్తులకు
కట్టు వేసి శీతల భోగం అనగా పానకం, కొబ్బరి
కాయలు వుంచవలసినది. వుత్సవ విగ్రహం రాత్రి
పుష్పాంజలి వుత్సవానంతరం నిత్యమును జగన్మోహన
ద్వారం వద్దకి వచ్చేటప్పుడు దార్లో బట్ట పరువవలసినది.
స్వామి వారు మళ్లీ లోపలికి వచ్చిన తరువాత
ఆ బట్ట రెత్తి వేయించ (Page 21) వల్సినది. తెల్లవారిన
తరువాత స్వామి వారి సన్నిధిని వున్న మంచాలు పరుపులు

రెత్తి వుంచవలసినది. అవసర వుత్సవంలో స్వా
మి వారికి తక్కిలు వేయవలసినది. స్వామి వారి నే
త్రోత్సవ దినమందున్ను స్వామి వారి సింహాసనం మీ
దికి విజయం చేసేటప్పుడున్ను స్వామి వారు వుండడాని
రాతి చక్కీ మీద తలగడా దిండు మూడు మూర్తులకు
ప్రత్యేకం ఏర్పాటించినది.

-: సుగంధ ఘుట్టు వారి సేవకుని ప్రయోజనం:-

చందన ఘుసా కొరటియా, మాదుత్, అనే
సేవకుణ్ణి నియమించిన క్రమం:- సుగంధ ఘుటు వారి
అనే సేవకుడు స్వామి వారి చందనం లోకి కర్పూరం
కస్తూరి గంధం అగరు కర్పూర పలుకులు యిా సు
గంధ ద్రవ్యములు భాండాగారం నుంచి తెచ్చి చందన
ఘుసా కొరటియా మాదిత్ అనే సేవకుడిచేత గంధం
తీయించి అందులో యిా సుగంధ ద్రవ్యములు
కలిపించి శ్రీ స్వామి వారి సన్నిధికి యిా కొరటియా మాది
త్ చేత పంపించవలెను. మరిన్నీ భాండాగారం నుంచి
గంధం తీసుకొని వచ్చి సుగంధ ఘుట్టు వారి సుగంధం వంట వల్సినది.
ఖాందుకు తగులు బడి అయిన గవ్వలు సురాంగ్రులకి పుచ్చుకొ
వలసినది. దేవస్థాన మండపమందున్ను గంటాబా రథోత్సవమందున్ను
పాండు విజయం వేళనున్ను తెరాలా మండపం మీద నున్ను
స్వామి వారి సన్నిధి వెంట ధూంపకారి అనగా ధూపం
రాజుతూ వుండే ధూపదాన్ చేత పట్టుకొని సుగంధ ఘుట్టు
వారు వుండవల్సినది.

చతుస్థానాలాంగి అనగా సామివి వారు చందన

తేపనం అయ్యేటప్పుడు కావల్సిన సుగంధద్రవ్యములు సుగంధ ఘట్టు వారే అంది ఇస్తూ వుండవల్సినది. నిత్యం స్వామి వారికి చందనం పంపిన తరువాత దేవాలయంలో వున్న ఇతరమైన దేవుళ్ళకు మర్యాదల చా॥న చందన గృహమందు పాళ్ళు విభాగించి గంధంలోకి కర్పూరాది సుగంధ ద్రవ్యములు కల్పకుండా సుగంధ ఘట్టు వారికి పంపించవలసినది. చందన ఘుసాగార కారటటిండా మాదిత్ అనే సేవకులు బ్రాహ్మలు. శాస్త్రులు చందన గృహమందు గంధం అరగదీసి చందన యాత్రలలో పండా, పశుపాలకాలకున్ను, పరీక్షకున్ను ప్రాత్ర దానం, శాస్త్ర కరటటింపా చందనం ఇవ్వవలసినది. బ్రాహ్మణ కరటటిండా సాంగా ఘుంటా అనగా తినుబడి సామాన్లంటే గృహం నుంచి మంచి గంధం నిత్యం తూనిక ప్రకారం తీసుకొని గంధం తీయించి ప్రంతం అయిన తరువాత మిగిలిన గంధం మళ్ళీ సరఫరాలోకి అప్పగించవలసినది. చందన ఘుసాకారటటిండా మాదిత్ అనే బ్రాహ్మణ సేవకుడు నిత్యం స్వామి వారికి సుగంధద్రవ్యములు మిశ్రమమయిన చందనం బంగారప్పగిన్నెలో పెట్టి తీసుకొని వెళ్ళి స్వామి వారి సింహాసనం వద్దనున్న బ్రాహ్మణ వెంకాజీ చేతికి ఇవ్వవలసినది. స్వామి వారు దేవస్నానం అయిన తరువాత అదాసర గృహమందు ప్రవేశించగానే స్వామి వారి ముఖాన్కి దట్టమయిన ముసుకున్ను పోవుతెరనున్ను. చందన ఘుసారా [Page 22] రటటిండా వెంట్బ వలసినది. తమేతమ శాస్త్రుల యందు స్వామి వారి దేహం నుంచి వ్రేలబిన నిర్మాల్య చందనం వల్ల నారి పరీక్షా కున్ను సమస్తమయిన

సేవకులున్ను సదరు చందన ఘుసారా రటటిండా పంచి పెట్టవలసినది.

ప్రసాద్ భ్రార్ద్ అనే సేవకుడు చేసే ప్రయోజనం:-

స్వామి వారికి రోజునన్ను వుదయం ధూపం అయిన పిమ్మట రాజాగారు అనుభవించడమునకు వారి వల్లభా అనే మహాప్రసాదం మహాస్వారా వల్ల తెలి ప్రకారం వుచ్చుకొని తట్టలో వుంచి ఈ స్వారా చేత ఆ ప్రసాద తట్టకు శిఖముద్రలు వేయించి రాజాగారు ఎక్కడవుంటే అక్కడికి తీసుకొని వెళ్ళి రాజాగారి పరీక్ష్య చేతికి ఆ ప్రసాద సేవకుడు అప్పగించవలసినది. రాజుగారు దూరదేశాలలో వున్నప్పుడున్ను లేక ప్రసాద్ భోర్డు సేవకులకు దాలో ఉప్పులు వుంచి అంచుల మీద ప్రసాదం రాజాగారికి అందచేస్తూ వుండవలసినది. పర్వదినాల్లల లోను బాగుణే మహాప్రసాదమున్ను ఇదా చా॥న రాజాగారికి అందచేస్తూ వుండవలసినది. రామజననం, శ్రీకృష్ణ జననం, వామన జన్మం ఇదా దినముల యందు ఈకల్రార్ అనే ప్రసాదం అతి త్వరలో మహాత్వరగా రాజాగారికి సదరు ప్రకారం అందజేయవలసినది.

ఫూల్ బారిరు అనే సేవకుని నియమించిన ప్రయోజనం:-

స్వామి వారికి వుదయం ధూపం అయిన పిమ్మట స్వామి వారి సన్నిధి నుంచి రాజాగారిని ఆశీర్వదించిన అక్షతలున్ను నిర్మాల్య పుష్పాలున్ను, దండలు, చతుస్సమ అనగా చందనాది సుగంధ ద్రవ్యములున్ను రోజుల రాజుగారికి రోజున్నూ అప్పగించవలసినది. జాతరల్లో నున్న పరాలాంబురా అనగా పుష్పమాలకలు [Page 23] పుష్పాల కిరీటం సుగంధద్రవ్యములు ఇత్యాదులు రాజాగారికి అప్పగింత చేస్తూ వుండవలసినది. పుత్సవం రోజున

స్వామి వారి మీద చల్లిన గులాలు పొడుం రాజుగారికి అప్ప-
గించ వలసినది.

అందుగా బాడు అనే సేవకుడిని నియమించిన క్రమం :-

ఉత్సవాలకు శ్రీ లక్ష్మీదేవి విమానం మీదికి రేయిని, మంటపం మీదికి రేయిని విజయం చేసేటప్పుడు ఇట్లా అందుగా బాడు సేవకుడు చేతులతో అమ్మవారిని పట్టుకొని వెంబడి చెయ్య వలసినది. ఆశ్వయుజమాసమందు దుర్గను కూడా ఇట్లా చూ॥న విజయం చెయ్య వలసినది. మకర సంక్రాంతి దినమందు మకర పుళి బార్లులో అనగా శర్కర కొబ్బరి పాలు మొదలైనవి బియ్యంతో కల్పి స్వామికి భోగం అయిన పిమ్మట ఇట్లా అందుగా బాడు అనే సేవకుడు మకర పుళి బార్లు రాజుగారి ఇంటికి నిర్ణయం చూ॥న తీసుకొని వెళ్ళ వలసినది. డోలోత్సవమునకు స్వామి వారికి అలంకరించిన మామిడి పిందెలు పుష్పాలు మొదలైనవి రాజుగారి నగరుకు మోసుకొని వెళ్ళి అప్పగించ వలసినది. స్నానయాత్రకు బంగారపు గంగాళం లోటి స్వామి వారి స్నానోదకం రాజుగారి నగరుకు మోసుకొని తీసుకొని వెళ్ళ వల్సినది. జన్మాష్టమి దినమందు స్వామి వారు విసర్జించిన వస్త్రాలు రాజు వారి నగరుకు తీసుకొని వెళ్ళ వలసినది. ప్రథమాష్టమి ఉత్సవం అనగా మార్గశిర బ॥ 8 వ తేదీన జరుగు ఉత్సవం అయిన పిమ్మట స్వామి వారి (Page 24) నిర్మాల్య పుష్పాలు వైజయంతి మాలిక మండే మాలా అనే తలను చుట్టే పువ్వుల తోపే పుష్పాల చెందిన మాలికలు ఇవి రాజుగారి నగరుకు తీసుకొని వెళ్ళ వలసినది.

విమాన బాడు అనే బ్రాహ్మణ సేవకుని నిర్ణయం :-

నిత్యం త్రికాల ధూపాల యందున్న అర్చన దేవతలు

విమానం మీద ఎక్కినప్పుడు మోసుకొని గుడి చుట్టూ తిరుగవలసినది. సమస్తమయిన యాత్రలలోను స్నానంచేస్తేడు ఎంత్రికి సవారీ బంటలు వెళ్ళినప్పటికి ఇతను మోసుకొని వెళ్ళ వలసినది.

సున్నా దీపుతింపూ మంగళ అనే సేవకుని ప్రయోజనం:-

ఇతను తెల్లవారు గజ్జ తలుపులు తీసినప్పుడు లోపల ద్వారం లోని బంగారపు దివిటీ పట్టుకు వెలుగు చూపించవల్సినది. పుష్పాంజలి కాలమందు స్వామి వారి సన్నిధిని దివిటీ పట్టుకొని ఉండ వల్సినది. గుండిచా, దేవస్నాన, డోలా ఇట్లా ఉత్సవాల యందు గురువారాభిషేకం, తేం కాడలే అభిషేకం ఇట్లా దినముల యందున్ను సమస్త యాత్రలలోనున్ను పర్వాలలోనున్ను స్వామివారి సన్నిధిని దివిటి పట్టవల్సినది. స్వామి వారు అనాసర గృహమందున్నప్పుడు ద్వాదశి దినం మొరళ్లైన నేత్రోత్సవం వేళకు స్వామి వారు ఉన్న ఇంటి తడికల లోపల స్వామి వారికి దివిటీ పట్టవల్సినది.

[Page 25]

మహా సుగంధి అనే సేవకుని ప్రయోజనం :-

సుగంధం తోటి దివిటీ చెయ్యడమున్ను ఇట్లా సేవకున్ని శ్రీ ప్రతాపరుద్ర దేవ నియమించినారు. ప్రాతఃకాల అవకాశమందున్న దేవస్నానమునకు స్వామి వారు పొందు విజయం చేసేటప్పుడున్ను। గుండిచాకు। పొందు విజయం చేసేటప్పుడున్ను। గుండిచాకు రథం మీద నున్ను। నిత్యం పుష్పాంజలి చేసేటప్పుడున్ను వేళనున్ను ఇట్లా సమయాల యందు సుగంధంగా వెలిగే బంగారపు దివిటీ స్వామి వారి సన్నిధిని పట్టి తదనంతరం భండార గృహమందు ఆ దివిటీ దాఖలు చేస్తూ ఉండవలసినది.

<u>బాల్ది బింబా అనే శేవకుని ప్రయోజనం:-</u>

నిత్యం త్రికాల ధూపావసరముల యందున్నూ! పుష్పాంజలి వేళనున్నూ! గుడిబూ శేవస్నానం మొదలైన వుత్సవముల యందున్నూ స్వామి వారికి బట్ట తోటి విసురుతూ వుండవల్సినది. విసరడం అయిన పిమ్మట ఆ వస్త్రం చాంగదా మొకాసా అనే వస్త్రాల వుంచే శేవకుని వద్ద యివ్వవల్సినది.

<u>దర్పణంకాం అనే శేవకుని ప్రయోజనం:-</u>

నిత్యం స్వామి వారికి వేషాలు బదలాయించి మళ్ళీ వేషాలు వేశేటప్పుడున్నూ సర్వాంగ పోర్ దర్పణ్ అనే భంగారపు కట్టుతో వున్న కంచు అద్దం పట్టుకొని స్వామి వారి వేషం బదలాయించి మళ్ళీ వేషం వేశనంత సేపూ ఎదురుగా పట్టుకొని భాండార గృహ ద్వారం వద్ద అరగాళకారా అనే శేవకుడు అద్దం నిల్పి నిలవ ఏవవలసినది. స్వామి వారి పల్లకీ కాల అవకాశం వప్పుడు లోపలనే ద్వారం వద్ద అద్దం పట్టుకొని వుండవల్సినది. స్వామి వారు దేవస్నాన పొందు విజయం కాలమందున్న గుడిబూ పొందు విజయం కాలమందున్నూ స్వామివారు గుళ్ళో సోపానాలు దిగేటప్పుడు స్వామి వారికి అడుగు అడుగునకు ఎదుటైన తలగడా దిండ్ల మీద పచ్చడం పరుస్తూ వుండవల్సినది. దేవభోగం అనగా శ్రీ రుక్మిణీ వివాహోత్సవములకు వస్త్రాలు .... రాయబరో రాయం వల్సినది.

స్వామి వారికి వివాహకాల మందు...... లాగే
స్వామివారు పొందు విజయం నకు బైట వెళ్లే ముందు స్వామివారికి
అనగా తాళ్లకు వారిలో దిద్ద వల్సినది..... శంఖాసనల వెనక దాయితా పతీ అనే శేవకులు తోటి కూడా నిల్పబడి కట్ట విప్ప వల్సినది లావరా రాజు సదరు దర్పణంకాం శేవకునికి

నియమించినాడు.

బహార ఖండార మొకాసో అనే శేవకుణ్ని నియమించిన దైనం:-

ఇత్తడి! కంచు! రాగి! యినుము! వీటితో వున్న పాత్ర సామగ్రి గంగాళాలు తపాలాలు దివిటీలు కిష్టీలు పొత్తిలుతో మొదలైన విన్న చోటి బట్టలు చిత్తరువు బట్టలు! చాందినీలు! రథాల మండపే అనగా రథం మీద కట్టే బనాతులు మొదలైన వస్త్రాలు యారావి ంరూ (P. 26) వత్తూ వెండి బంగారం వస్తువులు మినహా కరువలి తన వశం కొట్లో దాచ వలసినది. స్వామి వారి శేవ కాలమందున ఏమి శేవకుడు ఏమి వస్తువులు తన్నా వారి పత్తున అడిగితే అంది శేవకులు వచ్చి ఇచ్చి మళ్ళీ ప్రవేశం చూచుకొని. భద్రం చేస్తూ వుండవల్సినది.

<u>రాజో శేవా అనగా ఛత్రం పట్టుకొనే శేవకుని ప్రయోజనం:-</u>

యితను శ్వేత ఛత్రమున్నూ నీల ఛత్రమున్నూ పట్ట వలసినది. త్రి ధూపాల యందున్ను ఓగస్నాన ద్వారంలో ఛత్రం పట్ట వల్సినది. సమస్త మయిన జాతరలలో నున్నూ! ఛత్రాలు పట్టు నిమిత్తం తీసిన తరువాత ఆ ఛత్రాలు భండార గృహమందు ఆ గుమాస్తా వారి పత్తున అప్పగించవల్సినది.

<u>సున్నా ఛత్తాదరా అనే శేవకులను నియమించిన క్రమం:-</u>

యితను స్వామి వారి త్రి ధూపాల యందును సవర్ణ ఛత్రాలు పట్ట వల్సినది. సమస్తమయిన జాతరల లోను స్వామి వారి సన్నిధికి ఛత్రాలు పట్ట వల్సినది. నిమిత్తం అయిన తరువాత భాండార గృహమందు గుమాస్తా చేతికి అప్పగించ వలసినది.

ధ్వజ ధారా అనే శేవకుని ప్రయోజనం:-

ఇతను గరుడ ధ్వజం। తాళ ధ్వజం। పద్మ ధ్వజం। త్రిమూర్తులకు త్రిసంధ్యల। పూజల వేళను పట్టవల్సినది. సమస్తమయిన యాత్రలకును స్వామి వారి లోటి ధ్వజాలు పట్టుకొని తిరగవలసినది. నిమిత్తం అయిన తరువాత ఆ ధ్వజాలు భాండార గృహం భాండారి వశాన్ని అప్పగించవలసినది.

భాండార గృహ ద్వారం కనిపెట్టివుండే పారకాను నిర్ణయించిన ప్రయోజనం:-

పింఢీకా ..... సమస్త మున్ను స్వామి వారికి సమర్పించిన వస్త్రాలు స్వర్ణ రజిత సంబంధమయిన అలంకారాలు మొహర్లు ముద్రికలు ఇత్యాది నానా విధ పదార్థములున్న పరీక్ష వల్ల భాండార మేకాషో తెలిపి ప్రకారం పుచ్చుకొని భాండారగృహమందు వుంచడానికి తీసుకొని వెళ్లేటప్పుడు సదరు పారకా అనే సేవకుడు (P.27) కనిపెట్టి వుంటూ వుండవలసినది. భాండార మేకాషో బయటకు వెళ్లేటప్పుడు అతని వద్ద సోదా పుచ్చుకొంటూ వుండవల్సినది. భాండార గృహం లోపలికి వెళ్ళడానికి యీ పారకాకు అధికారం లేదు గాని భాండార మేకాషో భాండారమందు వస్తువు వుంచేటప్పుడున్నూ ఆ వస్తువులు యెవరికి అయినా యిచ్చేటప్పుడున్నూ యితను గస్తీరిగి యుండవల్సినది. భాండార మేకాషో యింటికి వెళ్లేటప్పుడు అతను కొట్టుకి తాళం ముద్ర వేసుకొని వెళ్ళిన పిమ్మట యీ పారకా సేవకుడు ఆ ద్వారం వద్ద కాపు పడుకొని యుండవలసినది. స్వామి వారు అణసర గృహమందున్నప్పుడు దాయితా పతీ అనే సేవకులు స్వామి వారికి పూజ చేసి యింటికి వెళ్లేటప్పుడు వారిని సోధా చూచి వదులుతూ యుండవలసినది. యజ్ఞోపవీత ధారణం। బలభద్ర

జననం। సుదర్శన విజయం। కువేర పౌర్ణమి। దేవస్నాన। గుండిచా। పాండు విజయం యీలా వుత్సవాలకు దాయితా అనే సేవకుణ్ని। పతీ అనే సేవకుణ్ని యింటి వద్ద నుంచి పిల్చుకు రావల్సినది. పుష్య శుద్ధ 15కి స్వామి వారి అభిషేక కాలమందు కనక దండ ఛత్రం పట్టుకొని స్వామి వారి సింహాసనం వేదికి తీసుకొని వెళ్ళవలసినది.

బ్రాహ్మణులను సేవకులు నియమించిన ప్రయోజనం:-

సాంతో అనగా రాజ గుర్వులున్నూ। భట్ట మిశ్రో అనగా వైదికులున్నూ రెండు విధాలుగా నియమించబడి వున్నది. ఆత్రేయ గోత్రులయిన పురి రథాశి అనే భట్టు మిశ్ర సాంప్రదాయ స్వామి వారి ద్వాదశ యాత్రలకును పూజలు చెయ్యవలసినది. నీలకంఠ రాయ గురు స్వామి సాంప్రదాయ యాత్రలలో అభిషేకం। హోమం। వరుణ। ఇత్యాది నిమిత్తములకు వీరు బర్గించవల్సినది. యధా విధిగా జరిపించవలసినది.

రాసో మోరా పుల్లినాంకు కో సాంతో సాంప్రదాయం. వంటల। బ్రాహ్మల। (P.28) మీద విచారింప వలసినది. రేపు బ్రాహ్మణుకి యిచ్చిన సామగ్రికి యెంత వండినారో। వారి పాక శుద్ధిన్నీ, యిది అంతా విచారిస్తూ వుండవల్సినది.

పాటూశ్ జోశీ మహా పాత్ర భట్టు మిశ్ర సాంప్రదాయము స్వామి వారికి ఒక పంచాంగము రేపూటా ఇవ్వవలసినది. ఇతని దయిత వున్న వకడు నిత్యా పాలత్రికాల అవకాశమందు స్వామి వారికి పంచాంగ శ్రవణం నిత్యం వినిపించేయుంచవలసినది. రేపు తిథి పేరు పర్వాంలో రేపు వుత్సవం చేయించవలసినదో యిత్యాదులు తెలియజేస్తూ వుండవలసినది.

పురోహిత మహాపాత్ర అనే సేవకుని (నిర్ణయం) నియమించిన ప్రయోజనం):-

భాండార గృహమందు తాళాలు అంకేత్య చేందనాది కేర్పూరం కస్తూరి సమస్తమయిన పదార్థములు... నగలు మొదలయిన సామగ్రి సమస్తం ఈ పురోహిత మహాపాత్ర స్వహస్తంగా తెరచిన తరువాత భాండార గృహమందు తాళాలు వెయ్య వలసినది.

దేశంలో వున్న బ్రాహ్మణులు పట్టెనిమిది అగ్రహారాల వారున్నూ చెయ్యవలసిన ప్రయోజనం:-

నిత్యం స్వామి వారికి దక్షిణ భాగమందు ..... క్ర.... టపంలో శ్రీ .... స్వామి వారి యెదుట వుండవలసినది. మీమాంస విజ్ఞానేశ్వరాద్యలు చూస్తూ అందులో చెప్పిన ధర్మాల ప్రకారం తగవులు తీర్చుతూ వుండవలసినది. దోషం చేసిన వారికి దేహశిక్ష విధి ప్రాయశ్చిత్తాదులు। సమస్తం ధర్మశాస్త్ర ప్రకారం తీర్చుతూ యుండవలసినది. ఈ బ్రా॥న వీరు పూర్వం తగవులు గుళ్ళ తగవులు, దేశంలో తగవులు, ధర్మశాస్త్రం ప్రకారం తీర్చుతూ వుండగలందులకు పూర్వమందు ఒక రాజు వీరిని నిర్ణయించి వీరికి పట్టెనిమిది అగ్రహారాలు చేసి పట్టెనిమిది అగ్రహారాలు వెయ్యిన్ని మాన్యాలు పదమూడు యిళ్ళ వారిని ఏర్పరచినాడు. ఈ తగవులు విచారించడమునకు మరిన్ని సన్యాసుల మఠాలు యేభయి రెండు మఠాల వారున్నూ నియమించబడ్డారు. ఈ పంచాంగతులకు గాను మందురస్త సేవకులు ఇద్దరు నియమించబడ్డారు. వీరంతా వెరశి వెయ్యిన్ని మున్నూట

అరవై రెండు మంది అయినారు. వీరందరున్నూ దేశంలో వుండే పెద్ద న్యాయాన్యాయములు విచారిస్తూ వుంటారు. న్యాయాన్యాయం విచారించే టప్పుడు (P. 29) పట్టెనిమిది శాసనాలలో వున్న వెయ్యిన్ని పదమూగ్గురు బ్రాహ్మణులలో నున్నూ ఒకడుం, యేభై రెండు మఠాలలో వున్న సన్యాసులలో ఒకడున్నూ, మహంతి అనే సేవకుడు ఒకడున్నూ, పరకరుణాల ఒకడున్నూ, బంటియ్యా ఒకడున్నూ, సోబాలో ఒకడున్నూ, బ్రాహ్మణ దేవాయితా ఒకడున్నూ, ముదరస్త సేవకులు శ్రీ బలరామ స్వామిగారి సేవకుడు ఒకడున్నూ, శ్రీ జగన్నాథ స్వామి వారి సేవకుడు ఒకడున్నూ, వీరంతా ధర్మసభ విచారించవలసినది. వీరి తరఫున పని పాటులు యెంతైనా పిలుచుకు రావడం మొదలైన నిమిత్తములు అయిదుగురు బ్రాహ్మణులు ప్రధానులు అనే వారు నియమించబడ్డారు.

సింహద్వార పడియారి పరమయాత్ర పడియారి అనే సేవకులను నియమించిన ప్రయోజనం:-

సింహద్వార పడియారి: జగన్మోహన ద్వారం. దక్షిణ ద్వారం, మొదలో ఉత్తర అనగా స్వామి వారికి ఆలింగనం చేసే గృహం. తాళి రథం। అనగా స్వామి వారున్న గృహద్వారం. ఈ నాల్గు ద్వారములలో నున్న దక్షిణ ద్వారం, జగన్మోహన ద్వారం, ఈ రెండు ద్వారములలో నున్న రాత్రి పగలు కావేషా కనిపెట్టుకుండ వలసినది. కడమ రెండు ద్వారాలలో నున్న స్వామి వారికి భోగం నైవేద్యం చేసే కాలమందు కనిపెట్టుతూ వుండ వలసినది. నిత్యం స్వామి వారికి వేషం అలంకరించి పసుపాలకారి అనే సేవకుడు వెళ్ళిన తరువాత భోగం నైవేద్యం అయ్యేటప్పుడు అరగాళి

అనగా స్వామి వారి సన్నిధిని ఒక అడ్డు కర్ర దానికి అడ్డం
వేసి వుంటుంది. ఆ కర్ర వద్ద తెర పట్టు వల్సినది. స్వామి
వారు వున్న గర్భగుడి ద్వారం కూడా తెర వేసి కనిపెట్టు
కుండ వలసినది. ధూప దీపాలు అయిన పిమ్మట సదరు ద్వారం
తలుపులు మూయ్య వలసినది. వల్లభ పూజల యందున్నూ,
అవతార పూజల యందున్నూ ధూప దీపాలు అయిన పిమ్మట
నైవేద్య కాలమందు దక్షిణ ద్వారం నిగన్మాన ద్వారం
మూయ్య వలసినది. స్వామి వారి భోగం అయిన పిమ్మట
తలుపులు తెరవ వలసినది. స్వామి వారి సన్నిధిని వున్న ద్వార
మున్నూ, నిగన్మాన ద్వారమున్నూ, దక్షిణ ద్వారమున్నూ
తే మూడు ద్వారాలున్నూ పుష్పాంజలి అయిన పిమ్మట మూసి
తాళాలు ముద్రలు వేసి నిగన్మాన ద్వారం వద్దనున్నూ
దక్షిణ ద్వారం వద్దనున్నూ కాపు పెరుండన వల్సినది. దేవ
స్నానయాత్ర, గుండిచా, రథోత్సవాస్త్రం స్వామి వారికి
నైవేద్యం ఆరగింపు అయ్యేటప్పుడు నైవేద్యాల వద్ద
తెర అడ్డం పట్టు వల్సినది. యాత్రాపరులు వస్తే వారు
స్వామి వారికి తెచ్చిన నానా విధ ద్రవ్యములు (P[illegible])
స్వామి వారికి వారి చేత సమర్పణ చేయించేది. వారిని
కొట్టడం, తిట్టడం, మొదలయిన దారుణాలు దుర్మార్గములు
చెయ్యరాదు. వారు స్వామి దర్శనం చేసి వెళ్ళేటప్పుడు
వారిని అడిగి కాని వారి దయను చేత ఇచ్చినది
పుచ్చుకో వలసినది. ఛత్రాగ్రం భారా అనగా స్వామి
వారి సన్నిధి నుంచి నిగన్మాన ద్వారం పర్యంతరం లోగా
ఎవరైనా మజ్జులు వేసినా అసంస్కారం అశుద్ధి మొదలైనవి

వేస్తే అది తీసి వెయ్య వలసినది. పుష్పాభిషేక మందు స్వామి
వారికి భూషణాలు కహాళీ మొదలైన నానా విధ ఆయుధాలు
ఛత్ర చామరాదులు(లతో) కూడా వాయిస్తూ స్వామి సన్నిధికి వస్తే
ననుక అప్పుడు ఆ స్వామి వారి సన్నిధికి తెమ్మని వంట చేసే
స్వారో బ్రాహ్మణు(లకి ఇవ్వ)(లను పిల్చ) వలసినది. పరీక్షా, దాణా భాండారా
మొదలయిన సేవకులు స్వామి వారి సన్నిధికి వెళ్ళితే వారి
తోటి కూడా వుండ వలసినది. పర్వ యాత్రలలో పుష్పాలు
పుష్పాంజలి విచారాలో అనగా పుష్పాల కిరీటం ఇవి స్వామి
వారి నిర్మాల్యములు పరీక్షకు ఇంటికి వద్ద ఇవ్వ వలసినది.
నిత్య ధూపావసరముల యందున్నూ జాతరల యందున్నూ పరీక్షా
దేవాలయములో కచేరి చేసి యున్నప్పుడు బాదగం వేళాలు
అడదానకం ఇత్యాది వుత్సవాలు తారీఖు చేసి చేయించ
వలసినది.

పర్వ యాత్ర పడింతారి చేయ్య వలసిన ప్రయోజనములు:-

పర్వ యాత్రకు ఆంతరాడు పరీక్షా వద్దకు వెళ్ళి
చెప్పు పలాన పర్వం జాతర అని మొటుగ చెయ్య వలసినది.
పర్వయాత్రా బిసోయి వద్ద నుంచి పర్వయాత్రకు కావలసిన
వంట సామగ్రి తెచ్చి వంట చేసే వారికి అప్పగించ వలసినది.
ఆ భోగం అయిన తరువాత ఆ ప్రసాదం అంతా తనవు వారి
పత్తు బంద్రం చేసి వుంచ వలసినది. అందులో దేవళ పరీక్షా
ఎవరికి ఏవిటి ఇప్పిస్తే అది ఇచ్చేది.

రోసో చార్తిసా అనే సేవకుల ప్రయోజనం:-

రోసోకుశ్రె అనే నాతిలో నుంచి నీళ్ళు చేది వంట
వద్దకు తెచ్చి ఇవ్వడానికం పన్నెండు గురు సేవకులు నియ్యంకడిన

వారు నలుగురు కుండలలో బియ్యం పొయ్యడానికి నలుగురు
పొయ్యిలలో కర్రలు వేసి మంట పెట్టడానికి నలుగురు వండిన
కుండలు పొయ్యి మీంచి తియ్యడము..... నలుగురు అన్నం
వార్చడానికి నలుగురు అన్నం వుడుకుతూ వుండగా కలియబెట్ట
డానికి నలుగురు (P. 31) వీరంతా వెరసి మొత్తం ఇరువది
మంది. వీరి సాంప్రదాయములో జననం అయిన వాళ్ళలో
నవీనంగా సేవారంభంకు వచ్చిన వారు పరీక్ష పరకరణాలో
మొదలైన వారు వుండే చేపారణా అనే కచ్చేరీ నుంచి
పరీక్ష మొదలైన వారి వల్ల శిరో పాత్ర బహుమానం పుచ్చుకొని
సేవకు ఆరంభించ వలసినది.

మహా స్వారీ। ఖీర్ స్వారీ। తిలాకుణా స్వారీ। అనే
సేవకులను నియమించిన వైనం:—

మహాస్వారా అనే సేవకుడు వంటలు వద్ద వుండి
పరమాన్నం పిండివంటలు అన్నం కూరలు మొదలైనవి
యోగ్యంగా వండించ వలసినది. హారివల్లభా అనే పిండి వంట
తన స్వంతంగా యీ మహా స్వారా వండ వలసినది. బాంధే
ముహో బాంధా అనగా పక్వాన్నాల వాసన సోకకుండా ముక్కు
కు మూతికి బట్ట చుట్టుకుని స్వామి వారి సన్నిధిని నైవేద్యాలకు
వడ్డించే టప్పుడు స్వారా బ్రాహ్మణుల వద్ద పదార్థములు తెచ్చి
చూ॥న వుండ చూచు కొనేది. పానకం, అమృత పాణ్యో, అరటి
పళ్ళు ఉప్పు అల్లం మొ॥న రాజ పదార్థాలు తెచ్చి పెట్టు
కొని అంతా వుండ చూచి బాగా తనిఖీ చేసి యే పదార్థం
యెక్కడ వడ్డించ వలెనో ఆ చూ॥న సర్దవలసినది. స్వామి
వారికి నైవేద్యం అయ్యేటప్పుడు బట్ట గాలిటి స్వామి వారికి

విసురుతూ వుండ వలసినది. భోగాలు అయిన తరువాత
ఆ ప్రసాదం తెచ్చి పెట్టి స్వారా బ్రాహ్మణుల వశం చేసి తాను
పక్వం చేసి హారివల్లభా అనే ప్రసాదం తట్టలలో రొత్తి శిఖా
ముద్రలు చేసి ప్రసాదం బాండు చేత రాజుగారి వద్దకు పంపించ
వలసినది. జాతరలలో ప్రసాదాలు నానావిధ వాయిద్యాలు
చత్ర చామరాదులతో కూడా వస్తవి. అప్పుడు స్వారా
బ్రాహ్మణుల చేత పక్వాన్నాలు పట్టించుకొని తాను ముందర
వుండి సమస్తమయిన వుత్సవాల లోనికి కూడా నైవేద్యం చేయించ
డానికి స్వామి వారి సన్నిధికి ప్రసాదాలు తెచ్చి వడ్డించ వలసి
నది. మకర యాత్రలు పాలు బెల్లం కొబ్బరితో కలిపిన
బియ్యం నామ పాలు అనే పట్టు వాని గుడి వెంట చుట్టూ
ప్రదక్షిణం చేసి తరువాత స్వామి వారి సన్నిధిని నైవేద్యానకు
వుంచ వలసినది. (శ్రీ) రామకృష్ణ మామన దినాలు (P. 32)
యందు యాలకులు లవంగాలు జాజికాంతం రాంధి పిప్పళ్ళ
జిలకర్ర మొదలైన వాటితో చేసిన (రాఖీరా) రొ సోగ్ను అనే ప్రసాదం
స్వామి వారి సన్నిధిని వడ్డించ వలసినది.

భోగం అయిన తరువాత ప్రసాదం బోల్తూ అనే
సేవకుని చేతికి యిచ్చి రాజుగారి వద్దకు పంపించాలి. ✓
ఫలముతో వున్న యే ఫలాలు వచ్చునో మామిడి పనస యిత్యాది
ఫలాలు శుద్ధ స్వారా అనే సేవకుడు కడిగి పెట్టిన తరు
వాత ఆ ఫలాలు యీ మహా స్వారీ అనే సేవకుడు స్వామి
సన్నిధిని వద్దన చేసి వడ్డనలు అంతా అయిన తరువాత యిక
ధూపా దీపాలు నైవేద్యాలు చెయ్య వచ్చునని పండాలతో చెప్ప
వలసినది. యీ పదార్థాలలో రెండులో వుప్పు బెల్లం నెయ్యి

మొదటైనవి ఎక్కువ తక్కువ అయినా రుచి తక్కువయినా అందు వుంచే పదిగుణావో। దెబ్బలు మొదలయిన శిక్ష పొందవలసినది. ఏం రకం పదార్థాలు ~~[illegible]~~ రాజుగారి వద్దకు వెళ్ళుతవో అవి తాళం పెట్టి ముద్రలు వేసి పంపించుతూ ఉండవల్సినది. రాజుగారి వద్దకు వెళ్ళే ప్రసాదాలకు ఏదో ఒకేందులో ఒకే రుచి తక్కువయినా మడికట్టం హెచ్చుతగ్గు అయినా అందువల్ల జవాబులు తనే చేసుకొనగలవాడు.

ఖత్రీ సావరో అనే శేవకుడు నానా విధములైన పరమాన్నములు వండి సామివారికి నైవేద్యం పెట్టే స్థానమునకు తీసుకొని వెళ్ళవుంచవలసినది. యిందులో ఎప్పుడు హెచ్చుతగ్గు (దినారుచి తక్కువ అయినా)

ఖీ| అయినా| అందుకు ఈ ఖాత్రి సావరో అనే శేవకుడే జవాబుదారుడు. పాలల్లో నీళ్ళు కలిసినట్లయినా సారఖిసారం అనేటి పాలు ఇచ్చేవారు జవాబు చేసుకోగలడు.

తిందగారా సర్వారో అనే శేవకుడు తెంబాకువులో ఏం కూరగాయలు వచ్చినా అవి నేతిలో వేయించి పక్వాలు చేసి చల్లపులుసు మెంతి మజ్జిగ మొదలయినవి చారు అన్నీ చేసి సామివారి సన్నిధిని వద్దన చెయ్యవలసినది.

పక్వ యంత్రములలో ఏం కూరగాయలు ఏవేలాం చెయ్యవలయునో అది అన్నీ వుండవల్సినది. వీటిలో ఎప్పుడె హెచ్చు తక్కువ అయినా వంటే రుచులు తక్కువ అయినా ఇతనే జవాబు చేయగలడు. (P.33)

పచ్చిలి సావరో, తులాబారో, పొంతో బారడు, పాలో సావరో అనే శేవకులను నియమించిన వైనం:-

పాలో సావరో అనే శేవకుడు సామివారికి అమృత

పాలో చివట్ర అనగా అరటి పళ్ళు మెత్తగా పిసికి వుంచవలసినది. అమృత గుండి అనగా పాలల్లో బన్ను రకాలుగు శర్కర అరటి పండ్లు మొదలయినవి నైవేద్యం పానకం ఇలా భోగాలు ఇతను సిద్ధం చేసి భాగానకు సామివారి సన్నిధిని పెట్టవల్సినది. సామివారు అవసర సమయందు నిత్యం పానకం చేసి ఇవ్వవల్సినది. కాలతరలలో ఇలా వస్తువులు తయారు చేసి మహాస్వామి నైవేద్యాలు తెల్ప ప్రకారం ఇవ్వవల్సినది.

పచ్చిలి సావరో అనే శేవకుడు బద్దా పచ్చిలి అనగా అల్లం చిన్న ముక్కలు కోసి దబ్బరసంలో నానవేసి మజ్జిగల్లో వుంచి మహా సావరో వశంగా తెల్ప ప్రకారం ఇవ్వవలసినది. పక్వ యంత్రములలో నున్న పచడీలు అనగా ఉప్పు పదార్థాలు నిమ్మరసం లాంటి మరి మన్నా అనేక వస్తువుల లాంటి తయారు చెయ్యవలసినది.

తులాబారడు అనే శేవకుడు పక్వం అయిన అన్నం అంతా మోసుకొని వచ్చి సామివారి సన్నిధిని నైవేద్యానకు వడ్డించవలసినది. మహా సావరో పరిమాణంగా తాను (చేసిన) తెచ్చి అన్నం తెల్ప ఇవ్వవల్సినది: పక్వ యంత్రములలో రాజసా వండిన అన్నం కూడా మోసుకొని వచ్చి మరి ఇలా ప్రకారం చెయ్యవల్సినది.

తులాబారడు అనే శేవకుడు కుండలలో నింపిన అన్నం బాగా సర్ది తెల్ప ప్రకారం మహా సావరోకు అప్పగించవలసినది.

పంతీ బారడు అనే శేవకుడు సామివారి సన్నిధిని వుంచిన పదార్థాలు క్రమంగా దాంతెంలు పెట్టవల్సినది. శంఖు దాంతి, చక్ర దాంతి, గదా దాంతి, పద్మ దాంతి ఇలా ప్రకారం నాల్గు

విధాలా దాంతులు వేర్చిన పంక్తులుగా వుంచ వల్సినది.
మరిన్ని విధాలు చక్ర పంక్తి వృశ్చిణా దండ పంక్తి పాంతలో
మండ్యా పంక్తి పంచాంగుళి యోగ పంక్తి పాణి నాళా పంక్తి
ఇలా మొ॥న అయిదు పంక్తులుగా ఇతను వుంచ వల్సినది.
స్వామి నైవేద్యం అయిన పిమ్మట బిహారంలో నుంచి బరాతాలు
వస్తూ వుంటే ఆ ప్రకారం ప్రసాదాలు పంచి పెట్టు(తూ ఉంచ) వల్సినది (P.34)

బ్రాహ్మణులు శేవ వర్తనం:- మారదా అనే శేవకు
డు ఆశ్వజ మాస మందు శ్రీ విమలాక్షీ దుర్గను పూజ చెయ్య
గలడు. పండాలు పోట్లాడి నందు వల్ల ఇలా శేవ ఇతనికి
ఇయ్యారు వైనది. సహస్ర కుంభ పూజ రామచంద్ర మహా
పాత్రి అనే శేవకునికి ఇయ్యాడవైనది. ఆశ్విజ శుద్ధ ౧ దిన
మందు మొదవానకు మాత్రం పండాలు చాలా ఘరషగా
పడి ఇబ్బాలు చేశి, శ్రీ ముకుంద దేవ మహా రాజులుంగారి
పరవానికి సంవ్వందిధి 12 వ దిన మందు రాజాగారి వద్దనుంచి
పండాలు శెలవు తెప్పించుకొని ఇది వరకు ఆ ప్రకారం అష్టమి
దిన మందు మొహమం మాత్రం పండాలు చేస్తూ ఉన్నారు.
పదరున చెప్పిన శ్రీ ముకుంద దేవ వారి 10 పదాల అంక మొదలు
కొని బ్రాహ్మణులకు దుర్గా పూజకొని ఉదవ స్వామి వార్ల
పూజలకు యెంత మాత్రం ఇలాకా లేదు. పండాలే
స్వామి వార్ల పూజలు చేస్తూ వుంటూ వున్నారు.

తాళా బోధా అనే శేవకుల్ని నియమించిన క్రమము:-
ఇతను సంధ్య దూపం మొదలు పుష్పాంజలి
భోగం పర్యంతం వంటశాలనుంచి స్వామి సన్నిధికి వచ్చిన
భోగాలతో కూడా, నేతి దీపం చేత పట్టుకొని వెంట వచ్చి

స్వామి సన్నిధిని వదలి వెళ్ళుతూ యుండవలశినది.

రాసనెథాన బాన పోశా ఖాళోంతరా అనే శేవకుని ప్రయోజనం:-
ఇతను పుష్పాంజలి అయిన తరువాత వంటశాలలు పరమా
న్నంవి, అన్నంవి, కారలవి, పిండి వంటలవి, ఇలా శాలలు అన్ని
శుభ్రంగా నీళ్ళతో కడుగ వల్సినది. పిండి వంటలు, అన్నాలు ఏమయి
నా వంటలలో నుంచి చెదిరి ఆ ఇంట్లో పడి వుంటే నా వెంట
బంట్రోతుని తీసుకొని వెళ్ళి ఆ వుండి పొయ్యిన నానా విధ అన్న
శేషాలు పాతి పెట్టించ వల్సినది.

రోసర బింగారువా అనే శేవకుని ప్రయోజనం:-
వంటలు అయిన తరువాత పొయ్యిలు చల్లార్పి బూడిద
బొగ్గులు మొదలైనవి తీయ్యా వల్సినది.

రోసో కుపావుదా అనే శేవకుడు చేశే ప్రయోజనం:-
ఇతను వుదయ ధూపం మొదలు సంధ్యా ధూపం
పర్యంతరం స్వామి సన్నిధికి వచ్చే భోగాలు బెత్తం చేత
పుచ్చుకొని (P. 35) కాకులను తోలుతూ వెంట వుండవలసినది.
జాతరలలో భోగాలకున్న ఇలా మొ॥న కాకులను తోలుతూ
వుండ వలశినది.

ఆస్థాన పఢియారా నై అనే శేవకుని ప్రయోజనం:-
పరీక్షా చెహరా తోళియా ఇలా మొదలైన వారు
చెహరలోలో కూర్చుండి వున్నప్పుడు వారు ఒకొక్కరికంయినా
పంపించడం మొదలయిన పన్నాలు మజిరుగా చేహరతో
అనే కచేరి వద్ద కనిపెట్టుకొని యుండ వల్సినది. స్వామి వారి
ధూప కాల మందున్న బడా శృంగార కాల మందున్న భోగం
మేళాలను పిల్చుకొని వచ్చి ఆడించ వల్సినది. పరీక్షా కచేరి

ముగిసిన తరువాత ఇంటికి వెళ్ళేటప్పుడు పరిత్తా లాంటి కూడా వెంట ఇంటి వద్దకు వెళ్ళి అతన్ని ఇంటి వద్ద వదిలి వస్తూ వుండవల్సినది. కచేరీ ముగిసిన తరువాత దీపప్రమిదెలో నిల్చిన చమురు ఇతను పుచ్చుకోవలసినది.

బృందావన నాంచికో అనే శేవకుని ప్రయోజనం:-

డోలోత్సవం, దేవస్నాన ఉత్సవం, గుడియా ఉత్సవం, ఇలా మూడు ముఖ్యమైన యాత్రలకు శింధం వాళెత్తొ అనగా పట్టు కావిన్ని, చందువా అనగా చిటి చాందినీ, పటినే అనగా స్తంభాలకు చుట్టేవిన్ని; రథం విరాడు కలశాలున్ను మకర ముఖాలున్ను, కంచు సూర్యుడు, చెంద్రుడు, మొదలైనవి, చంద్ర దర్పణాలు, జాస్తుంటలు, ఘంటలు, ఘిలిఘిలి అనే బాకాలు, ఇత్తడి కళశాలు, పానా పత్రి అనగా తమల పాకుల వత వెండి, కంచు, బంగారం వీటితో టి చేసి వుంటుంది ఇలాంటి అలంకార వుపకరణాలు త్రవరాలే షట్టు బహార భాండాగారంలో వుంచి. రథోత్సవాది ఉత్సవాలకు, లెక్క ప్రకారం శేవకుల వశం ఇచ్చి ఉత్సవం అయిన తరువాత అవి లెక్క ప్రకారం ప్రవేశం చేసుకొని, వాళ్ళు యెప్పటి వలె భద్రం చెయ్య వలసినది. మరిన్ని స్వామి వారికి రకం రకం పీఠాలు, పేటలలో అలంకారం..... ఇలా వస్త్రాలు అలంకరించి శేవకుల వశం లెక్క ప్రకారం ఇస్తూ మళ్ళీ లెక్క చూ॥ ... కాని భద్ర (P.36)పటు.... స్తూ వుండ వల్సినది.

వయిందనే బంటింటా (కుం) అనే శేవకుడి ప్రయోజనం:-

ఇతను డోలోత్సవానికి దేవస్నానోత్సవానికి రథోత్సవానికి రథానుకు వంటు పాలకు వివాహాలకు ఇంటిక్యా

దులకు అలంకారములు తనిఖీ చేసి ఎలానా దానిప్రకారం అలంకారం చెయ్యాలో, చేసినాడం మరొక విధంగా చెయ్యా చవల్సినది అని ఇతన్ని కనిపెట్టి ఆ విధంగా చేయించవల్సినది.

బ్రాహ్మణ సమర్థ అనే సేవకుని ప్రయోజనం:-

ఇతను మిరియాలు, జీలకర్ర, మొదలైనవి సాంబారు వంటలు చేసే బ్రాహ్మణులకు వంటలలోకి, హాజరుగా అందిస్తూ వుండ వలసినది. ఏం కూరకు ఎంత కావాలో కావాలో, ఏం పిండి వంటకు పిండి ఎంత కావాలో, ఆ చూ॥న విచారించి ఆ చూ॥న నిర్ణయించి, పిండి మొ॥నవి అందిస్తూ వుండవల్సినది. పర్వ యాత్రలలో ఇజాఫా అయ్యే భాగాలకున్ను, ఆ ప్రకారం సారి ఇచ్చి తగిన రస వర్గాలు చెప్తూ ఇస్తూ వుండవల్సినది.

శూద్ర సమర్థ అనే శేవకుని నిర్ణయం:-

వంట పిండి దంచే, కాల్లో, మినుములు, బియ్యం, గోధుమ, పసుపు, ఆవాలు, మెంతి ఇత్యాదులు పిండి దంచి ఇస్తూ వుండ వల్సినది. పర్వ యాత్రలలో ఇజాఫా దంచవలసిన పిండ్లు కూడా దంచుతూ వుండ వలసినది.

రాసొ శుద్ధ భాండారి అనే శేవకుని ప్రయోజనం:-

ఇతను రాత్రి పగలు వంట ద్వారం వద్ద రాత్రి పగలు కనిపెట్టుకుంటూ యుండ వల్సినది. వంట సామగ్రి వుంచే భాండాగారం వీరాదికే అధికారి అయిన రాసొ ... సోరా షుటేకో మొకాసొ ఇంటికి వెళ్ళేటప్పుడు, రాసొ సుద్ధ భాండారి అనే శేవకుడు అతన్ని సోధా పుచ్చుకొని వదులుతూ యుండ వల్సినది (P.37) వంటను గూర్చి కావలసిన సామగ్రి వుంచ్చే

కోతిలో ఆ కోతి మీద అధికారి యింటికి వెళ్ళేటప్పుడు రాత్రి పగలు ఆ కోతి వద్ద కాపు వుండ వలసినది. వంట సామానులో ఏమి లోపము ఉన్నా దొంగిలించినా అది పరీక్షలో బయట చెప్పవల్సినది.

మహా భోగము అనే సేవకుని ప్రయోజనం:-

గొడ్డు వాళ్ళను దగ్గిర వుంచుకొని పాలు కాపించ వలసినది. ఏమి పదార్థాలకు పాలు యెంత మట్టుకు కావలసి వచ్చినా, సగం కావడం, పాతిక కాగడం, ముప్పాతిక కాగడం, ఏ ఏ సంబంధనల చూ॥న పాలు కాపించ వల్సినది. వెన్న పాల జున్ను, పెరుగు జున్ను, ఘట్టి పెరుగు యిత్యాదులు అన్ని యితనే చెయ్య వల్సినది. దుధో మెల్లాలో జాత్ర లోని స్వామి వారి వెనక పాలకావిడి మోసుకొని స్వామి వారితో కూడా బయలు వెళ్ళ వల్సినది. శ్రీ కృష్ణ చరిత్రలో వుత్సవం, జాతర అయిన తరువాత దుధో మెల్లాలో అనే పాలు వుంచే గ్రామం లోనికి ఆ పాలకావళ్ళు వుంచ వల్సినది. మకర యాత్రకు పెరుగు తోడు బెట్ట వల్సినది. మకర సంక్రాంతికి యీ సేవకులు ముగ్గురూ మహాడు కావళ్ళ పెరుగు పట్టుకొని పైన ఛత్రం పట్టించుకొని ముక్కాలకు నాలుటికి బట్టలు చుట్టుకొని, గుడి బైటా చుట్టూ మహాడు వాళ్ళ ప్రదక్షిణం చేసి తదనంతరం స్వామి వారి నైవేద్యానకు మహాస్వారో వశంగా అప్పగించ వల్సినది. ఇన్ని యాత్రలలో వెన్న తీసి యివ్వ వలసినది.

రూపకార మహారణా అనే సేవకుడు చేసిన ప్రయోజనం:-

యితను రాతి పని కావల్సినప్పుడు ప్రతిమలు పద్మాలు మొదలైనవి చెక్క వలసినది. స్వామి వారి మంటపాలకు, విమానాలకు, యిత్యాదులకు ఏనుగు దంతపు పని, కర్రపని, ప్రతిమలు, చిలుకలు, హంసలు, మొదలైనవి చెయ్య వలసినది. రథం మొదలికి కావల్సిన ప్రతిమలు ఏనుగులు, చిలుకలు, హంసలు మొదలైనవి చేయ్య వలసినది. (రథం మొదలికి కావలసిన ప్రతిమలు ఏనుగులు హంసలు చిలుకలు మొ॥నవి చెయ్య వలసినది.) రథ సారధిని గుర్రాలను కట్టేటప్పుడు, రథం సంకర వీధిని వెళ్ళితే తిన్నగా తిప్పేటప్పుడు మహా దాక్షపు (P. 28) అనే మొలకె తాళ్ళం యితనే కట్ట వల్సినది. శ్రీ కృష్ణ జన్మానకు దేవకీ వసుదేవులు, కంసాదులు, బక శకటాసురాదులు, యిలా మొదలైన దారు ప్రతిమలు చెయ్య వలసినది. శ్రీ రామ జననంకు సూర్య వంశ రాజులను శ్రీ రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులను, సీతా దేవిని, రాక్షసులను, రావణ కుంభకర్ణాదులను వానరులను యిత్యాది దారు ప్రతిమలు చెయ్య వలసినది.

కమ్మరి సేవకుడి ప్రయోజనం:-

యితను దేవాలయంలోకి కావలసిన యినుప పనులు రథానకు కావలసిన మేకులు, మొదలయిన యినుప పనులు చెయ్య వలసినది. భాండాగారం నుంచి యినుము తీసుకొని వెళ్ళి కావలసిన యినుప సామాన్లు చెయ్య వలసినది. స్వామి వారి డోలోత్సవ మంటపానకు కత్తి తోరణములు, సువర్ణ కలశములు, రథోత్సవానకు సువర్ణ కలశలు యితనే నిల్ప వలసినది. రథానకు అలంకరింప వలసిన సూర్య చంద్రులు,

నక్షత్రాలు, మొదలైన బంగారం వెండి యిత్తడి మొదలైనవి
యితడే రథానికి, అతికించవలశినది. రథోత్సవం అయిన
పిమ్మట కొన్నాళ్ళకు రథం పూరతీసి అవ్వి వేశేటప్పుడు
3 ఆ రథంకు (ఆ రథంకు) వుష్క మేకులు అన్నీ తీసి భాండా
గారమందు దాఖలు చెయ్యవల్సినది. స్వామివారు అణసర
గృహమందున్న దాయితాపతి అనే సేవకుల వశంగా కిచే
బూడిదలు, పులులు కైచిన్న బాడిదెలు, తెరంపాలు, మకాడు
యివి వెరశి పన్నెండు తమాటూ చేశి యిస్తూ వుండవలశినది.
శ్రీకృష్ణ జననంకు, దేవకీ వసుదేవకుల సంకెళ్ళు తెగ
గొట్టవల్సినది.

—: ఖాండుఅంమా అనే శేవకుని ప్రయోజనం: —

దేవాలయంలో యెక్కడనయినా రాళ్ళు పడిపోతే అది మళ్ళీ
అక్కడ రాళ్ళుకట్టవలశినది. యేయేయాత్రలకు హోమకుండాలు చేయవల్సెనో
అవి రాళ్ళతోటయి (Page 39) టుకలతోటి కట్టుతూ యుండవల్సినది. మంట
పాలు, దేవాలయానికు స్తంభాలు మొదలైనవి కట్టవల్సినది.

ఉత్తరశేవకో అనే (శే…)శేవకుడు చేశే ప్రయోజనం:-

రథానకు మొదలైన వాటికి చేటబట్టలు కావల్సిన
నిమిత్తములకు భాండాగారంనుంచి పట్టలు మల్లు మొదలైనవి పుచ్చుకొ
ని చుట్టూ వెయ్యావలసినది.

తామరామహారణా అనే శేవకుడు చేశే ప్రయోజనం:-

వెండి బంగారం, గిన్నెలు, తప్పెలాలు, చెంబులు మొద
లైన భోజన పాత్రలు, గృహోపకరణాలు, చెయ్యవలసినది. భాండారం
గృహంనుంచి వెండి బంగారం, తూనికె ప్రకారం, పుచ్చుకొని దేవాలయం
లోనే గృహోపకరణాలు చెయ్యవలశినది. యిత్తడి రాగి గృహోపకరణా

లున్ను యితడే చెయ్యావలశినది. భండారంనుంచి యిత్తడి రాగి మొదలైన
లోహాలు అదిగి తూనిక ప్రకారం పుచ్చుకొని, తనయింటవద్దనే తయారు
చేశి పళ్ళు అప్పగిస్తూవుండవలశినది. స్వామివారికి వాడిక అవుతూ
వున్న పాత్రలు పగిలినా, చిల్లులు పడ్డా, వాటికి మాటువేస్తూవుండవల్సి
నది. పర్వయాత్రల్కు యీలాగంటి సామాను యెంత కావలసి ఉన్నప్పటి
కి యితనే చెయ్యవలశినది. ఇందుకుకావలసిన పటిక, వెలిగారం,
సురేకారం, చింతపండు యిత్యాదులు సర్కారునుంచి పుచ్చుకొంటూ
యుండవలశినది.

—: పట్టరాజధాని అనే శేవకుని ప్రయోజనం:-

స్వామివారికి పట్టుతాళ్ళు యేమికావల్సినప్పటికి,
యితను తయారుచేశి యివ్వగలవాడు. స్వామివారు యజ్ఞోపవీత ధారణ 26
ము చేసుకొనేటప్పుడు, పంచవన్నియలతోటి పట్టుజంద్యాలు చెయ్య
వల్సినది. పట్టుకప్పించవలసిన అలంకారాల్కు, మాలికల్కు పట్టు
కప్పవల్సినది. ఉత్సవాల్కు కావలసిన పట్టుతాళ్ళు ధారాలు యితనే
తయారుచేసి యిస్తూవుండవల్సినది. ఈ పనులకు కావలసిన పట్టు
సర్కారులోనుంచి తూనిక ప్రకారం పుచ్చుకొంటూ మళ్ళీతూనిక
ప్రకారం ధారాలు మొదలైన పనులు అప్పగించుతూ యుండవల్సినది.
[Page 40]

—: సుమాశావ అనే శేవకుని ప్రయోజనం :-

దేవాలయంలో యెంతరాతి పనివున్నా, కర్రపనివున్నా ఆ
పనిచేశే కాశపనివాళ్ళు కంమ్మరపనివాళ్ళకు, యితను సహాయంవుండి
రాళ్ళు, కర్రలు, మొదలైనవి అంది యిస్తూ ఎత్తియిస్తూ, పొదుపు పెడు
తూ వుండవల్సినది. చందనయాత్ర మొదలయిన వాటికి నానావిధములై
న పుష్పవాల్కు, శాలలు, మంటపాలు, యిత్యాదులు కట్టవల్సినది. దేవస్నాన
యాత్రకున్నూ, ఈలాయాత్రకున్ను స్వామివారి మంటపాలమీద

స్తంభాలు వేశి చాందినీలు మొదలైనవి కట్టవల్సినది. దేవస్థాన యాత్రకును స్వామివారి మంటపాల మీద స్తంభాలువేశి చాందినీలు మొదలయినవి కట్టవలసినది. దేవస్థాన యాత్రకున్ను, రథాయాత్రకున్ను స్వామి వారు సింహాసనం మీదనుంచి స్నానమండపం మీదికి రావడాన్కి, రథం మీదికి రావడాన్కి, దారు శిల్పాలు కట్టవల్సినది. ఇంద్రోత్సవ జాతరకు ఇంద్ర ధ్వజం స్వామి సన్నిధిని యెత్తి, బందోబస్తుగా నిల్వ కట్టవలసినది. యీ యింద్రోత్సవం యేడు దినములున్ను, రాత్రిళ్ళు యింద్ర ధ్వజం యెత్తి పగలు మళ్ళీ విప్పడం యీ చొ॥న చేయవలసినది. యీ ధ్వజాలకు స్తంభాలు మొదలైనవాటికి చుట్టడానకున్ను, బండారంనుంచి తెచ్చిన వస్త్రాలు వుత్సవం అయిన పిమ్మట, మళ్ళీ భాండారమందు లెఖ్ఖ ప్రకారం అప్పగింత చెయ్యావల్సినది. అణాసర గృహమందు తడికలు కట్టవల్సినది. స్వామివారు అణాసర గృహం నుంచి పైకి వచ్చిన తరువాత ఆ తడికలు యిప్పవలసినది. యిట్లా పనులు రాజుగారి గృహమందు కావలసిన కూడా చెయ్యావల్సినది. రాజుగారి గృహమందు యెకఃడయినా భద్రమయితే బాగు చెయ్యావలశినది.

:- సువాశేరో ఘూరా అనే సేవకుడి ప్రయోజనం :-

యితనుత్సమాల ఫత్తు కొరడీలు, శీలు, సామానులు, మేకులు, రథం మేకులు, ఆయుధాలు మొదలైనవి వుంచవల్సినది.

-: చిత్రకార మహారణా సేవకుని ప్రయోజనం :-

స్వామివారు అణాసర గృహమందున్నప్పుడు సమస్తమయిన వారు దర్శనం చేయడానికి వేరే పూజ గానడానకు మూడు పటాలు స్వామి వారి చిత్తరువు నమోనా త్రిమూర్తులకు ఆ పటాల మీద రంగులతో వ్రాయవలశినది. ఈ పటాలకు యేడుబట్ట [Page 41] స్తర దట్టమైన తునకలు భాండారంనుంచి పుచ్చుకోవలసినది. గుడిచా యాత్రకు యెకఃడక్క

ఉ కావాల్సిన చిత్తరువు పని యితనే చేయవలసినది. అపరాజిత జాతరన్ను వుత్సవం కొనడానకు సదరు ప్రకారం మూడు మూర్తుల నమోనాలు మూడు పటాలు చిత్తరువు చెయ్యావల్సినది. యీ పటాలకు కావాల్సిన దట్టమున వస్త్రాలు, యేడున్నర తునకలు భాండారంనుంచి పుచ్చుకోవల్సినది. శ్రీకృష్ణ జన్మానకు బ్రహ్మాండ చిత్రపటం రాయవలసినది. యింద్రోత్సవ జాతరకు యింద్ర పటం రాయవలసినది. అందులో యిష్టేశ్వరులను దేవతలును రాయవలసినది. మదనమూర్తి జాతరకు కందర్ప పటం రాయవలసినది. నృశింహ జన్మజాతరకు నృశింహస్వామిని దారు ప్రతిమ మీద చిత్తరువు చెయ్యావలశినది. వామన జన్మ జాతరకు త్రివిక్రమ మూర్తిని దారు ప్రతిమ మీద చిత్తరువు చెయ్యావలసినది. గుడి 27
చా గృహం అనగా స్వామివారు రథోత్సవం సవారి వెళ్ళి అక్కడ విడిది వుండే గృహాలకు చిత్తరువులు చెయ్యావలసినది. శ్రీరామజన్మ వుత్సవంకు దారు ప్రతిమల మీద శ్రీరామ లక్ష్మణ భరత శత్రుఘ్నులను, శీతాదేవిని, వానరులను, రాక్షసులను, చిత్రించవల్సినది. జగన్మోహన ద్వారం వద్ద జయవిజయులను ఆ గోడకు చిత్రించవల్సినది. యిందుకు హరితాళం, యింగిలీకం, మొదలయిన రంగులు దట్టాలు వస్త్రాలు యేమి కావల్సినప్పటికి సర్కారులో నుంచి పుచ్చుకొంటూ వుండవలసినది.

- జోవుదా అనే సేవకుని ప్రయోజనం —

భాండార గృహంకు నిత్యముద్రలు వేయడానకు తల్పులకు లక్క అంటించవల్సినది. దేవళ ద్వారం, పిండిరి ద్వారం, యీ మొదలయిన ద్వారాలకు హరివల్లభా అనే మహాప్రసాదంకుపైన శిఖా ముద్రలు వెయ్యడాన్కి లక్క యితను అంటించవలసినది. గుడిచా గృహమందు ఉ ప్రతిమల మీదనున్ను, రథం మీద ప్రతిమలకున్ను

అన్నింటికి లక్కమెరుగు పెట్టవలసినది. మరిన్నీ యెన్నిస్థలాల్లో యెక్కడెక్కడ చిత్తరవులు ప్రతిమలు వున్నప్పటికి [Page 42] లక్కమెరుగు పెట్టవలసినది. మరిన్నీ యెక్కడెక్కడ ద్వారాలున్న ప్రసాదాలకున్నూ మరిన్నీ యితరమైన వాటికి ముద్రలు వెయ్యవలశినప్పటికి ఆస్థలాలకు లక్క అంటించవలసినది.

దున్నరాముదుల్ అనే శేవకుని ప్రయోజనం:-

దేవళంలో యేమి, గోడలకేమి, మరెక్కడయినా సున్నంపని యేమి వున్నప్పటికి చెయ్యవల్సినది. ఆ సున్నానకు అయిన ఖర్చు సర్కారులోనుంచి ముజరాపుచ్చుకొంటూవుండవల్సినది. ప్రతి యేకాదశి యందున్ను కుమ్మర బిసోయీవద్దనుంచి మూడు మంటి పిడతలు తేవల్సినది. అఖండ బిసోయీవద్దనుంచి యిరుపై నాలుగు మడికెల నూనె తేవలసినది. భాండాగారంనుంచి కొత్తవస్త్రాలు మూడు పుచ్చుకొని భాండాగారం నుంచి పత్తిబియ్యం మూడుశేర్లు పుచ్చుకోవలశినది. వీటితోటి మహదీపంకు సిద్ధంచెయ్యవలశినది. పండా సంధ్యాధూపం అయిన తరువాత సదరు మహాదీపం వెలిగించిన తరువాత ఆ మహా దీపాలు మూడు పట్టుకొని గుడి శిఖరం మీదికి యెక్కి అక్కడ యీ మూడు దీపాలు నిలిపి మరిన్నీ మూడు చంద్రజ్యోతులు వెలిగించి అక్కడ నుంచి దిగిరావలసినది. ఈ మహదీపములు శ్రీ పురుషోత్తమ దేవువారు నిర్ణయంచేశి భోగమండపం కట్టించినవారు. యేకాదశి రాత్రి తెల్లవారిన పిమ్మట మర్నాడు ఆ దీపప్రమిదెలు కిందికి తియ్యవలసినది. మరిన్నీ గుడిమీద యేమయినా చెట్లు మొలిచితే సర్కారులోనుంచి పోటకత్తి అడిగి పుచ్చుకొని ఆ చెట్లు కొట్టివేయవలసినది. మకర జాతరలలో దేవాలయం నాలుగువైపులా సున్నం రాయవలశినది. డోలాయాత్రకు డోలా మండపానకు సున్నం రాయవలసినది. దేవస్థాన జాతరలలో

గుడిచా జాతరకు గుడిచాగృహాలకు అంతా సున్నం రాయవలసినది. దేవస్థానమంటపంకు సున్నం రాయవలసినది. శివరాత్రికి అష్టశంభు శివాలయాలకు సున్నం రాయ (Page 43) వలశినది. దేవస్థాన యాత్రకు స్వామివారు స్నానమండపానకు విచ్చేశినప్పుడు స్వామివారి సింహా సనం మీద బంగారపు గొలుసులతో వేలాడ కట్టిన నాలుగు సువర్ణ షెమ్మ్యాలు భాండార గృహమందు నిల్పవల్సినది. గుడిచాగృహమందు చాందినీలు కట్టవలశిన అఖండదీపాల గొలుసులు వేయవలసినది.
గుడిచావుత్సవం అయి స్వామివారు మళ్ళీ సింహాసనం మీదికి విజయం 24
చేశేవరకు శింహాసనం సున్నంతోటి అలికి యెప్పటివలె బంగారపు గొలుసులతోటి బంగారపు ఘుమ్మ్యాలు శింహాసనం మీదుగా వేలాడ దీయవలశినది.

- కుంభార బిసోయీ అనే శేవకుని ప్రయోజనం:-

సర్కారుకు కావల్సిన నిబంధన ప్రకారం నిత్యం కుండలు యివ్వవల్సినది. పెద్దకుండలు, చిన్నకుండలు, పిడతలు, నీళ్ళు చేదే కలశలు, మంటిబూరెల మూకుళ్ళు, కూరలు వర్ధన చేశే బోధాలు, అటికలు పొరాయీలు అనే మూకుళ్ళు చిన్నవి పెద్దవి వాసనోదకం పోశే బాధాలు పానకంపోశే బాధాలు, యివి అన్నీ నిబంధన ప్రకారం యిచ్చేది. యీ జాఘా భోగాలు అయినవాడు యీ జాఘాకుండలు యియ్యవలశినది. పర్వ యాత్రలలో..... యీ జాఘా కావాల్సిన కుండలున్ను యివ్వవల్సినది. సొతూపురి ప్రసాదం వంటచెయ్యడానకు పెద్దబూరెల మూకుళ్ళు చెయ్యవలసినది. నిత్యం ద్వారముల మీద ముద్రలు వేయడానకు జిగటమన్ను యివ్వవలసినది. యీ చొప్పున కుమ్మరిని గంగ వంశ రాజులు నిల్పిన తరువాత సూర్యవంశపు రాజు అయిన కపిలేశ్వర దేవు మహరాజులుంగారు మరియొక కుమ్మరిపేట కట్టించి అందులో

కుమ్మరులను నిల్పి సదరు చెప్పబడ్డ కుమర్ల్లను లాల కుమర్ల్లను కూడా స్వామి వారికి వంటకుండలు మొదలయిన వాటికి కావలసిన కుండలు యిచ్చేలాగున నియమించినారు. [Page 44] యీ కుమ్మరులు మన్ని తప్పడానికి రెండు బట్టేల చొప్పున యివ్వడమైనది. యిదిగాక నర్సింహ శ్రీ [గుపన్యాలె] వారు నిర్ణయించిన పద్ధతి. మకరనాడి అనే ప్రసాదం వండడానకున్ను పాతపురి ప్రసాదం వండడానకున్ను, యీరెల మూకుళ్ళు తెచ్చేటప్పుడు ఛత్రచామరాదులు కాహళులు మొదలైన వాయిద్యాలతో గూడా వచ్చేలాగున నిర్ణయించినారు.

జాగడా పిలా అనే పిండివంట వండే శేవకునినిబంధన:-

యితను బొడూడా ళించార అనగా పెద్దదానిమ్మ పళ్ళు సన్నదా ళించార అనగా చిన్నదానిమ్మ పండ్లు యీ ప్రకారం దేవిని మఠళ్ళి, సాధువిర మొరిచేలారడు। హరికెల్లభాలమాలరపుళి, చాకొ-యిండిరి। హాతో యిండురి! చెన్నా గాజో మొండా బొరడూ మొసన్ని మొండా, ఆపువుళల్లు, చిత్తావు పాతుడి, గాజ్జు సాతెపురి! యీ మొదలైన గొప్ప పిండివంటలు యీయన చెయ్యవలసినది. పర్వాజాతరలలోనున్ను గొప్ప పిండివంటలు వండవలెను. యీ పిండివంటలలో యే ధూపకాలయందు యే పిండివంట స్వామివారికి నైవేద్యము కావల్సెనో ఆ పిండివంట బూరెలు మూకుళ్ళలో వుంచి, బట్టమూశి మహాస్వార అనే శేవకునికి వశంగా అప్పగించవలశినది. యీ వంటలు అంతా అయిన పిమ్మట వంటశాలల వద్ద కాపువుండే రసపాయికొల అనే బంట్రోతు శెలదా యిచ్చి మరి తన యింటికి వెళ్ళవల్సినది. [Page 43]

సాలియాపిలా స్వార్ అనే శేవకుని ప్రయోజనం:-

సారవంతమైన పిండివంటలు యితను చెయ్యవలశినది. బాడొనాడి। ఖుల్లి। కక్కరా। గుట్టకక్కరా। సారరా। బొండాలు లేదా చెన్నా

లాడ్డు। ఛైన్నామండుమొ। పారిజాతకాం। కర్పూరకేళి..... రువా సారపుళి। గాళోబాడా తిప్పురి। సువారిఘోవిడి। కాహాళాపుళి। యీ మొదలుగాగల పిండివంటలు చెయ్యవలశినది. రొసొపొరా ఘురల అనగా వంటనుగూర్చి కావలసిన పదార్థములు వుంచే కొఠిడీనుంచి లవంగాలు। జాజికాయ। యేలకులు। మిరియాలు। కర్పూరం పలుకులు। యీ మొదలైనవి పుచ్చుకొని యే పిండివంటలలో యే వస్తువులు వెయ్యవల్సెనో ఆ చొప్పున వేశి దేవళకరణం లెఖ్ఖల ప్రకారం యే వుత్సవానకు యే పిండివంటలు నైవేద్యం కావల్సెనో, ఆ చా॥న హాజరు చెయ్యవలసినది. మరిన్ని పిండివంటలుపైన పట్టువస్త్రం కప్పి యీ స్వారియా పిలా స్వార్ అనే శేవకుడు ముక్కుకు మొటికి బట్ట చుట్టుకొని నైవేద్యానకు ఆ ప్రసాదం స్వామి సన్నిధికి తీసుకొని వెళ్ళవలసినది.

తాళిఛార అనే శేవకుని వైనం:-

యీ శేవ చెయ్యడానికి రాజు యెవర్ని నిర్ణయించి శిరోపావు చుట్టితే వారే అవుతారు గాని, కడమ శేవకులు వలె వీరివంశ సాంప్రదాయానకు యిలాకాలేదు. శ్రీ పురుషోత్తమదేవు మహారాజులుంగారు ఇరవై తొమ్మిదో అంక వృశ్చికం ముప్పైయో దినం, శుక్ల చవతి ఆదివారం రోజున, శెలవులు యిచ్చి పరీక్షాను ఆజ్ఞాపించిన వైనం. యీ బలభద్ర పండాగారికి భాండారం గృహంనుంచి ఖపినాథపురి ఖండితా అనే శిరోపావు తాళిఛాల వుద్యోగానకు చుట్టుమని ఆజ్ఞ యిచ్చిన ప్రకారం యీ బలభద్ర పండా బహుమానం పుచ్చుకొన్నవాడై తాళిఛా వ్యవహారంకు, బడాయించినాడు. శ్రీ నృశింహాదేవు రాజుగారు అయిదో అంక కన్యా యిరుపై అయిదు దినములు శుక్ల చతుర్థశి శెనివారం రోజున చేహారకాలం

ముకర్రరు శింగారి పశుపాలకో వనమాలి మహాపాత్రో, తాళిభార
వుద్యోగమును పొందిన వాళ్లై ఝూలాపెరా మహాత్రిక అర్ధాంగంగా
రెండు తరహాల బట్టలు బహుమానం అందినాడు. ముకుంద
దేవ మహారాజు ఉంగారు నాలుగో అంక విద్ధునం మాఘం
ఒకటో దినమందు పరీక్షా అయి శ్రీ చందన మహాపాత్రాకి
ఆజ్ఞ ఇచ్చి వ్రాయించి వద్దిక యీ సభారు ..... మహాపాత్రు
డికి తాళిభారో వుద్యోగం ఇవ్వవలెనని కనుక ...... దికికి
శిరోపావు బహుమానం యివ్వవలసినది. (P. 44) నేను పంట్టే
చెత్రం ఇతనే పట్టా కాని తాళిబారో అధికారం అంతా చేసును.
శ్రీ ముకుంద దేవ మహారాజులు గారు ఇరువై మూడో అంక
కన్య అయిదో దినమందు పరీక్షా అయిన అనంత పట్నాయకునికి
రాజుగారి సమక్షం నుంచి ఆజ్ఞ వచ్చిన వంతునం సబారుఖ
మహాపాత్రా కొమారుడు నరశింగ పశుపాలకుకు తాళిభారో
వుద్యోగం ఇచ్చినాము గనక ఇతనికి సాఫి అనగా శిరో
పావు బహుమానం యివ్వవలసినది. ఇది గాక ఇతనికి
సభారుఖ మహాపాత్రా అనే కితాబు నిచ్చినాము.
ఈ బహుమానం ఒక శిరోపావు ఇవ్వవలసినది. శ్రీ దివ్య
శింగదేవ మహారాజులు గారి ముప్పై మూడో అంక ధనస్సు
నాలుగో దినమందు, శ్రీ పురుషోత్తమాల ఆయములో సమస్త
మయిన కార్జి పరీక్షా మొదలైన వ్యవహారికులు వ్రాయించిన
ఆజ్ఞ మయినం। మాధవ మహాపాత్రా కొడుకు నృసింహ
పాత్రో చెప్పినది. సభారుఖ మహాపాత్రుడు పరలోక
ప్రాప్తుడయినాడు. ఆ సేవకుడు ఈ సభారుఖ మహాపాత్రా
యొక్క ఆస్తి సర్కారులో దాఖలు చేయవలయునది.

ఇతని తేవన్నడు జగతి మహాపాత్రునికి తాళిభారో వు
ద్యోగం ఇప్పించవలయునది. ఇతని కొమారుడైన
లక్ష్మణ మహాపాత్రునికి సభారుఖ అనే కితాబు ఇచ్చి
శిరోపావు చుట్టుడమైనది. వీరి ఇద్దరికి దేవాలయంలో
నుంచి శిరోపావులు చుట్టి వ్యవహారాలలో పరంపరా మర్యాదను
తిప్పవల్సినది. ఈ రాజుగారి సమక్షం నుంచి వచ్చిన
పత్రం రాజుగారి స్వహస్త లిఖితాన వున్నది. ఈ పత్రం
వ్రాసిన తారీఖు నసే సదరు దివ్యశింగదేవ రాజుగారి దివాను
వ్రాసిన పత్రం వచ్చినది. శ్రీ దివాన భ్రమరవర గారు
పరీక్షకు గవరాస్త కార్జుల కన్నా వ్రాయించిన పత్రం.
మాఘం ఐదో అంక వృశ్చికం ఇరవై రెండో దినం శ్రీ
సమక్షపు పత్రం ప్రకారం వీరి ఇద్దరికి సభారుఖో
తాళిభార। ఈ రెంటి శిరోపావులు ఇవ్వవలసినది. ఇత
నికి తాళిభారో అధికారం చెయ్యడం శ్రీ ముఖ ఆజ్ఞ అనగా
రాజాజ్ఞ అయినది గనుక ఈ అధికారము వీరు చెయ్య..
.... ఈ పారం ఇతని కొమారుడు లక్ష్మణ మహా
పాత్రునికి సభా..... పావుకు ఆజ్ఞ అయి (పొందినది) ఇందుకా
కారంగా ఇతనికి శిరోపావు ..... చెయ్య వల్సినది.
తాళిబారో మహాపాత్రునికి చమరింకాబారో (P. 45)
పచ్చడి అనే వస్త్రం ఒకటి ఇవ్వవలసినది.

ఇతని కొమారుడికి శ్రీ కపడా అనగా స్వామి
వారు ధరించిన సంబంధమయిన వస్త్రము ఒకటిన్ని దక్షిణా
గా అన్న వస్త్రం ఒకటిన్ని ఈ రూ॥ న రెండున్నర
ఇవ్వవలసినది. ఈ తాళిబారో అయిన జగతి వల్లభ మహా

పాత్ర మిండాల్ కణాడా బహారతాలో పరీక్షా దగ్గిఱ సమానం
గా కూర్చుంటారు. ఇరా బా॥న వుత్త్రరం అయిన మొదలు
కొని పరీక్షా వద్ద యితను కూర్చుంటూ వచ్చినాడు. ఈరీ బా॥న
శ్రీ రంగాగారి స్వహస్త దస్తూరి వుత్త్రరం వకటి వున్నది.

పమాంతి కా(కా)రా పాటూ ఫిర్రా(టి) అనే శేవకుని ప్రయోజనం:-

ఇతను పరీక్షాను పరకరణాన్ని చిత్రర వభూ
ష్రాంటా మొదలయిన శేవకులు తెల్లవారు కళ్ళ పిల్చుకొని
వచ్చి దేవాలయం తల్పులు ముద్రాలు వారికి వ్రంత చూపిం
చి వారి ఋతువున తల్పులు తెఱవ వల్సినది.

(వేం)వెంకా శేవకాన్ అనే శేవకుని ప్రయోజనం:-

యితను పరీక్షా వద్ద కనిపెట్టి వుండి అతను చెప్పిన
పనులు చేస్తూ వుండ వల్సినది. మరిన్నీ పరీక్షా యెక్కడికి
పంపిస్తే అక్కడికి వెళ్ళ వల్సినది. పరీక్షా తాళబొఖ్ఖా, గుళ్ళి
లేని సమయమందు భాండారంలో నుంచి ఏమయినా
వస్తువులు కావల్సి వుండేనా (ఇరా) వెంకా పరీక్షా వద్దకు వెళ్ళి
తాళం శిఖ తీసుకొని వచ్చి పరకరణా చేత యిచ్చి పర
కరణా చేత తల్పులు తీయించి కావల్సిన వస్తువులు
పరకరణా చాత భాండాగారం నుంచి తీయించ వల్సినది.
భాండారం తల్పులు యెప్పటివలె తాళం యిచ్చి ముద్ర
వేయించ్చి తదనంతరం ఆ శిఖ బీగం శిఖా పరీక్షాకు
యిచ్చి వచ్చి భాండారం కాకీ వద్ద కనిపెట్టి వుండ వల్సినది.
పరీక్షా స్వామి వారి గ్రామాదులు విచారించటం కేమి మరే
నిమిత్త్యం చేత నయినా స్వామి వారి ప్రయోజనంగా పొరు
గూరికి వెళ్ళినప్పుడు పరీక్షా యెవరిక్కు అయినా బహుమానం

చెయ్య వలసిన బట్టలు భాండాగారం నుంచి ఇరా వెంకా
పాయంతో తీసుకొని వెళ్ళి పరీక్షా ఖర్చు చెయ్యగా శేషిం
చిన బట్టలు మళ్ళీ దేవాలయంకు తీసుకొని వచ్చి పరకరణతో
మారీ షత్త్ర తెఖ ప్రకారం అప్పగింత చెయ్య వలసినది.
మకర యాత్ర దినమందు యెన్నైనా నాలుగు భాగాలుకు
కావల్సిన జినస్సులు తెలనాడే తెప్పించినవి పరీక్షా
తనఖీ చూడ వచ్చిన రాత్రి ఇరా వెంకా పాయంతో ముష్టాలు
చేత బొంచ్చుకొని పేరు పేరు వర్సల పరీక్షాకు ఆ వస్తువులా
అగపచ్చి ఇరా వస్తువత్సకుక్కవ। ఇరా వస్తువ యెంకుక్కవ
అని హెచ్చు తగ్గులు వున్న వస్తువులు పరీక్షా.... దింపు
చెయ్య వల్సినది. పరీక్షాలోటి యెవ్వరైనా ..... కువస్తే
పరీక్షా శలవు బా॥న ప్రతీహారిని పిల్చుకొని వచ్చి
యీరాప..... (Page 45) వారులను శ్రీ(రుక్షింగ మంట)విరాద (నృసింహ మండపం)
సన్యాసులుమొదలైన వారు వున్న ధర్మసభకు తీసుకొని వెళ్ళి
ఆ పంచాయితీలో తగవు తీర్చిన పిమ్మట తగవులలో
యెవరు వోడినారో యెవరు గెల్చినారో ఆ సంగతి
పరీక్షాలోటి వెంకా పాయంతో తెలియ చెయ్య వలసినది.
స్వామి వారి సేవకులలో యెవరైనా నిర్వంశం అయినా
వాడికి వున్న ఆస్తి స్వామి వారిక్కు చెందుతుంది గనుక్కు ఆ
ఆస్తిం అవిమ్మించి నష్టిడు కొన్న వాడికి మందర మరేమిం
తంటూ తకక్కు బాతేకుండా పరీక్షా వ్రాసిన వాసిలో(త్తు)
ప(త్రం) వెంకా పాయంతో అందిపుచ్చుకొని ఆ వస్తువులు
కొన్న వాడికి యివ్వ వలసినది.

దేవస్థానం। గుడి బా। యారెండు వుత్సవాల

పాండు విజయాలకు దాయితా। పతే। అనే శేవకులని।
ఇవా వెంకా పాంచుతాల పిల్చుకొని వచ్చి వారికి బహుమానం
యివ్వ వలసిన శిరోపావు వస్త్రాలు భాండారం నుంచి
పరికరలో చేత పుచ్చుకొని అవి పరీక్ష చేతికి యిచ్చి
పరీక్ష చేతి నుంచి తిర్గి అందుకొని పరీక్ష శెలవు
చొ॥న దాయితా। పతే। అనే శేవకులకు బహుమానం
చెయ్య వలసినది. నిత్యం వుత్సవ విగ్రహాలు పుష్పాంజలి
వేళ సేవిం, మరెప్పుడయినా బయలు వెళ్ళినప్పుడు ఛత్ర-
ఛానా అనగా వెండి చత్రం బంగారపు చత్రం కొంతేని
వున్న జెండా భాండాగారం నుంచి పుచ్చుకొని స్వామి
వారి వెంట వెళ్ళి తిరిగి స్వామివారు యథాస్థానమందు
ప్రవేశించిన పిమ్మట ఆ జెండా మళ్ళీ భాండారం స్వహ
మందు దాఖలు చెయ్యావలసినది. ఇవా జెండా కొంతేని వున్న
చక్రాలు పాతగిలి నట్టయినా ఆ జెండా భాండాగార
మందు దాఖలు చేసి క్రొత్తవి మళ్ళీ భాండాగారం నుంచి
పుచ్చుకో వలసినది. పర్వంయాత్రలకు రాజుగారి వద్దకు
శాంతేం రాజప్రసాదంలో కవాడాం ఇవా వెంకా పాంచుకోల
వెంట వెళ్ళి రాజకటకం అనగా రాజుగారు వున్న స్థాన
మందు అప్పగించవల్సినది. అపరాజితాష్టమికి వుత్స
వానకు కావల్సిన సామగ్రి వెంటాయి పరగణా చౌర
బాయి గ్రామం నుంచి వస్తుంది గనుక అక్కడ నుంచి
సామాన్లు తేవరావడానికి స్వామి సన్నిధి నుంచి ఆజ్ఞ
మాలిక తీసుకొని వెళ్ళి ఆ గ్రామం కార్యాల వశంగా
యివ్వ వలసినది.

ధాన్యఘరలో కుట్టాయిత్తో శేవకుల ప్రయోజనం:-

ధాన్యఘరకుట్టాయిత్తో అనే శేవకుడు తనమాల
పుత్తు దంచడానికి...... స్నాన వితితో ధాన్యం పిల్పించి పుచ్చుకోవల్సి
నది. [Page 41] మిక్కిలి యోగ్యమయిన వారియా దావళో అనే బియ్యం
యిరువై యేడు నవుల ధాన్యానకు పది నవ్రుతుల బియ్యం చొ॥న కుట్టా
యిత్తో శేవకో యిచ్చేనిబంధన భాగడా బావళో అనగా రెండవ
తరం బియ్యం యిరువయి అయిదు నవ్రుతుల ధాన్యానకు పదినవ్రు
తుల బియ్యం యీ చొప్పున నిర్ణయం వర్కు అయినా దేవాలయంలో
నుంచి ఛత్యాలు। పళ్ళు! యివ్వవలసిన మూడోతరం బియ్యం యిరువై
నాలుగు నవ్రుతుల ధాన్యానకు పదినవ్రుతుల బియ్యం యీ చొ॥న నిబం
ధనల ప్రకారం ధాన్యఘర శేవకో కుట్టాయిత్తో శేవకోల తనవశంగా
ధాన్యం కొట్టం పోశినది. సదరు నిర్ణయం చొ॥న లెఖ్ఖ ప్రకారం బియ్యం
అప్పగించవలశినది. మకర జాతరకు నాలుబాల నిమిత్తం మొదటి
తరం బియ్యం కొట్టాయిత్తో శేవకో దంచితెచ్చి శింహద్వారం వద్ద
నుంచి బంగారపు బిందెలలోను వెండి బిందెలలోను ఆ బియ్యం పోశి
ధాన్యం ఘరలో వుంచవలశినది.

ధాన్యఘర జాగ్రియాపాయరో అనే శేవకుని ప్రయోజనం:-

యితను ధాన్యపు కొఠి వద్ద కనిపెట్టుకువుండి ధాన్యం వచ్చిన
జమ అయిన ఖర్చున్ను మరిన్ని చౌకీమొదలైనవి యేమి జర్గినప్పు
డుకి పరీక్షాతో బకీల్ చెయ్యావలసినది.

ధాన్యఘరకరణో చేశే ప్రయోజనం:-

గ్రామాదుల నుంచి వచ్చిన ధాన్యాలలో ధూళి యెగర
గొట్టించి చక్రచిహ్న నవ్రుతులతో ధాన్యం కొలిపించి కొఠీలో దాఖలు
చెయ్యించవలసినది. కుట్టాయిత్తో శేవకో వశానా దంచి పోశి ధాన్యం

దగ్గర వుండి కొల్పించి లెఖ్ఖ చూసుకొని బియ్యం వసూలు చూచుకోవల్సినది. దేవాలయంలోకి కావల్సిన బియ్యం కొల్పించి లెఖ్ఖ చూసుకొంటూ యుండవల్సినది. [Page 48].

బిహార గొల్ల బిశోయా అనగా గో సంరక్షణ మీద పశువుల కాపులలోకి పెద్ద. యితని ప్రయోజనం:-

యితను గొడువాళ్ళ వశాన ఆవులను లెఖ్ఖబెట్టి నిత్యం మేపడానకు వదులుతూ యుండవలసినది. ఆ గొడువాళ్ళు పాలు పితికి యిచ్చినది యీ బిసాయి స్వామివారి దుగ్ధ ఖోరాలో యివ్వవలసినది. చప్పోశి కుద్దో దంటపాటు అనే తాలూకా రాయుడి గాలమ్ములోను ఆవులను వుంచవలసినది. అందులో యీనిన ఆవుల గూర్చి పశువుల కాపు కబురు చెయ్యగానే యీ బిసాయి ఆవులను తీసుకొని వచ్చి శ్రీ జగన్నాథం లోనే వుండి రోజున్నూ పాలు పితుకుతూ వుండవల్సినది. పాలు పోట్టపోయిన తరువాత ఆ ఆవులను మళ్ళీ సదరు రాయుడి గాలమంలో వుంచుతూ వుండవల్సినది. గొడువాళ్ళు పాలల్లో నీళ్ళు కలిపినా, యెక్కడనయినా అమ్ముకొన్నా వాళ్ళను పట్టి దండన చెయ్యవలశినది. వీళ్ళ జీతాలకు స్వామివారి మొఖాసా గలమాలలో నుంచి నీళ్ళకు నిర్ణయమైన భంగారం పుచ్చుకోవల్సినది. రాయుడి గాలమంలో వుంచిన పశువులకు ఆరునెలలకు ఒకసారి తనిఖీ చెయ్యవలసినది.

పాణిబుహా శేవకుడు:-

సమస్తమయిన శేవకులు గుళ్ళకి వచ్చిన తరువాత వారు కాళ్ళు కడుక్కోగలందులకు ఒకరాతి కుండలొ నీళ్ళు పోసి వుంచవలసినది. వంటశాలల్లోకి వెళ్ళే శేవకులకు కాళ్ళు కడుక్కోడానికి ఆ శాలల వద్దకుండలో నీళ్ళు పొయ్యవలశినది.

గుహాటం కొల బిసోయీ అనేవాడు:-

పోకచెక్కలు అమ్మేదుకాణం వేశినాడు. వీడు పన్ను.... రోజున్నూ స్వామివారి మూడు ధూపావసరములకున్ను కావలసిన పోకచెక్కలు యివ్వంగలవాడు. జాతర పర్వములకున్ను పోకచక్కలు కావల్సినన్ని యివ్వవల్సినది. నిత్యం యేమి, జాతరలలో నేమి యెప్పుడున్ను పడియా వడకుండా పోకలు యిస్తూ వుండవలసినది.

- భట్టా శేవకొల అనే శేవకుని నిర్ణయం:-

యితను స్వామివారి మహిమ, గీతలు, సంగీతాలు నిత్యం పాడవలసినది. యితను తలను పాగా పెట్టుకొని గుళ్ళకి వెళ్ళవల్సినది. [Page 49].

ఆత్రేయగోత్రుడయిన రథ బాలపుర్మకోలో అనే శేవకుని ప్రయోజనం:-

యితడున్ను పురుషోత్తమక్షేత్రమందు యెవరైనా కట్టించే దేవాలయాల్ను మంటపాలు, మొదలైనవి యితను ప్రతిష్ఠ చెయ్యవలశినది. ద్వాదశ జాతరలకున్ను యితను ఆచార్యులు కావలసినది.

బాన్నరా మహాజనో అనే శేవకుడు చేశే ప్రయోజనం:-

స్వామివారికి యెవరైనా యిచ్చిన రత్నాలు నానావిధము యినవి నాణెం కట్టి పరీక్ష చేశి తూచవల్సినది. వెండి బంగారం గట్టిపెట్టి వన్నె చూచి తూచవలసినది. కర్పూరం కస్తూరి తూచవల్సినది.

శివ్రుటి మహారణో అనే శేవకుని ప్రయోజనం:-

యితను స్వామివారి వస్త్రాలు, జమాలు, అంగీలు, మొదలైనవి కుట్టవలసినది. శ్రీ జగన్నాథస్వామివారి వస్త్రాలకు శంఖ చక్ర చిహ్నాలు కుట్టవల్సినది. శ్రీ బలరామస్వామి వారి వస్త్రాలకు (శంఖ చక్ర) చిహ్నాలు కుట్టవలసినది. శ్రీ సుభద్రాదేవి వస్త్రాలకు పద్మ చిహ్నా వేసి కుట్టవల్సింది. సుదర్శనమూర్తి యొక్క వస్త్రాలకు గదా చిహ్నాలు వేశి కుట్టవల్సినది. మరిన్ని జాతరలలో కుట్ట

మాలవుసల

వేసి

వలశిన వస్త్రాలు అన్నీ కుట్టవల్సినది.

ఘుంటావా అనే శేవకుని ప్రయోజనం:-

యితను సమస్త ధూపావసరముల యందున్ను జాతరలయందున్ను భాండారం నుంచి ఘుంట తెచ్చి వాయించ్చి తదనంతరం మళ్ళీ భాండారంమందు దాఖలుచెయ్యవలసినది.

ఉపాంగ్ అనే శేవకుని ప్రయోజనం:-

యితను త్రిధూపాల అవకాశముల యందున్ను బడా శృంగార కాలమందున్ను మరిన్ని జాతరలయందున్ను నాట్యకాలమందున్ను ఝంఝుత్ అనే వాయిద్యం వాయించవలసినది.

బాయిశింగార్ అనే శేవకుని ప్రయోజనం:-

యితను త్రికాల ధూపాలయందున్ను, బడా శృంగారంవేళనున్ను జాతర యందున్ను మరిన్నీ నాట్యకాలాల యందున్ను బాంయిశి అనే ముక్కుతో వూదే [Page 50] పిల్లంగోవిరు వూదవలశినది.

ఘీఘియొహిరాసా అనే శేవకుని ప్రయోజనం:-

యితను నిత్యం వంటల సామగ్రి వుండే సరఘురా అనే వుగాణంలో నుంచి నెయ్యి తెచ్చి తమలపాకులు మిరియాలువేశి ఆ నెయ్యి తెప్పకాచి స్వామివారి అన్నాలలో వేశి పంక్తిలో వడ్డించవలశినది.

దేవళదండాశి అనే శేవకుని ప్రయోజనం:-

యితను రాత్రిపగలు దేవాలయం కనిపెట్టుకొని యుండవలసినది. దేవాలయంలో అల్లరి చిల్లర మనుష్యులు క్షుద్రులు యెవరు వున్నప్పటికి గుళ్ళోనుంచి బైట తోలివెయ్య వలసినది. పరీక్షా గుడిలోపలికి వెళ్ళేటప్పుడు సంమ్మర్దం కాకుండా పరీక్షా వచ్చే దార్లో అడ్డవుండకుండా మనుష్యులను బార్లా చెయ్యవలసినది. దేవాలయంలో యాత్రాపరుల వస్తువులు దొంగలు

దోచుకొంటే అదితెప్ప విచారించి వాళ్ళకు ఆ వస్తువులు యిప్పించవలసినది. ఆ భాళఆ వస్తువులు తెప్పించి యిప్పించలేని పక్షమందు సదరు వస్తువులు పోగొట్టుకొన్న యాత్రాపరులకు యీదేవళం దండాశి తన చేతి సొంమ్ము కొద్దో గొప్పో యిచ్చి వాళ్ళను మధురోక్తుల వల్లనున్ను సమాధానం పర్చవల్సినది.

ద్వారదళాయి అనే శేవకుని ప్రయోజనం:-

యితను సింహద్వారం। దక్షిణద్వారం। పశ్చిమద్వారం। ఉత్తరద్వారం। యీ నాలుగు ద్వారాల వద్ద కనిపెట్టుకొనివుండవల్సినది. పరీక్షా స్వామికార్యంగా యెక్కడికి వెళ్ళినా వెంట వుండవలశినది. దేవాలయంలోకి తురుష్కులు మొదలైన నీచ జాతులను వదలరాదు. సూర్యవంశీకుడైన శ్రీ కపిలేశ్వరదేవు మహరాజులుంగారి ప్రభుత్వంలో పశ్చిమ ద్వారం మూశినారు గనక అది మొదలు పశ్చిమద్వారం మూశివేశినారు గనక పశ్చిమద్వారం కనిపెట్టివుండ అక్కరలేదు. [Page 51] దేవాలయంలో చోరీ జరిగినా అది పరీక్షాతో బకీరు చెయ్యవలశినది.

అష్టశంభు, అష్టచండీ, వీర శేవకుల నిబంధన:-

అష్టశంభు, అష్టచండీ యీ మూర్తులకు పూజచెయ్యవలశిన శూద్రశేవకుడు యీమూర్తులకు స్నానంచేయించి గంధ పుష్పాలు అలంకరించవల్సినది. బ్రాంహ్మణశేవకుడు పూజ భోగాదులు చేయించవలసినది. రాజుగారు జగన్నాథంలో వుండి శట్టాయన, నిత్యం యీ అష్టశంభు అష్టచండీల ప్రసాదం రాజుగారికి యిస్తూవుండవలశినది. శివరాత్రి దినమందు అష్టశంభు, అష్టచండీలకు నైవేద్యం అయిన ప్రసాదం రాజుగారు దూరమున్నప్పటికిన్నీ రాజుగారు వున్నచోటికి వెళ్ళి రాజసముఖమందు అప్పగించవలసినది. ఆ శేవ

జ్యేష్ఠమాసం మహాష్టమీ దినమందు అష్టచండీలకు నైవేద్యం అయిన ప్రసాదం రాజువున్న తావునకు తీసుకొనివెళ్ళి అప్పగించవలశినది. పరీక్షాకు నిత్యం ప్రసాదం యిస్తూ వుండవలసినది.

తీర్థమట్టియా అనే శేవకుని ప్రయోజనం:-

మార్కండేయ తీర్థ కోనేటిలోనున్ను, ఇంద్రద్యుమ్న తీర్థ కోనేటిలోనున్ను, శ్వేతగంగా తీర్థం కోనేటిలోనున్ను యాటామన్ను తేస్తూ వుండవలశినది.

క్షేత్ర బాజ్గియామరుల అనే శేవకుని నిర్ణయం:-

యితను క్షేత్రం కనిపెట్టి వుండవలసినది. మరిన్ని అగ్రహారాలు, వీధులు అంతటా రాత్రులు పగళ్ళు కనిపెట్టి వుండవలశినది. యెవందయినా గాలమంలో సొమ్ము పోతే వారి చేత ప్రమాణం పూర్వకంగా ఆ సొమ్ము తెల్సుకొని తస్కరించిన చోరులను శిక్షచేశి సొమ్ము తెప్పించి ద్రవ్య స్వాములకు యిప్పించవలసినది. చోరులు దొరకలేని పక్షమందు సదరహి సొమ్ము క్రయం ద్రవ్య స్వాములకు క్షేత్రబాజ్గియామరులు అనే శేవకుడు తనచేతి సొమ్ము యివ్వవలశినది. చోరులు దొరికిన పక్షమందు వారిని దండించవలశినది. పరికరణో అనే వాడు పరీక్షా వద్దను హజరుగా కనిపెట్టి వుండి అతను పురమాయించిన పనులను చేస్తూ వుండవలశినది. [Page 52]

వాద్యకారు అనే శేవకుని నిర్ణయం:-

యిద్దరు లాలు కాళ్ళు కొరా వాయిద్యం అనే పేరుగల వాయిద్యుడు వకడున్ను, తిప్పటి వాయిద్యాలు యిద్దరున్ను, మద్దెల వాయించే వాడున్ను, విజయఘోష వాయిద్యం వాయించే వాడు వకడున్ను, పిర వాయిద్యం అనేది వాయించే వాడు వకడున్ను, తాళం వాయించే వాద్దికుడు వకడున్ను, బూరి వాయించే వాడు వకడున్ను, కళా వాయిద్దులు యిద్దరున్ను, పేరశి పన్నెండు విధములయిన వాయిద్యములు ప్రతకాలమున్ను, అవకాశముల యందున్ను, త్రిధూపముల యందున్ను, పుష్పాంజలి యందున్ను, బడా శృంగారం యందున్ను, మరిన్ని అన్ని పర్వముల వుత్సవకాలముల యందున్ను, శంఖుద్వారముల యందు వాయిస్తారు. రథయాత్ర వుత్సవముల యందు స్వామితో కూడా వాయిద్యములు వాయిస్తూ పోతారు.

గ్వారియా ప్రధాని శేవకుని నిర్ణయం:-

పరీక్షా అనే అధికారి పందిరిలో వుండేటప్పుడు సదరహి సేవకుడు హాజరయి వుంటాడు. బలమ్మారా శేవకులను పిల్వవలశి వుంటే పై గ్వారియా ప్రధాని అనే వాడు పిల్చుకొని వస్తాడు. యెవరయినా శేవకులలో అన్యాయం చేశినా, నేరు చేశినా, సదరహి ప్రధాని దండన చేస్తాడు. యెవరైనా శేవకులలో ఫిర్యాదు చేస్తే ఆ ప్రధాని అనేవాడు యిద్దరిని

నృసింహా (శింహద్వార)మండపంకు హజరు చేయిస్తాడు. అక్కడ పెద్ద మనుష్యులు సన్న్యాసులు, బ్రాంహ్మణులు జపం చేసుకొంటూ వుంటారు. సదరహి యిద్దరి వాజ్యములు మప్పులో వుండే వారు విచారించి యేమి తీర్పు తేస్తారో అది సదరహి ప్రధాని అనే శేవకుడు పరీక్షా అనే అధికారికి తెలియజేస్తాడు. అందు మీద వారి యొక్క వ్యాజ్యములకు తగ్గట్టు యేమి విధించినా పయిన చెప్పిన ప్రధాని అనే శేవకుడు చెయ్యవలసినది. బ్రాంహణుల కంగాళ్ళకున్న ప్రసాదాలు ధర్మానికి యిచ్చే యెడలను గ్వారియా ప్రధాని అనేవాడు అందరికిని పంచవలశినది. యెవ్వరైనా శేవకులలో చచ్చిపోయినా [Page 53] వారికి యెవరు లేకపోయినా గ్వారియా ప్రధాని అనేవాడు పరీక్షా అనేవాడికి చెప్పి వారి యొక్క యింట్లో ఆస్తి మరి యొక శేవకునకు అమ్మించి ఆ రూపాయలు పరీక్షా అనేవాడికి యిస్తాడు. అతను స్వామివారి ఖజానాలో దాఖలు చేస్తాడు. అక్కడ వుండే రాజుకు యేమయినా వుపద్రవం వచ్చినా

లేక మరి యెుకరికి బ్రాహ్మణులు జపహోమాదులు చెయ్యవలశి వుంటే గావరియా అనే శేవకుడు బ్రాహ్మణులను గ్రామములనుంచి పిల్చుకొని వచ్చి రాజుగారి అనుమతి బా॥న చేయించవల్సినది. మహాజపాలకు కావలసిన సామగ్రి రాజుగారి లెఖ్క క్రిందను పరీక్షా అనే వాడు దగ్గర పుచ్చుకొవలసినది. హోమం సంపూర్తి అయిన తరువాత బ్రాహ్మణుల యొక్క ఆశీర్వచన అక్షంతలు శిఖా ముద్రలతో పుల్లబడు అనే శేవకుని చేతికి యిచ్చి రాజుగారు యొక్కడ వున్నప్పటికిన్నీ రవానా చెయ్యవలసినది. స్వామివారి వుత్సవదినములలో మధువంగ్లా అనే చిన్న వాండ్లను పిల్చుకొని వచ్చి అది యావలసినది. రథయాత్రకున్ను జ్యేష్టాభిషేక యాత్రలకున్ను స్వామివారి సళ్ళనించి రథము పర్యంతరమున్ను పదచరణాంగా తీసుకొని రావడమునకు దయితాపతి అనే శేవకులను పిల్చుకొని రావల్సినది.

సాహారా శేవకుల నిర్ణయం:-

దేవాలయంలో చతుర్దిక్కులలమున్ను, జగన్మోహన ద్వారంవద్దనున్ను, శ్రీ జగన్నాథస్వామివారి గుళ్ళవున్న యితరమైన దేవాలయములలోనున్ను నిత్యం వేపూడ్చుతూ యుండవలసినది.

చుహాణా అనే శేవకుని ప్రయోజనం:-

స్వామివారి నగారామోసే గుర్రం మీదనున్ను మరిన్ని స్వామివారి సమస్త గుడిలలకు నఫరు దాఖిల్ చెయ్యవలశినది. పరీక్షా యివర్ని అయినా కొట్టడమునకు శెలవు యిస్తే ఆ బా॥న కొట్టడమునకు పరీక్షా హుజూర్న హాజరు కనిపెట్టుకుండవలశినది.

దివ్వటియా అనే శేవకుని ప్రయోజనం:-

వుత్సవ విగ్రహలు రాత్రి బయలువెళ్ళవప్పుడు రెండు శాఖలుగా వున్న దివిటీ పట్టుకొని స్వామివారితో కూడా బయలువెళ్ళవలసినది. దివిటీకి కావలసిన గుడ్డలు భాండారంనుంచి పుచ్చుకొవలసినది [Page 54]

దాయాణామాళి అనే శేవకుని ప్రయోజనం:-

యితను దవ్వనం తోటవేశి యుపోచితమయిన ఛాపాదంతో దవ్వనంచెట్లను పోషించవలసినది. మరిన్ని యీ తోటలోవున్న సుగంధ పుష్పాలు చెట్లున్నూ వేయ్యవలసినది. నిత్యం దవ్వనం కోశి స్వామివారి శ్రీ ధూపాలయందున్ను అందియిస్తూవుండవలసినది. స్వామివారికి దవ్వనం దండలు, పుష్పాల దండలు, రాజుగార్కు పంపించడమునకు భాండారంనుంచి పట్టుదారం పుచ్చుకొని దండలు గుత్తులుకట్టి స్వామివారికి యివ్వవలసినది. రాజుగారు స్వామివారు దర్శనానకు వచ్చినప్పుడు రాజుగారు స్వామివారికి పుష్పాంజలి సమర్పించడమునకు తెల్లవారకనే పుష్పాలు సువాసనగలవి దండలు గుత్తులు కట్టి సదరు దాయాణామాళ్ అనే శేవకుడు హాజరుచేశి రాజుగారికి యివ్వవలసినది.

రత్నాకామ్మొ బిందరాని అనే శేవకుని ప్రయోజనం:-

స్వామివారికి రత్న అలంకారములు చెయ్యవలసినది. యిందుకుగాను రత్నములున్ను, కావల్సిన బంగారమున్ను, భాండారంనుంచి పరీక్షా రుజ్వున తూకం లెఖ్క ప్రకారం పుచ్చుకొని, అలంకారములు చేశి తదనంతరం పరీక్షాకు ఈ..... తూనికలెఖ్క వన్నెల ప్రకారం అప్పగించి చేశి భాండారంలో దాఖలు చెయ్యవలసినది యీ అలంకారములలో। రత్నాలలోనేమి। భంగారంలోనేమి। తపావతు వస్తే అందుకు యీరత్నబిందాని పూచీ పడి తపావతు

అయిన సొమ్ము దాఖలు చెయ్యవలసినది.

మాతర కొమ్ము బండారి అనే శేవకుని ప్రయోజనం:—

బంగారం వెండి మొన్ని సొమ్ములు చెయ్యడమునకు భాండారం నుంచి వరహాలు, రూపాయలు తీసుకొని తూచుకొని ఆభరణాలు మొదలైనవి చేసి తిరిగి తూచి భండారంకు దాఖలు చెయ్యవలసినది. అందుకు కావల్సినది మూరు..... బాకీలు మొదలైన సామాను భాండారం నుంచి పుచ్చుకొనవలసినది. అందులో ఏమయినా నుస్నాతీము వచ్చినా వాడు జవాబు చెయ్యవల్సినది. [Page 55].

బాడోయి శేవకుని ప్రయోజనం:—

అధిక ఆషాఢమాసం వచ్చినప్పుడు నూతన దారువులు చెయ్యడమునకు ఉత్తమ బ్రాహ్మణులను తీసుకు అరణ్యమునకు పురాతన వేప దారువును వెతికే నిమిత్తము పోయి వృక్షాని కనుక్కొని కొట్టి బండీ మీద పెట్టి వస్త్రము కప్పి కర్మకుట్టి అనే దారువులు చేసే గృహమునకు తీసుకొని పోయి దైత, పతి అనే యిద్దరి శేవకులను పిలుచుకొనేది. దారువు మూర్తులను ముగ్గురిని చేసిన తరువాత దైతా, పతి అనే శేవకులను రంగు మొదలైనవి వేసేటప్పుడు రథ ఉత్సవం లోపు దినములు వున్నది అనగా బడాయి శేవకుడు బయలకు రావలసినది. మరిన్ని రథము తయారు చెయ్యవలసినది. ముగ్గురు బడాయి శేవకులు మూడు రథములు చెయ్యడమునకు మొదట వస్త్ర బహుమానములు పుచ్చుకొని యథా విధిగా రథములు చెయ్య వలసినది. సూత్రం వేసి పొడుగు నిడివి మొదలైనవి కొలవవలసినది.

గుళ్లి మండపములు యిల్లు మొదలైనవి అన్ని సదరహి బడాయిలు కట్టవలసినది. వంట చెయ్యడమునకు నారికేళపు చిప్పల లోను తెడ్లు చేసి ప్రతిదినం యివ్వవలసినది.

ఇది గాక స్వామి వారి చందన ఉత్సవమునకు గడ్డి యిళ్లు మొదలైనవి కట్టవలసినది. రథం కాంత్రకున్ను, జ్యేష్ఠాభిషేకాలకున్ను యీ రెండు ఉత్సవములకు స్వామి పంపితే యెక్కడమునకు తొయ్య లోను మెట్లు కట్టవలసినది. చందన యాత్రకు స్వామి వారు కూర్చుండే మండపమునకు పడవ మీద సింహాసనము మండపమును కట్టవలసినది. రథ ఉత్సవములోను మూడు రథముల యందున్ను ముగ్గురు మండి వస్త్రముల లోను స్వామి వారికి వింజామరలు వేస్తున్నా రథము యిరుసు మొదలైనవి బాగు చేస్తూ యుండవలసినది.

రంపగాళ్లు అనే శేవకుల ప్రయోజనం నిర్ణయం:—

రథాయాత్ర మొదలయిన ఉత్సవములకు బల్ల పెట్టె మొదలయిన వాటికిన్ని బల్లలు (P-56) మొదలైనవి చేయవలసినది.

వీణా యంత్రకారుల ప్రయోజనం:—

ప్రాతఃకాలమందు దంతధావన మొదలయిన సేవలయందు వీణానాదం చెయ్యవలసినది. యిది గాక మధ్యాహ్న సాయంకాలముల యందును, బడాశృంగార ధూపం యందున్ను వీణా శాస్త్రం ప్రకారంగా విధ విధముగా వాయించవలసినది.

చెండు తాను కత్తిరించే శేవకుని నిర్ణయం:—

బలరామ స్వామికి ఊర్ధ్వ పుండ్రమున్ను, జగన్నాథ

స్వామికి తిరుమంజన తిరుచూర్ణము బాల్టానం, సుభద్రకు పద్మము వత బాల్టి ఔండు లోను చేసి ఆ ముగ్గురు మూర్తుల భాల్టుల మీదను బంగారం, రత్నాలు మొదలైనవి భాండారం నుంచి తెచ్చి స్థాపించి పూజలు చెయ్యవలసినది. రథయాత్ర దినములందు స్వామి వారికి సదరహో వ్రాసిన ప్రకారంగా ముగ్గురు మూర్తులకు బాల్టున్ను ఔండు లోను చేసిన పూలు మొదలైనవి చేసి ఛత్ర చామరములు మొదలైనవి వాయిద్యములతోను స్వామి వారికి తెచ్చి ఇయ్యవలసినది.

రేవా అనే సేవకుడి ప్రయోజనం:-

స్వామి వారికి ప్రాతఃకాల మధ్యాహ్న సాయంకాలము బడా శృంగారం, పుష్పాంజలి మొదలయిన వుత్సవములకు రేవా అనే సుతారి శాస్త్ర ప్రకారము వాయించి వలసినది. సమస్తమయిన వుత్సవాదుల యందు వాయించ వలసినది.

క్షేత్ర గాయని అనే వేశ్య నిర్ణయం:-

స్వామి వారికి ప్రాతఃకాల మధ్యాహ్నకాల బడే శింగారం పుష్పాంజలి మొదలయిన వుత్సవాలు చేసే కాలమందు యథా శాస్త్ర ప్రకారము స్వర భంగి, లయ భంగి కాకుండా గానం చెయ్యవలసినది.

అరవయి నల్గురి వేశ్యల ప్రయోజనం:-

వాయిద్యాలు వాయించే వాళ్ళు ఇరవై వాళ్ళ ప్రయోజనం:-

ఆడేవాళ్ళ యొక్క సాంప్రదాయం పదిమంది. పాడేవాళ్ళ యొక్క సాంప్రదాయం (P. 57) త్రి ధూపాల కాల

ముల యందున్ను బడా శృంగార కాలముల యందున్ను, మరిన్ని ఇంతర జాతరల యందున్ను జగమోహన అనే గృహమందు వినోదం చెయ్యవలసినది. నల్గురు తాళం వాయించే వాళ్ళ యొక్క సాంప్రదాయాల ఆరుగురు తాళం వాయించే వాళ్ళ సాంప్రదాయకుల చతుష్కళా వాసుదరు వాజా దగ్గర గానం చెయ్యవలసినది. ప్రాతఃకాల। మధ్యాహ్న కాల। బడే శృంగార కాల। పుష్పాంజలి కాల। ఈ కాలాల యందు గానం చెయ్య వలసినది. చందనం యాత్రల యందును సదరహో ప్రకారం గానం చెయ్యవలసినది. శాస్త్ర ప్రకారంగా, స్వరం భంగం, లయ భంగం, లేకుండా గానం చెయ్య వలసినది.

తాంబూరం జంత్ర వాయిద్యం చేసే వాళ్ళ యొక్క నిర్ణయం:-

పదిమంది తాంబూరా వాయించే వాళ్ళు. పద్నాలుగురు జంత్ర వాయిద్యం చేసే వాళ్ళు ప్రాతఃకాల। మధ్యాహ్న కాల। బడే శృంగార కాల। పుష్పాంజలి కాల। ఈ కాలాల యందు జగమోహన దరువాజా యందు వాయిద్యం వాయించవలసినది.

వింజామర వీచే వాళ్ళున్ను చోపుదార్లు చేసే నిర్ణయం:-

యెనిమిది మంది వింజామరలు వీచే వాండ్లు, ఇద్దరు చోపుదార్లు వెండి బంగారం చోపు దారి కర్రలు గల వాళ్ళు త్రి ధూపాల యందున్ను, వింజామరలు వెయ్యవ

మున్ను బెత్తాలు తీసుకొని ముందర నిల్వడమున్ను యాత్రా కాలమందు స్వామి వారికి వింజామరలు వేయ్యడం ముందర చూపుదార్లు పోవల్సినది.

చిన్న నాయకుడు అనే సేవకుని ప్రయోజనం:-

ఏ యే కాలముల యందు ఏవరు ఏవరు హాజరు ఉండవలసినదో వాళ్ళను పిల్చుకొని వచ్చి నిల్పుండవలసినది. మరిన్ని హాజరు అయిన మనుష్యులను గైరు హాజరు మనుష్యులను మందిర పరీక్ష అనే అధికారికి తెలియజేయవల్సినది. సమస్తమయిన వాయిద్యాలు వాయించే వాళ్ళనున్ను వేశ్యలనున్ను కొందరిని రాజమందిరమునకు తీసుకొని పోవల్సినది (P. 58)

క్షేత్ర వైద్యుని యొక్క ప్రయోజనం:-

క్షేత్రమందు స్వామి వారి సేవకులకు ఏమొల్లా బ్రాహ్మణులకున్ను, సన్యాసులకున్ను, బీదవాండ్లకున్ను, శరీర సంకటములు ఉండి ఉంటే వాళ్ళకు, చెయ్యి చూసి ఔషధం ఇవ్వవలసినది. బీదవాళ్ళకు పథ్యం మొదలైనవాటికి పరీక్ష అనే అధికారి ఇవ్వవలసినది.

శస్త్ర వైద్యుని యొక్క ప్రయోజనం:-

అనే బిరుదున్ను నీకు అనుగ్రహం చేసి యిచ్చినారు. నీవు మహోత్సవ ప్రయోజనం అనగా మా పాద పద్మాల సేవ యందు జాగ్రత్త కల్గివుండేది. మరిన్ని నీవు స్వామివారి దర్శనము చెంచ్యుతమును గురించి దేవాలయంలో అధికారి అయిన బాలింవారల సింగుకు మేము తాఖీదు చేసినాము. నేమనాభీష్టం చొప్పున స్వామివారికి సమర్పణాలు చేసి దర్శనం చేయవల్సినది. యీ బాబున సదరహీ ఆరుగడా రాజా హేరటు శ్రీ వీరకేసరి దేవ్ మహారాజులు గారి శ్రీ హస్తదస్తూర్ తో వుత్తరం వున్నది. మరిన్ని ౧౪ అంకమకరం ౭ దిన మందు ఆరుగడా పరిచ్ఛందన జగద్దేవ్‌కు ఆజ్ఞాపించిన మాతలబు నీవు యీ మహోత్సవ కార్యంలో జాగ్రత్తగా ప్రవర్తిస్తూ వున్నావు గదా. ఇది కేప్పే మాయిలారు ఖానాన్ని బాణాపూరం పంపించడం మయినది. యాతనుంచి కూడా నీవు వుండి అతనికి సహాయం పడి మేము పంపించిన కార్యం చెయ్యవలసినది. నేయందు అనుగ్రహం చేసి శ్రీ జగన్నాథ స్వామివారి దేవాలయంలో పరీక్షా వ్యాఖ్యానం యిప్పించడ మయినది.

నీవు నిత్యం స్వామి కార్యములు సావధానంగా యదార్థ విధిగా జర్గిస్తూ వుండేది. కడమ సంగతులు యీ వుత్తరం పట్టుకు వచ్చిన వాడి ముఖ వచనం వల్ల నీకు తెలియబడుతుంది. యీ బాబు శ్రీ హస్త లిఖిత మయిన వుత్తరం వున్నది. మరిన్ని ౨ శ్రీ సమక్షం నుంచి ఆరుగడా పరిచ్ఛందన మహా పాత్రునికి వ్రాయించిన వుత్తరం. నీవు మా సముఖానకు విధేయత పూర్వకంగా వ్రాసుకొన్న

వుత్తరమున్ను రఘునాథ సామంతరాయ సదాశివ పురోహితుల యీ యిద్దరు మనవి చేసిన సంగతులున్ను విశదమయినది. తెమనగ విూద నగారా బజాయించుకొను దానంకు సెలవు అడిగినావు గనుక ఆ బాబున నీకు సెలవు యిప్పించడ మయినది. నీవు తెమనగ విూద నగారా వేయించుకొని మా సముఖానకు వచ్చి దర్శనం చేసేది. కడమ సంగతులు భేట్టి మహా పాత్రుని ముఖ వచనం వల్ల గ్రహించేది. యీ బాబున శ్రీ హస్త లిఖితం వుత్తరం వున్నది. మరిన్ని జగదేవు మహా పాత్రుడి గారికి సమక్షం నుంచి వ్రాయించిన వుత్తరం. మేము నీయందు అనుగ్రహం చేసి తెమనగ విూద అంబారీని, లాటి పిటు విూద నగారా గుర్రముల లోడు యీ బహుమానాలు శ్రీ పురుషోత్తమ క్షేత్రంలో పొత్తె వీధిలో నూరు గడుల నివేశనం లోటుల సహితం నూరు బట్టేల భూమి శ్రీ పెద్ద దేవాలయంలో పరీక్షా వ్యాఖ్యానం కింద నాన్ను యివ్వడ మయినది. ఖాతోనాసు మొలాఖ్ బానా అనే ఖిందా కూడా బహుమానంగా యివ్వడ మయినది. యీ బాబున సమక్షం నుంచి వుత్తరం శ్రీ హస్త లిఖితంగా వున్నది (P. 89)

శ్రీ ముకుంద దేవ్ మహారాజులు గారి 2 అంక కర్కాటకం దినం ౪ రోజున ఆరుగడా జగదేవు గారి కుటుంబం స్వామి దర్శనార్థమై వచ్చినారు. వీరు దేవాలయం దక్షిణ ద్వారం వద్ద పల్లకీలు దిగి గుళ్ళోకి వెళ్ళినారు. వటవృక్షం కాడ నుంచి గోపీనాథ స్వామి పర్యంతం గుళ్ళో వున్న అందర్ని నిర్మానుష్యంగా గండి [illegible]

తొలంవేశి అప్పుడు వీరు రాజుగారు స్వామి సన్నిధికి వెళ్లి
స్వామి వారి సేవకులు సహా ఒకర్రును గుళ్లో వుండకుండా తొలంవేశినారు.
దర్శనం చేశినారు. వీరు స్వామి వారి భండారంలో దక్షిణ
సమర్పించి నా మంత్ర పుచ్చుకొన్నారు. యిందుకు శ్రీ
ముకుంద దేవు మహారాజులంగారి సముఖం నుంచి
వుత్తరం పత్రికు కంన్ని కరణాలకున్ను వ్రాయించినారు.
ఆవైనం "యిరా అరుగడా, జగద్దేవు వారు సకుటుంబంగా
స్వామి దర్శనానకు వెళ్లినారు. వీరంతా జనంలు ఏమన-
వండ్రను భండారం నుంచి యేని మిచి హల్పువస్త్రాలు
అందిప్పుచ్చుకోగలరు. వీరి దివానులు అంయిదు ఖండువాలు
అంది పుచ్చుకోగల వారు. యీ చొ॥న సముఖం నుంచి
వుత్తరం వున్నది.

శ్రీ దివ్యసింగు దేవు మహారాజులుంగారి యేటెల్
అంకలో ఖాండియాపడా రాజా అయిన మర్దరాజు
(భ్రమరవర) (ఖిమర వారిరో) స్వామి దర్శనానకు వచ్చినారు. యిందుకు
సముఖం నుంచి వుత్తరం వున్నది. వృశ్చికం ద౧౬ నమందు శ్రీ
పురుషోత్తమదేవాలయంలోను పరీక్షాకున్న సమస్తమయిన కార్జమొదల్యైన
వ్యవహారీకులకు వ్రాయించిన వుత్తరం/ ఖాండియాపడా మర్దరాజా
(భ్ర) (భ్రి)మరవరాళి స్వకుటుంబంగా స్వామి దర్శనానకు వచ్చినారు. గుళ్ళ
అందరిని తొలివేశి వీర్ని దర్శనం చెయ్యనిచ్చేది. పూర్వం నుంచి
వున్న మర్యాదల చొ॥న యేటి అంకను శ్రీ హస్త లిఖితంతో
వ్రాశిన వుత్తరం వున్నది. వీరు దక్షిణ ద్వారంవద్ద పల్లకీలు దిగి
గుడిలోపల యెవ్వరున్ను వుండకుండా గుడి రెండో పక్కలను
తొలంవేశి వీరు లోపలకి వెళ్ళి జయవిజయ ద్వారం తల్పులు
మూయించి స్వామి సింహాసనం దిగువనుండి దర్శనంచేశినారు.

శ్రీ పద్మనాభదేవు మహారాజులుంగారి అయిదో
అంకలో అవంతి దేశపు రాజు అయిన వీరవర స్వామి దర్శనాన
కు వెళ్ళినాడు. యిందుకు శ్రీ రాజ సముఖంనుంచి వుత్తరం వున్నది.
వృశ్చికం ది౯ నమందు శ్రీ పురుషోత్తమ దేవాలయంలోని వున్న
పరీక్షాకున్ను సత్తాయి శిహాజరీకిన్ని మరిన్ని సమస్తమయిన
వ్యవహారీకులకు సముఖం నుంచి వ్రాయించిన వుత్తరం. అ
వంతి వీరవర స్వామి దర్శనానకు వచ్చినాడు. గనుక స్వామి
వారికి భంగారపు కుప్పెతో వున్న చామరం వేశిరే లాగునశల
వు యివ్వడమయినది. యితను భాండా[Page 90]ర గృహ
ద్వారమందు వుండి స్వామి వారికి చామరం విసుర్మను, రథం
మీదనే వుండి విసురును. చందన యాత్రలో తెప్పల మీద
నుండి విసురును. డోల మండపం మీద వుండి విసురును.
దేవస్థలాల యందున్ను స్వామివారికి చామరం విసురును. యితని 23
కి దేవాలయంలో నుంచి వస్త్రమున్ను, చందనమున్ను బహుమానం
చెయ్యవలశినది.

శ్రీ వీరకేసరి మహారాజులుంగారి అయిదో
అంకను సముఖం నుంచి వ్రాయించిన వుత్తరం. పురుషోత్తమ
దేవాలయంలో పరీక్షాకును సమస్త కార్జమొదలయిన వ్యవ
హారకులకున్ను సముఖం నుంచి వుత్తరం ఢిల్లీనుంచి సహా
యీ జయసింగు స్వామి దర్శనానకు వస్తావున్నారు. యీయ
నకు దేవాలయంలో దర్శనంచేయించి యితనికి దేవాలయం
లో నుంచి వస్త్రబహుమానం చేయించి నరారు మహాప్రసాదాలు
యిచ్చేది.

ఖాండియాపడా భీమరదలో సకుటుంబంగా

స్వామి దర్శనానకు వచ్చినాడు యిందున యొచ్చి శ్రీ సముఖం
నుంచ్చి వ్రాయించిన వుత్తరం (పైనం, వున్నది) పెద్దదేవాలయం పరీ
క్షా కార్జ కరణాలు మొదలయినవి వారికి సముఖం నుంచి వ్రా
యించిన వుత్తరం. నల భయ నాలుగోల అంక వైశాఖ శుద్ధ దిన
౧౦ నుఆజ్ఞయిచ్చి పిలయించనైనది. భాలండియా పడా మార్దరాజు
(భ్ర) (భ్ర)మరవరా సకుటుంభంగా స్వామి వారి దర్శనానుకు వచ్చినాడు.
గనక యితనికి విశదంగా స్వామి దర్శనం చేయించవలసినది.
దేవాలయంలోని మనుష్యులను అందరిని పైకి తోలివేయించి
నిశ్శం షర్దంగా దర్శనం చేయించవలసినది. యీ బాబున శ్రీ
రాజా(గారు) సముఖం నుంచి వుత్తరం వున్నది. యీయన స్వామి దర్శ
నం చేశిన క్రమం అరగాళి అనగా చందన ఘాటు వద్ద వున్న
అద్దుకర్ర వద్దనుంచి వెండి కుప్పె చామరంతోల విసిరినాడు. యీ
యిన స్వామి దర్శనం చేశి వెళ్ళినప్పుడు చిన్నవి పెద్దవి కల్లు
తెరసి యిరవై వకటి మూర్తుల బట్టలు దేవాలయం నుంచి బహు
మానం అందినాడు. యీయన యొక్క కుటుంభం స్వామి
దర్శనం చెయ్యడానకు స్వారోచికి శ్రీ భ్రమరవరారాయ అనే
అతనున్ను ముష్టయి ఆరు నియోగాలుకు నాయకుడయిన గోప
బంధు మహాపాత్రుడున్ను। వీరు యిద్దరున్ను అచ్చింతా విర
హింఛో అనే ద్వారం వద్దనుంచి శ్రీ లక్ష్మీద్వారం వరకు వున్న
మనుష్యులను తోలివేశినారు. సదరు కుటుంభం యొక్క డోలీలు
~~వీరు~~ దక్షిణ ద్వారం వద్ద నిల్చుని వున్నారు. జయావిజయద్వా
రం [Page 91] మూ యించి జగన్మోహనం పైపుకు మను
ష్యులను అందరిని తోలివేయించి వేశి వీరు స్వామి సింహ
ద్వారం దిసవకు వెళ్ళి దర్శనం చేసినారు. వీరు అందిన బహు

మానం యిరువై యొక్క మూర్తుల వస్త్రాలకు తపసీలు. మార్ద
రాజు నీలాంద్రి భ్రమరవరా పట్టు వసంత సింధువా? యితని
తోటి కూడా వున్న జ్ఞాతి సాంత శింగారెకు సుతాఘెటా అనే వస్త్రం
౧న్ని, శ్రీ కాపడా అనే వస్త్రం ౧న్ని పుచ్చుకొన్నారు. సదరు
నీలాద్రి భ్రమరవరా యొక్క పాత్రుడుకు సుత్తాఘెటా అనే
వస్త్రం ౧ మహారథే అనే అతనికి శ్రీకాపడా ౧. యివి వేరశి
అయిదు మూర్తులు. జండాకొడి వస్త్రాలు ౩కి వస్త్రం ౧కి పద్ధ
నిమిది మూళ్ళ కొలవి. సదరహి రాజులకు మరిన్ని బహుమా
నం అయినది పద్నాలుగేసి మూళ్ళ జండాకొడి వస్త్రాలు తొ
మ్మిది, పంన్నెడేశి మూళ్ళవి మూడు, ఆరేశి మూళ్ళవి వకటి
యివిన్ని యీ బామరవర రాజుగారు అందినారు. యిదివరకు
వెరశి యిరవై వకటి.

సదరు జండాకొడి వస్త్రాలు ఆరేశి మూళ్ళ
విగా దించి యీ రాజుగారు తన తరఫువారికి బహుమానం
చేశిన వైనం. శ్రీ పతి రాయు గురువ్వకు ౧ బాఝ(భావను పాత్రి) (బాహానేపత్రి)
కి వకటి, గోపదా శేవకటి. హరిహర మిశ్రకి వకటి.
లోకనాథ మిశ్రకి ౧, బెహరాతార్ అన్న కొడుకయిన బృందా
వన సాంతరాకు ౧, రామకృష్ణ బెలడాల్ జనాకు ౧, దివ్య శింగ
పట్నాయకోకు వకటి, పిత్తాయి అతి బుద్ధికి ౧, జాగ
స్వారోకు ౧, భగీరథి పాటోల్ పహారికి ౧, వేకెలు దక్షిణరాయ
మనుమడికి ౧, నారాయణ పరమగురువుకు ౧, యీ
చొప్పున యిచ్చినారు.

డోమె పొడా భ్రమరవరో స్వామి దర్శనాన
కు వచ్చినాడు. శ్రీ ముకుంద దేవు మహారాజులుం గారి

౨౫ అంక తుల ౨౫ దినమందు బోలెము షెహడా భీమరవరీ
దర్శనం చెయ్యడముకు ఆజ్ఞ యిచ్చి వ్రాయించిన వృత్తరం.
యీయనకు బాగా స్వామి దర్శనం చేయించి యితనికి బహు
మానం వసంత నాయకీ శింధువా అనే వస్త్రం ౧, యితని
బెహలోలకు [Page 92] సంతాఖిందువా అనే నూలువస్త్రం ౧.

-:- కేందుసైర భంజు దర్శనం చేశిన వైనం:-

శ్రీ గోపీనాథదేవ్వగారి మూడో అంక కన్యా ది ౧౨ తారీ
ఖున సముఖం వృత్తరం వున్నది. యీ కందుసర దేశం రాజు
పేరు రఘునాథ భంజే. యితని తోట బహుమంది వున్నా
రు. యితని పౌత్రుని పేరు హరి శరణ పట్నాయకు. యితను
స్వామి వారిని యింద్రద్యుమ్న సరోవర ధార యాత్ర యందు దర్శనం
చేశినాడు. యితను శిద్ధ మఠం లోన బసచేసుకొని వున్నాడు. యిత
ను స్వామివారికి కట్నం రూ ౫౦ పాయలు యిచ్చినాడు. యితనికి బ
హుమానం షిల్లుతోనియా అనే పట్టు వస్త్రం వకటి అందినా
డు. యితని పౌత్రుడికి నూలువస్త్రం వకటి యీ చొప్పున
బహుమానం అందివెళ్ళినారు.

-: ఖిల్లీకోట భూరియా దర్శనం చేశిన వైనం:-

శ్రీ ముకుందదేవ్వ మహరాజులుంగారి మూడో అంక
ఖిల్లికోట భూరియా కుమారుడైన బామరవరీ స్వామి దర్శ
నానకు (సకుటుంభంగా వచ్చినాడు. సమస్తమయిన జమీ
దార్లు స్వామి దర్శనం చేశిన మర్యాద చొ॥న యితను న్ను
దర్శనం చేశినాడు. కుటుంబాలను స్వామి దర్శనం చేయించే
టప్పుడు గళ్ళువున్న మనుష్యులను దూర్లా చేయించి స్వామి
దర్శనం చేయించినారు.

:- ధారాకోట జయశింగు స్వామి దర్శనం చేశిన వైనం:-

శ్రీ రామచంద్రదేవ్వ మహారాజులుంగారి అయిదో అంక
మకరం పన్నెండో దినమందు దారాకోట జయశింగు తనమ
ర్యాద చొ॥న స్వామి దర్శనం చేశినాడు. పంచే దుప్పటే ధరించి
స్వామి సింహాసనం దిగువకు వెళ్ళి దర్శనం చేశినాడు.
యీయన అయిదు మొహర్లు స్వామివారికి కట్నం యిచ్చి
నాడు. యితను క్షీరాబ్ధి [Page 93] పట్టు ఖిందువా వకమూ
ర్తి బహుమానం ఆ దేవాలయంనుంచి అందినారు.

-: బాంకిదేశ పరాజు శ్రీ చందను స్వామి దర్శనం చేశిన వయినం:-

వీరకేసరి మహారాజులుంగారి ౧౨ అంక మిధునం
ది ౧౮ శ్రీ సముఖం నుంచి వ్రాశిన వృత్తరం. శ్రీ పెద్దదేవా
లయం పరీక్షా కార్జ్య మొదలయిన వ్యవహారీకులకు వ్రాయించి
న వృత్తరం. బంకి పకీరు శ్రీ చందను స్వామివారి దర్శనం
చేస్తాడు. గనక మా దివానులు యే మర్యాదను స్వామి దర్శ
నం చేస్తారో ఆ మర్యాదను యితనికి జర్పించి స్వామి దర్శనం
చేయించవలశినది. వీరు పూర్వం పరీక్షా వుద్యోగం వున్నది
గనక పరీక్షా పట్టే బంగారపు బెత్తాం యితని చేతికి యిప్పించి,
శ్రీ స్వామివారి మేజువాణీ వుత్సవం వేశ్యానాట్యం మొదలయినవి
యీయన దగ్గర చివుంది చేయించవలశినది. పరీక్షాకు యిచ్చే మర్యాద
చొ॥న ప్రసాదం యీయనకు యిప్పించవలశినది. భాండార ద్వారం
వద్దనుంచి బంగారపు కుప్పె వేశిన చామరాల తోటి యీయన
స్వామివారికి విసురును. యీయన యొక్క కుటుంబం స్వామి
వారికి దర్శనానుకు వచ్చినప్పుడు మా పాత్రుల కుటుంభం యెమ

ర్యాదను దర్శనం చేస్తారో ఆ మర్యాదను దర్శనం చేయించవలసినది.
(Puri) రాత్రి యీయన స్వామి దర్శనం చెయ్యాలంటే బోడుమఠాలులు
యితనితో కూడా వెళ్ళవలసినది. స్వామివారి హుజూరు నాచురం
గ చేయించడానికి యీయన గుళ్ళకి వెళ్ళినప్పుడు యీయన
తోటి బోడామఠాలులు వెళ్ళవలసినది. యితను స్వామివారి హ
జరున సెలవు పుచ్చుకొని, దేశానకు పొయ్యే రోజున యితనికి
బహుమానం జయావిజయ ద్వారం వద్ద సాడీ అనే వస్త్రం తలకు
చుట్టించవలసినది. వీరు సాంప్రదాయసిద్ధంగా యీ చా॥న దర్శనం
చేస్తూవున్నారని శ్రీ హస్తలిఖితమైన వుత్తరం వున్నది. యితనికి
బహుమానం చేసిన వస్త్రం పేర్లు సింధువా పట్టు ఖిందువా ౧.
రెండోది ఖోయి రాశి పేటా అనే వస్త్రం మూర్తి ౧ యీ చా॥న
రెండు మూర్తులు యితని జెవర్తాకు (బా) పోయి రాశీపేటా అనే వస్త్రం వక
టి, యితని బాముపట్నా యకోల్ అనగా ముతసద్దీకి పుత్తాపేటో
శ్రీ కపడా అనగా స్వామి వారు విసర్జన చేసిన వస్త్రం.
అనే వస్త్రం-౧ వెరశి అయిదు మూర్తులు వస్త్రాలు. వీరి కుటుంబం
దక్షిణ ద్వారం గుండా దేవాలయంలోకి పోయినారు. వీరి పల్లకీలు
దక్షిణద్వారం దాటి గుళ్ళ వటావృక్షం వద్ద దిగి గుళ్ళ అందరిని
తలతివేసి నిర్మానుష్యంగా దర్శనం చేసినారు.

-: రణపూరు నరేంద్రుడు దర్శనం చేసిన క్రమం:-

దివ్యసింగ దేవు మహారాజులుంగారి ౧౧ అంక కన్య ది ౧౩
నం శ్రీ సముఖం నుంచి ఉత్తరం దేవాలయ పరీక్షా కరణాం మొద
లయిన వార్కి పాటాల్ గహతేక్ వ్రాయించిన వుత్తరం. యీ రణ
పూరు రాజు వనమాలి నరేంద్రదేవు స్వామి దర్శనానికి వచ్చి
నాడు [Page 94] గనక వీరికి పూర్వపు మర్యాద చొ॥న
దర్శనం చేయించవలసినది. (జమా) బాల్, (ఖో) ఖాండా, యీ రెండు (జమా) భూశ్

తరవార్లు యితని చేతికి యిస్తే స్వామివారు బయలు వెళ్ళేటప్పుడు
ఈ రెండు పట్టుకొని ముందు వెళ్ళే చూరి ఖండా అనే సేవ
యితను చేసును. యితను యీ చా॥న చూరి ఖండా సేవ చేశెను.
యితనికి బహుమానం యికె యోగ్యమయినది. ఖాసా
పేటా అనే పదిమూళ్ళ నూలు వస్త్రం బహుమానం చేయించే
ది. యీ చా॥న శ్రీ హస్తలిఖితాన శ్రీ సముఖం నుంచి వుత్త
రం వున్నది.

శ్రీ రామచంద్రదేవు వారి పదో అంకను కర్కాటకం
ది ౨౩వ శ్రీ సముఖం నుంచి దేవాలయం పరీక్షా కరణాం
మొదలయిన వారికి వ్రాయించిన వుత్తరం. యీ రణపూరు
రాజు వనమాలి నరేంద్రదేవు పూర్వం నుంచి చూరిబంద్ అనే
కత్తి తరవాలున్ చేత బట్టుకొని స్వామివారి ముందర నడిచే సేవ
మొలజోళిధర రామచంద్ర నరేంద్రదేవుకు మేము అనుగ్రహించి
నాము గనుక యితని చేత ఆ ప్రకారం సేవ చేయించవలసినది.
ఆ ప్రకారం ఇతను చేశెను. యితనికి బహుమానం బంధో
బార్ చూరిది ఖిందువాలు అనే వస్త్రం ౧న్ని వసంత తోళి
యా అనే వస్త్రం ౧న్ని గజికింప మోలియా అనే వస్త్రాలు
రెండున్ను యిచ్చేది. యితనితో కూడా వున్న పాత్రులు పన్నెం
డు గురికి ౬ యిదేసి మూళ్ళవి పన్నెండు వస్త్రాలు స్వామి
వారు ధరించినవి చెన్నాలాగలుగా అనే వస్త్రాలు యిచ్చేది. యిత
ను నిత్యమున్ను యిరువయి కుడువాల మహాప్రసాదం స్వామి
వారికి భాగం చేయిస్తాడు. గనక యిందుకు యితని వద్ద
హర్క్యాలు పుచ్చుకోవద్దు. యితనికి సాడి బహుమానం ఖాంధోర
శ్రీ ధారియా ఖిందువా అనే వస్త్రం మూర్తి వకటిన్ని పట్టుతో

టియా అనే వస్త్రం మూర్తి ౧న్ని యితని తోటి కూడా పన్నెం
డు మంది వున్నారు గనక వారికి అయిదు గురికి అయిదే శి
మూళ్ళ సద్దలు బహుమానం చెయ్యవలశినది. [Page 95].

శ్రీ వీరకేసరి (దేవ) గారి ౧౮ అంకతుల 30 దినం
యందు శ్రీ సముఖం నుంచి ఆజ్ఞ యిచ్చి వాలయించిన వృత్తాం
తం. రణపూరు బ్రజ ధీర నరేంద్ర గారి సకుటుంబంగా వచ్చి
స్వామి దర్శనం చేశి వెళ్ళినారు. అచ్చింతా పాహోండా అనగా
మహా ప్రసాదాలు తీసుకుని వెళ్ళే దారి మొదలుగుని విమలా
క్షి దేవాలయం వరకు యివ్వరును మనుష్యులు వుండకుండా
తోలివేశి వీర్ని స్వామి దర్శనం చేయ్యనిచ్చేది. మేము దేవా
లయ కరణాల వల్ల విచారించగా పూర్వం వీరు స్వామి దర్శ
నానకు వచ్చి పది మొహర్లున్న యూ భయి రూపాయిలున్న
జరీ బట్ట వకటున్ని స్వామి వారికి సమర్పించి దర్శనం చేశి
నట్లు తెల్పినది గనక పూర్వపు మర్యాదను దర్శనం చేయిం
చేది. వీరితో కూడా సనాతన పాయికరా వీరితో కూడా
వచ్చినాడు గనక తను వెంటవుండి దర్శనం చేయించవల్సినది.
వీరికి పూర్వాల ప్రసాదం సాడీ బహుమానం యిచ్చేది. వీరితో
టి గూడ ముగ్గురు బాయిపో అనగా జ్ఞాతులు వున్నారు గనక
ముగ్గురికి మూడు సాడీ వస్త్రాలు బహుమానం చేశేది. వీరు
ఆ బాన గుర్ర సింహాసనం గాతోలివేశి జగన్మోహన
ద్వారం మూశి దక్షిణ ద్వారం గుండా వెళ్ళి స్వామి దర్శనం చేశినా
రు. వీరు రెండు మొహర్లు స్వామి వారికి కట్నం యిచ్చినారు.
వీరితో వకరు స్వామి వారిని ముట్టుకున్నందు వల్లను మహా
స్నానం స్వామి వారికి అయిన పిమ్మట భోగాలు నైవేద్యాలు

అయినవి. వీరితో గూడా ముప్పయి తొమ్మండ్రు మంది దర్శనం
చేశినారు. వీరికి అందరికి బహుమానాలు వారి తబిసేలు.

చవకాబంధి ఖండువా 2, హంస పాబళీ ధో
వతి ౧, చౌతాబంధీ పేటా ధోవతి ౧ పెరిశి ౮. యివి జగన్నాధ
స్వామి వారి మందిరము నుంచి రాజు గారికి యిచ్చి విమలాదేవి
మందిరం నుంచి రాజు గారికి యివ్వవలశిన బహుమానాలు.
వసంత్త తశి సుతా ధోవతికి ౧కి రెండుగా చించి యివ్వడము
కాళాదటి అనే ధోవతి ౧కి రెండుగా చించి యివ్వడము.
జగార శింగు అనే ధోవతి పయిన చెప్పిన ప్రకారం [Page 96]

మహాలక్ష్మి మందిరం నుంచి యిచ్చే బహుమానాలు:—
చౌర్యకాబంధి అనే చీరె రెండుగా చించి యియ్యవలశినది. కాలా
తశి అనే చీరె రెండుగా చించి యియ్యవలశినది. రంగ్గతేని అ
నే చీరె రెండుగా చేశి యివ్వవలశినది. సరస్వతీ మందిరము
నుంచి యిచ్చె బహుమానములు:— చౌవుక బంధ అనె చీరె
రెండుగా చించి యివ్వవలశినది. కాలతశి అనే చీరె రెండు
గా చించి యివ్వవలశినది.

వటవృక్ష మంగళా ఆ మందిరము నుంచి యిచ్చె బహుమానాలు:—
పట్టు ధోవతులు 2. మదహరు మూర గల్గినది, జండా గుడ్డ ౧,
తెల్ల ధోవతీలున్ను దుప్పటీలున్ను ౧౨, శ్రీకాపడా అనే
గుడ్డలు స్వామి వారిది ౩| ముదావళి అనే ధోవతులు స్వా
మి వారిది ౩| ముక్త ధోవతులు 2 | రత్న పట్టు ధోవతులు
2 వసంత అనేది పచ్చ బట్టు ధోవతి ౧.

దివ్యశింగు రాజు గారి ౧౭ అంకె వృశ్చికం
ది ౫ రోజు త్రుచ్ఛుత్వం లాలను పట్టియా రాజు పురుషు

త్తము దేవు ఆరతులు అయిదు బంగారపు పతకములున్నవి పులిగోరు పతకం మధ్య వేశివున్నది- హారం జగన్నాధస్వామి వారికి యిచ్చినాడు

వృశ్చికం ది ౧౦ రోజున వర్శింగప్పారు హరిచందన అనే రాజుగారు తలానాయకు అనే కంఠసరి సమస్తమయిన జాతి గల రాయి చెక్కినది యిచ్చినాడు.

వృశ్చికం ది ౧౨ రోజున పెక్కలి జగదేవు రాజుగారు బంగారపు మల్లెపువ్వులున్న పొదురపు బిళ్ళలున్న పొగడాలు యివి కలహారము యిచ్చినాడు. యిదిగాక బంగారపు కరక్కాయ లింగడాలు మాలా ౧న్ని బంగారపు శేసపళ్ళ మాల వచ్చియున్ని....... ముత్యాల ..... తకువేశి పొగడాలు హారము వచ్చియున్ని [Page 97] వక్రముత్తియములున్న వచ్చి పొగడములు కట్టిన మాల వకటిన్ని నవము బంగారపు కరక్కాయలు వేశిన పొగడాలు నాల్గున్ని, దాలి పొగడాలు హారము వచ్చియున్ని ముత్యాలహారం వచ్చియుం వెండి తాపిడివేశిన విసనకర్ర వచ్చియుని వెండి పిడివేశిన చామరం వకటిని యివి స్వామి వారికి యిచ్చినారు.

వృశ్చికం ది ౧౪ రోజున ధంకా కాళీ భ్రమరవరాల అనే రాజుగారు భట్టు ముంగిళా అనేది వెండి కంళ్ళున్న యిది యిచ్చినాడు.

వృశ్చికం ది ౧౬ రోజున కనక భంబురాజుగారు విమలా దేవికి వెండి కంళ్ళు మూడున్ను బంగారపు కళ్ళు మూడున్ను యిచ్చినారు. —

వృశ్చికం ది ౨౯ రోజున పెక్కలి జగదేవు

అనే రాజు సుభద్ర అమ్మగారికి బంగారపు వడ్డ్యాణం వకటి యిచ్చినాడు.

కుంభం ది ౧౩ రోజున పెక్కలి జగదేవు అనే రాజు గారును సుభద్ర అమ్మవారికి వెండి ఘంటలు వడ్డ్యాణం యిచ్చినారు.

మీనం ది ౧౦ రోజున పెక్కలి జగదేవు సుభద్ర అమ్మవారికి బంగారపు మొగలి పువ్వులు ౨౮ చిత్తారులు అనే బంగారపు బొట్టులున్న వకటిన్ని ఉత్తరుని అనే బొట్లు ౨న్ను జగన్నాధస్వామి వారికిన్ని బలరామస్వామి వారికిన్ని బంగారపు ౨/ బంగారపు బాందిశేలు వచ్చియున్ని బంగారపు తమలపాకుల హారం। బంగారపు కరక్కాయల హారం వచ్చియున్ని బంగారపు దిమిటీ వచ్చియున్ని బంగారపు అంజువేశిన అద్దాలు తిన్ను। బంగారపు పిళ్ళు వేశిన చామరలు। బంగారపు తొడువేశిన కర్ర గట్టిన గొడ్గు వచ్చియున్ని వెండికాడలు వేశినవి. కుంచం వచ్చియున్ని। వెండికాడలు వేశిన చామరం వచ్చియున్ని। వెండి దిమిటీ వచ్చియున్ని। జలతారు చేశిన దశావతారములు ధిలకులు ౨౮. బంగారపు చంద్ర సూరులు నాలుగు। నక్షత్రాలును చదరం గట్టిన బంగారపు బిళ్ళలు వేశివున్న బాందిశె వకటిన్ని। బంగారం కట్లువేశిన రత్నమాల వచ్చియున్ని। రత్నాల కంకణాలు ౪। మాణిక్య కంకణాలు ౨ విమలాదేవికి వెండి సింహం వచ్చియున్ని [Page 98]

ఉత్సవ విగ్రహలకు మకర తోరణం మీది గొడ్గు వచ్చియున్ని బంగారపు మకర తోరణపు ముకము

వఖిలన్ని ముంచాలు 3 కివెండి కోళ్ళు ౧౨ యీ పయిన చెప్పిన రాజు గారు స్వామి వారికి యిచ్చినారు.

యే రాజు యెన్ని వస్త్రాలు స్వామి వారి నుంచి బహుమానం పుచ్చుకొనే తబిశీలు.

రామచంద్రదేవు ఆ ౧౦ అంకెలాల శింహాశం దిగ్రిగి తరజున ఖింద్యాపడా భ్రమరవర అనే రాజుగారికి స్వామి వారు మందిరము నుంచ్చి యిచ్చిన తబిశీలు.

౧ ఖిలియాన శింగి జోవతి. ౧ పట్టు ఖిండువా
౧ రాయి దివానుకు జోవతి.
౧ రాజు యొక్క రొడ్డా దివానుకు జోవతి.
౧ రాజు వకీలు జోవతి.

౨౦ రాజుగారితొ కూడావున్న యిరువయి మందికి ౨౦ సద్దలు స్వామి వారిది.

బడా అంమ్మ మంగరాజు గారికి స్వామి వారి మందిరము నుంచ్చి యిచ్చిన తబిశీలు.

౫ (ప్రసాద)వళి అనే వస్త్రాలు.
౧ దివానుకు అయిదు మూర దుప్పటిలు.
౧ రాజ పురోహితుడికి ఖిండువా
౧ వక్కీలుకు జోవతి.

౨౦ రాజుగారితొ కూడా వచ్చిన యిరువయి మందికి యిరువయి సద్దలు స్వామి వారిది.

భలభద్ర రాజుగారి యొక్క ౧౦ అంక్కెలాల కేటయా చేశపురాజు పురుషోత్తమ రాజుగారు దరశనం చేశినారు.

[Page 99] గోపీనాథ దేవు రాజుగారి 3 అంక్కెలాల

ము కర్కాటకం ది ౧౬ తరజున కిండ్యా భ్రమర వరరాజుగారు దరిశనం చేశి స్వామివారికి యాభయి రూపాయిలు యిచ్చి స్వామివారి వస్త్రాలున్ను ప్రసాదమున్ను పుచ్చుకొని అతని దేశమునకు పోయినాడు.

దివ్యశింగదేవు రాజుగారి ౭ అంక్కెలోను ఘుముసరు భంజ రాజుగారు స్వామివారి దరిశనం చేశి వఖిజోవతి స్వామినుంచి పుచ్చుకొని అతని దేశముకు పోయినాడు.

దివ్యశింగదేవు తిరి ౧౪ అంక్కెలాలోను ధంకానాళ్ భ్రమరవర రాజుగారు పూర్వం వారి వారు యే ప్రకారంగా దరిశనం చేశినారో ఆ ప్రకారంగా స్వామివారి దరిశనం చేశి అతని రాజ్యముకు పోయినాడు.

శ్రీ ముకుందరాజు ౭ అంకెలాలోను శింహాశ ౨౧ తరజున మహుల్ నరేంద్ర రాజుగారు స్వామివారి దరిశనం చేశి బంగారపు పేళ్ళు వేశిన చామరము తీసి స్వామి వారు యొక్క అవసర గృహంలొ వుండ్డగా అవసరము అనగా స్వామివారు జ్యేష్ఠ అభిషేకానంత్తరం వుండ్డేమక్కాం గృహంలొ సదరహి రాజుగారు ఆ గృహం నుంచి విచ్చి చామరము స్వామివారికి వేశినారు. గన్క అతనికి యిచ్చిన బహుమానం తబిశీలు—

౧ వసంతశాయకు అనగా పచ్చపట్టు జోవతి.

శ్రీ ముకుందరాజు ౧౦ అంక్కెలాలోను నాగపురకా భూషయ్య అనే రాజుగారు స్వామివారి దరిశనం చేశినారు. అతని తొరిదబుట్లు దానిమిత్తం మందిరములొ వున్న

వారిని అవతలకు పంపించి దరిశనం చేయించినాడు. ఆ రాజు దేవతిన్ని పుష్పాలున్ను ప్రసాదం మొదలయినవి స్వామివారి నుంచి పుచ్చుకొని తన దేశమునకు పోయినాడు.

[Page 100] స్వామి వారి యొక్క అలంకారములు:- స్వదేశి పరదేశి యవరయినా స్వామి వార్లకు యే అలంకారము అయినా చెయ్యవలసి వుంట్టే రాజుగారి అనుమతి తీసుకొని స్వామి వారికి కావలసిన యివ్వవలస్నిది. యే అలంకారములకు తగ్గట్టు మేనతు చూచి తగ్గట్టు రూపాయిలు యియ్యవలస్నిది. అందులో శృంగారి పశుపాలకుడు అనె శేవకుడు అర్ఘ్యం పుచ్చుకొనును. లాతకుబవ మా అర్ఘం లొ చంగణామె కాపు అనే శేవకుడు అర్ఘం పుచ్చుకు వుంచ్చుకుంటాడు. శేషించిన దానిలోను భాండార మెకాపె అనె శేవకుడున్ను। ఘంట్టియా అనె శేవకుడున్ను యిద్దరును పుచ్చుకొని తీసుకొంటారు. స్వామివారి అలంకారపు ఆభరణములు జాగ్రత్త చెయ్యవలస్నిది. స్వామి వారి నిర్మాల్య వస్త్రములు వుంట్టే అవి పరీక్షా అనె అధికారి అందరి శేవకులను పిలిపించి అందరికి వాళ్ళ మరియాదల చొప్పున పంచిపెడుతారు. స్వామి వారికి యవరయినా యిచ్చే నగలు మొదలయిన కట్నాలు భాండార మందు వుంచవలసినది.

యవరయినా యాత్రకు పోయినవారు స్వామివారికి చంద్దనం లేపనం చెయ్యవలె నంటే రాజుగారి అనుజ్ఞ ప్రకారం చందనం కర్రలు పుచ్చుకొని అరగతీసే వాళ్ళకు యిచ్చి దానికి మజూరు యిచ్చి వాసన చుప్పా మొదలయినవి

వేసి పశుపాలక అనే శేవకుడు వాండలు యిస్తే అతను స్వామి వారికి లేపనం చేస్తాడు. స్వామి వారికి యిచ్చే దక్షిణలోను మూడు పాళ్ళు చేసి అందులో సదరహి పశుపాలకుడు వక పాలు పుచ్చుకొంటాడు (P. 101) చాంగణ్యా మెకాపె అనే శేవకుడు వక పాలు పుచ్చుకుంటాడు. సమర్పించిన దానిలో భాండార మెకాపె ఘంట్టియా అనె శేవకులు యిద్దరు పుచ్చుకుంటారు.

యవరయినా స్వామి వారికి భోగం చేయిస్తే అందులోను భండారం కొత్త ప్రసాదం పుచ్చుకొని లోతకుర్వ యావరిది వారికి యిస్తాడు.

యవరయినా ౧౮ భోగాలు స్వామి వారికి చెయ్యవలెనంటే రాజుగారి ఆజ్ఞప్రకారం పండాకు దక్షిణ యిచ్చి స్వామి వారికి నైవేద్యం అయిన తరువాత సదరహి చేయించిన వారు అందరికి పంచవలస్నిది.

యవర్యాయినా స్వామి వారికి ధ్వజం కట్టవలె నంటే రాజుగారి శలవు పుచ్చుకొని అది యెంతంత యెత్తుకు తీస్తారో అంత సామ్ము పరీక్షా అనే అధికారిక్కి వరకర గొంగో మండల కారణాలున్ను తెకాపాన్ను కు అనే పెదాం వేరు వుండ్డుగా సదరహి సామ్ము యివ్వవలస్నిది. వారు ఆ ధ్వజం చూసి తమరు పుచ్చుకొన్న సామ్ము భాండారంలో దాఖలు చెయ్యవలసినది. ఆ ధ్వజం చుస్తారా అనె సున్నం వేశే శేవకుడు గుడి మీద కట్టుతారు. వాడి మరింకాద ప్రకారంగా స్వామి వారికి యిచ్చే దక్షిణలోను పరీక్షా వుండు పుచ్చుకొని ధ్వజం కట్టుతాడు

ఏ వరమైనా యాత్రకు వచ్చే వారు ధ్వజం కట్టి వదలనంటే నన్ను ధ్వజం కూడరు వారి దగ్గర తీసుకుంటేను రూపాయలు పరీక్ష మయిన యిచ్చినట్టుంటే ఆ రూపాయలు పుచ్చుకొని భండారి (శం సుంచి యోందు) ధ్వజం మాన్న యిచ్చి కట్టిస్తారు.

× ————— ×

జగన్నాథం స్థలంలో వుండే కవిత మొత్తం అది పుస్తకం నకలు తెనుగులో వ్రాశారు. అందులో స్థల మహాత్మ్యం యొక్క సారాంశమున్న కలియుగంలో అయిన రాజులు వారి స్వామి వారికి చేసిన కైంకర్యములు సహా వెయటటి శతకసహ. - ౧౫ (P.102)

× ————— ×

శ్రీ పురుషోత్తమ దేవాలయంతం ౧కి శ్రీ జగన్నాథ స్వామి వారి బ్రహ్మ మూర్తి అవతారం ౧కి బ్రహ్మదేవుని యొక్క ఆయుర్దాయం నిర్ణయం కు శ్రీ పురుషోత్తమ క్షేత్రంలో శ్రీ జగన్నాథ స్వామి వారు బ్రహ్మ మహోత్సవ కారంకు యుందుకు యా అవతారం పద్మ యోని బ్రహ్మ యొక్క సంవత్సరముల నుంచి అంటారో యిందుకు బ్రహ్మ దేవుని పరమాయుర్దాయం నిర్ణయమున్నది.

మనుష్యుల యొక్క దినములు పక్షాలు నెలలు సంవత్సరములు లెక్కించడమున్నది. యా స్థలంలో లెక్కించడం అన్నది. సూర్యుని కిరణాలలో అతి కీటువులు దృశ్యా దృశ్యంగా సంభవించుతూ వుండునో వాటిలో లక్షించిన తగినవి పరమాణువులని పించుకొన్నది. యివి

ద్విగుణం మయితే అణువులని పించుకొన్నది. యివి మూడు గుణాలు అయితే కిటికీలలో నుంచి ప్రసరించే త్రసరేణువులను యిలాగంటి ఆరు త్రసరేణువులయితే త్రుటి అనిపించుకొనును. యిట్టి త్రుటులు ౧౦౦ గుణాలు రెంటిని । వెధ । యిట్టివి మూడు రెట్లను లవ అయిస్తది. దీనిపైత నిమిష మన్పించుకొన్నది. యిట్టివి అయిదు క్షణాలు కాత । అన్పించుకొన్నది. యిట్టివి ౧౫ కాతలు । కళా । అన్పించుకొన్నది. యిట్టివి కళలు అయితే యిట్టి ౧౫ లఘువులు దండ అన్నది. రెండు దండలు ముహూర్త మనిపించుకొన్నది. యీది పదిహేను ఘటికలు ౩౦ దండలు. యిట్టికీవి దివస మన్పించుకొన్నది. యా ప్రకారం ౩౦ దండలు యింట్టికి రాత్రిలన్పించుకొన్నది. యీలాగంట్టివి అహో రాత్రస్య ౬౦ దండలు యింట్టికి ఘడియలు ౩౦కి రాత్రి పగలు వక దినమున్నది. యీ దినముల పేర్లు నక్షత్రములలోను రాహు కేతులు యిద్దరు గాక కడమ ౭ సప్త గ్రహాల పేర్లున్న వారాలు అన్నవి. ౧ రవి వారం. ౨ సోమవారం. ౩ మంగళవారం ౪ బుధవారం ౫ గురువారం ౬ శుక్రవారం ౭ శనివారం. యిట్టి వారాలు ద్విగుణం చేస్తే ౧౪ దినములున్నది.

యీ దినములకు పేర్లు - ౧|౨|౩|౪|౫|౬|౭|౮|౯|౧౦|౧౧|౧౨|౧౩|౧౪| తరవాతటి దినం పూర్ణ చంద్రుడంతం కలిగినది. సంవత్సర మనిపించుకొన్నది. యీ పదిహేను దినములలో యీ తిథుల ప్రకారం చంద్ర బింబం క్షీణించిన తరగతిని కృష్ణపక్షము అన్నది. నిశ్చయం

చంద్రుడు కలిసి అమావాస్య అవుతుంది. ఈ రెండు పక్షాలు
కలిసి మాసం అనిపించుకొంటున్నది. ఈ బా॥న ౧౨ మాసాల్కు
పేర్లు। సౌ।సా। ఇతర మాసాలు। మేషం ౧|వృషభం ౨| మిధునం
౩। కర్కాటకం ౪। సింహం ౫। కన్య ౬। తుల ౭। వృశ్చికం
౮। ధనుస్సు ౯। మకరం ౧౦। కుంభం ౧౧। మీనం ౧౨.
చాంద్రాయణా యందు యీ మాసాలకు చంద్రోదయం
అయితే....... చంద్రమాసం అనిపించు కున్నది.
ఈ నెలల పేర్లు --- చైత్రం ౧. వైశాఖం ౨ [P. 103)
జ్యేష్ఠం ౩. ఆషాఢం ౪. శ్రావణం ౫. భాద్రపదం ౬.
ఆశ్వయుజం ౭. కార్తీకం ౮. మార్గశిరం ౯. పుష్యం ౧౦. మాఘం
౧౧. ఫాల్గుణం ౧౨. ఈ పన్నెండు నెలలకు చాంద్రాయణా
మాసములు అనిపించుకొంటున్నవి. సౌర సావర్ణి ౧౨ నెలలకు
ఆరు ఋతువులు అవుతావి.

ఈ ఋతువుల పేర్లు కుంభం అర్ధం నుంచి
మేషం అర్ధం వరకు వసంత ఋతువు. మేషం అర్ధం
నుంచి మిధునం అర్ధం వరకు గ్రీష్మ ఋతువు. మిధునం
అర్ధం నుంచి సింహం అర్ధం వరకు వర్ష। సింహం
అర్ధం నుంచి తుల అర్ధం వరకు శరదృతువు. తుల అర్ధం
నుంచి ధనుస్సు అర్ధం వరకు హేమం, ధనుస్సు అర్ధం నుంచి
కుంభం అర్ధం వరకు శిశిర ఋతువు అవుతుంది. ఈ బాపతిన
౬ ఋతువులకు రెండేసి నెలలు అవుతవి. దేవమానం
మకరం మొదలుగాని ఆరు నెలలకు ఒక దివసం వర్తించు
కొంటున్నది. సౌరమయాన మనిపించుకొంటున్నది. దేవతలకు
ఒక పగలు అవుతుంది. కర్కాటకం నుంచి ధనుస్సు వరకు

ఆరు నెలలు దక్షిణాయనం దేవతలకు ఒక రాత్రి అనిపిం
చుకొంటున్నది. ఈ సమస్త విధముల ౧౨ నెలలకు సంవత్సర
మంటారు. ఈ సంవత్సరముల పేర్లు సౌరవర్షం, సావన
వర్షం, చాంద్రాయణా వర్షం, నక్షత్ర వర్షం, ఈ బా॥న
నాల్గు ప్రకారాలు సంవత్సరాలు వున్నవి. వీటికి పూర్వ వత్స
రాలు. అనువత్సరాలు. సంవత్సరాలు. అనిపించుకొన్నవి.
మనుష్య మానం చాంద్ర మాసం ౧కి పిత్రుమాసం ఒకటిన
మవుతుంది. మనుష్య మాన సంవత్సరాలు సత్య యుగమందు
౧౭౨౮౦౦౦. త్రేతాయుగం ౧౨౯౬౦౦౦. శ్రీ పురుషోత్తమ
దేవాలయము శ్రీ జగన్నాథ స్వామి వారు బ్రహ్మ వల్లి
అవతారంకు బ్రహ్మదేవుని ఆయుర్దాయం ప్రకారంగా
ద్వాపర యుగం ౪౩౨౦౦౦౦ ఇందుకు దేవమానను ౧౨
౦౦౦ సంవత్సరములు ౧౪౩. అవుతుంది. ఇది మనువులకు
ఒక్క యుగమంటారు. ✓

మనువు ౧కి రుద్రుడు ౧ చంద్రుడు సూర్యులు,
సప్త ఋషులు గ్రహాలు ఇరువది కూడా ౨౭ నక్షత్రాలు,
౨౭ యోగాలున్ను, ౧౨ కరణాలున్ను, సమస్తం ఈ బా॥న
సమస్తమున్నవి ఉద్భవించారు. ఈ లాగుంటే ౧౪ మనువులు
జరిగితే బ్రహ్మకు ఒక దినం అవుతుంది. ఈ మనువుల
పేర్లు ౧ స్వాయంభువ ౨ స్వారోచి ౩ ఉత్తమ మనువు
౪ తామస, ౫ అహోరాత్రత ౬ చాక్షుస, ౭ వైవస్వత
మనువు ౮ సావర్ణిక ౯ దక్ష సావర్ణిక మనువు ౧౦ బ్రహ్మ సావర్ణిక ౧౧ ధర్మసావర్ణి మనువు ౧౨ రుద్ర
సావర్ణ మనువు. ౧౩ రౌచ్య మనువు ౧౪ భౌత్రిక మనువు.
వెరసి ౧౪ మనువులకు అయితే ఇన వృష్టమందు యుగములు

౬౮౪. యీ మనువు ౧కి భాగం పోగా మనుసంధి ౧కి సత్యయుగం
౧ భాగం అవును. యీ చొప్పున మనువులు ౧౪ కి సత్యయుగా
లు ౧౪ ని ౨౫౨౦౦౦౦ యిందుకు దేవవర్షాలు ౭౨ ౨౨౦౦౦౦ యీ
౧౨౦౦౦ వరుషాలు మనుయుగలెఖను వేరశి ౭ పర్వలుకు మను
యుగాలు ౧౦౦౦కి మనుష్య యుగాలు ౪౦౦౦౦ యీ చొప్పున
రాత్రి ౧౦౦౦ యుగాలుకు మనుష్య యుగాలు ౪౦౦౦ పేరశిలెం
ఈ పరద్దులు మనుయుగాలు ౨౦౦౦ మనుష్య యుగాలు
౮౦౦౦ అయి యీ చొప్పున ౮౬౪౦౦౦౦౦౦ యింతమట్టుకు
బ్రంహ్మకు రాత్రిపగలు వక్కదినము అయ్యినది. యిట్టివి ౩౦
దినములు ౧మాసం. యిట్టివి ౧౨ మాసాలు ౧సంవత్సరం యిట్టి
వి ౧౦౦ సంవత్సరములు బ్రంహ్మయొక్క పరమాయుర్దాయం
యిందుకు దేవతా . . . . . లుకు ౬౪౦౦౦౦ ●●●● యన
భయి ఆరు ఖర్వాల నాల్గుకోట్ల మనుష్య . . . .
౧౧౭౪౦౦౦౦౦౦౦౦౦౦ ముప్పయి వక పద్మం పదహారు ఖర్వాల
నంభయి అర్బుదా . . . . . . బ్రంహ్మకు ప్రధమ భాగం
. . . . . , మాట . . . . . . సంవత్సరములు అయి
. . . . గాను [Page 104] పద్మాలు ౪౪ నిఖర్వంరెండు
ఖర్వాల సంవత్సరాలు ౧౪౪౪౨౦౦౦౦౦౦౦౦౦ ద్వితీయ్యపరా
ర్ధ ౫౦ సంవత్సరములుకు ౧౪౪౪౨౦౦౦౦౦౦౦౦౦ —

- - - - - - - - - - - - - - - -

యిందులో ప్రధమ పరార్ధములో భూలోక
ములో జంబూద్వీపంలో భరతఖండంలో ద్రావిడదేశంలో దక్షి
ణ సముద్రం వుత్తర తీరమందు శ్రీ పురుషోత్తమ స్వామి
వైకుంఠం నుంచి వచ్చి పది ఆమడ మధ్యను దక్షిణావర్త శంఖ

మందు అయిదు కోసుల మధ్యను శంఖ నాభి మండలమందు
బ్రి నీల కందర పర్వతమందు నీలమాణిక రత్న కలిత చతుర్భుజ
శంఖ చక్ర గదా పద్మాదులు గావించి నానారత్న కిరీట మకుట
కేయూరాది అలంకార భూషణా లక్ష్మి వామపార్శ్వమందుగాను
కైపుకయ్యను విజయం చేసి వర్తుల శ్రీ నీల మాధవమూర్తి
అవతారం:-

యీ నీల మాధవ మూర్తి అవతారమయిన స్వామి
వారిని సమస్త దేవతలు అవ్యక్త తుల్యమయిన పుష్పవంటి పదా
ర్ధములతో మన్ని నిత్య గీత చతుర్దశ వాద్యముల చేత
ప్రతి నిత్య పూజ చేసి స్వర్గమునకు పోతూ వచ్చేవారు.
యీ దేవతలు స్వామివారిని పూజ చేసి పోయిన పిమ్మట
విష్ణు భక్తులయిన విశ్వావసు అనే శబర అనగా చెంచు
వారు స్వామి వారిని సేవ చేసి పూజ చేస్తూ వచ్చేవారు యీ
ప్రకారం బ్రహ్మయొక్క ప్రధమ పరార్ధంలో జరిగినది.

యీ ప్రకారమే బ్రహ్మయొక్క ద్వితీయ్య పరార్ధము
లో నున్ను జరిగిన వృత్తాంత ప్రకారం జరిగినది:- . . . . . .

బ్రహ్మయొక్క ద్వితీయ పరార్ధంలో ౫౧ సంవత్సరం
ఆది ప్రధమ దివసమున బ్రహ్మ నిద్ర తేచి స్నాన సంధ్యాది
క్రియం చేసి ఆలోకన చేసి నంతలం భూలోకం భువర్లోకం
స్వర్గలోకం యీవత్తున్ను జలప్రళయము మునిగి పోయి
వుండుటను బ్రహ్మ చింతించినది రేమంటే యేమి నిద్ర
నిద్ర పోయినంతలో యీలాగున జలప్రళయమై జీవులు
స్థానాంతరమయినారు. తిరిగి సృష్టి కల్పం చేయటం ఎలాగని
యోచించిన దాన్కి ద్వాదశాదిత్యులను కల్పించి మంత్రాలతో ఆహ్వానం

అర్థం తెలిపించిరి. తెలిపిని దేవి అనే శక్తి కొంతవరకం పానం చేస్తిరి. తద్వారకం పాతాళంలో ఉన్న శంకరేశ్వరు తన యొక్క మహాదేవ నేత్రం వల్ల అగ్ని ప్రజ్వలించి ఉదకం శోషించెను. ఆ ఉదకం శోషించిన దిన నిర్ణయం. ప్రథమ మను సంధి ౧ ఒక సత్య యుగంలో ౧౭ ౨౮౦౦౦ పదిహేడు లక్షల ఇరువై ఎనిమిది వేలు సంవత్సరం ఉన్నది. మన యుగం 3 వందుకు మనుష్య యుగమున సంవత్సరం ౧౨౯౬౦౦౦ ఒక కోటి ఇరువై తొంబది లక్ష అరవై వేలు మరియు మన సత్యయుగ ౧ కి సంవత్సరం ౨౨౮ ౦౦౦ రెండు లక్షల ఇరువై ఎనిమిది వేలు. త్రేతా యుగం అర్థాను ౬౪౮౦౦౦ ఆరు లక్షల నలభై ఎనిమిది వేలు. ఇందు మనుష్య యుగ సంవత్సరం ౧౭౨౮ ౪౦౦౦ ఇందు దేవమాన సంవత్సరాలు ౪౩౨౪౦౦౦ నలభై రెండు వేల సంవత్సరం. బ్రహ్మమానం ౪౩ సంవత్సరము ఉదకం శోషించినది.

బ్రహ్మ మూడు లోకములన్ని సృష్టి చేసెను. స్వయం భూమున ఒక్క త్రేతాయుగం అర్ధం ద్వాపరయుగ ౧. కలియుగ ౧ వెరశి ౨||౦ యుగములకు మానవ సంవత్సరం ౧౯౪౪౦౦౦ పందొమ్మిది లక్షల నలుబై నాల్గు వేలు. ఇందు దేవమానం సంవత్సరాలు ౫౪౦౦ ఐదు వేలు సంవత్సరం ఇందు బ్రహ్మమానం ౪ నాల్గు ముహూర్తములు ఇందులో సృష్టి నిర్మాణం అయ్యింది.

స్వయం భూమను ఒక్క ఆదియుగమందు సత్యయుగమున కొన్ని సంవత్సరాలు గడిచిన పిమ్మట

వరాహ కల్పంలోని భూలోకం జంబూ ద్వీపమున భారత దేశము ఉండును. అవంతి నగరమును సూర్య వంశీయుడైన ఇంద్రద్యుమ్న మహారాజు నాడు పురుషోత్తమ క్షేత్రమున నీలమాధవ మూర్తి అంతర్ధానమై దారు రూపముగా దారు బ్రహ్మ.......గా అవతరించిరి. జైమిని ఋషి వారు సర్వ పురాణమున పైన వ్రాసిన ......క్షేత్ర మహత్త్వం వైష్ణవ ఉపాసకుల గురించి మహాత్మ్యం చెప్ప ప్రారంభించిరి .... ఇంద్రద్యుమ్న మహారాజు కేవలం ఉత్తమమైనటు వంటి వైష్ణవుడను విష్ణు పూజ యందు..... అత్యంత ఆసక్తి కలిగిన వాడును విష్ణు స్వరూపమైనటు వంటి మూర్తి ఏ విధమున ఉండు...... అని చింతిస్తూ ఉండగా ఒక నాడు రాజసభలోకి ఉండగాను జటాధారి (P.105) అన్న వైష్ణవుడు రాజసభకు వచ్చి రాజును గురించి ఉత్కల దేశములోను ఏకామ్రవనానకు సామీప్యం నీల పర్వతమున విష్ణు ప్రతిమ ఉన్నది. మీరు అక్కడికి పోయి దర్శనం చేయుము. అని చెప్పి ఆ జటాధారి అంతర్ధానమాయెను. ఇది విని రాజు విస్మయుడై తన పురోహితుని గురించి ఆ స్థలం ఎక్కడ ఉండేది చూచి రావలె. తెలుసుకొని రమ్మని అంతట పురోహితుడు నాకు తమ్ముండు విద్యాపతి అనే వాడు బహుదేశం సంచారం చేసినాడు. అతన్ని పంపించి చూచి వచ్చే లాగున పంపిస్తాను అని చెప్పినంతట రాజు ఆ విద్యాపతి అనే అతన్ని సమక్షమున పిలిపించి అతన్ని కేవలం క్షేత్రం చేరి వారం సన్మాన బహుమానములు చేసి

..... నారద ముని వారు వచ్చి కలిశి వృత్తాంతములు పౌండ్ర దేశమున మహానదికి ఉత్తర ...... (P.106) మున గాంచి కటకమనే పట్టణమున చర్చికా దేవి అనే శక్తిని చూచి పూజ చేసిరి. అప్పుడు పౌండ్ర దేశం యొక్క రాజున్ను వచ్చి కలిశెను. ఇంద్రద్యుమ్న రాజు పౌండ్ర రాజు వైష్ణవుడని చాలా సన్మానం చేసి నీల మాధవస్వామి గారి వృత్తాంతము ప్రశ్న చేసి నంతలో పౌండ్ర రాజు చెప్పినది. లోగడ ఆ స్వామిని దేవతలు పూజ చేస్తూ వచ్చేవారు. ఇప్పుడు స్వామి వారు అంతర్ధానమయినారని వింటున్నాను. కాని అనగానే నేను దర్శనం చెయ్యలేదు. అనినంతలో ఇంద్రద్యుమ్న రాజు చాలా విషాదంగా వుండగానే నారదముని ఇంద్రద్యుమ్న రాజుకు ప్రబోధన చేసెను. అప్పుడు ఇంద్రద్యుమ్న రాజు అక్కడ వుండే మహానది దాటి భువనేశ్వరి క్షేత్రాన్ని ప్రవేశించి కృత్తివాస దేవ ఈశ్వరుణ్ణి ఏకాంబరేశ్వరుణ్ణి దర్శనం చేశి కపోతేశ్వర బిల్వేశ్వర అనే రెండు స్థలాల మధ్య తన యొక్క సైన్యము కూడా దిగెను. నాటి దినం అక్కడ నివాసం చేశి రాజున్ను నారదుడు వృత్తాంతములు అక్కడి నుంచి నీలపర్వతానకు పోయి చూచి నంతలో అక్కడ నీల మాధవస్వామి లేకపోతే కుండమున్న రేమి గోచరం కాకుండా ఇసుక పూరితమై యుండెను. ఆ ప్రదేశమున వట తరు వృక్షం క్రింద నారశింహస్వామి వుండగా వారి దర్శనం చేశి పిమ్మట రాజు నీల మాధవస్వామి దర్శనం చెయ్యలేదని చాల విచారాన్ని పొంది. శోకము చేశి ఆ నృశింహస్వామి వద్ద నిల్చి వుండగా ఆకాశవాణి పలికినది " హే రాజా! నీకు

నీల మాధవ స్వామి దర్శనం కనబడదు. వారు అంతర్ధానం అయినారు. గనుక ఇప్పుడు నీవు సహస్ర అశ్వమేధయాగం సంపూర్ణంగా చేస్తే ఆ పిమ్మట శ్వేత ద్వీపం నుంచి వట వృక్షం నాల్గు శాఖలతో కూడుకొని సముద్రంలో తేలుతూ నీలపర్వతం వద్ద చక్ర తీర్థం సాన్నిధ్యమున వచ్చును. అది దారు బ్రహ్మ స్వరూపం. ఆ వృక్షం వుండే శాఖ మధ్య భాగ రక్త వర్ణమున్న శంఖ చక్ర గదా పద్మాంకితముగా నున్న కేవలం సువాసనమున్న కలిగినది. ఆ వృక్షం స్వయంగా విష్ణు మూర్తి అయినది గనుక ఆ వృక్షమును నీవు దర్శనం చేయుము" అని ఈ ప్రకారం ఆకాశవాణి పలికెను.

ఈ వాక్యమును రాజు విన్నాడు నారదమునిన్ని విన్న వారై నారదముని రాజును గురించి చెప్పినది! రాజా! నీవు నీ యొక్క సైన్యంతో పోయి వుండేను. నేను అయిదు దినములు ఇక్కడ వుండి ఈ నృశింహస్వామి ఆవాహనం చేసుకొని నీ వద్దకు వస్తాను. ఈ నృశింహ స్వామి వారిని ఆవాహనం చేశి నీ వద్దకు వస్తే గాని నీవిప్పుడు సహస్ర అశ్వమేధం చేయుటానికి ప్రారంభిస్తే రాక్షసులు వస్తే పాడి చేతురు గనుక ఈ మూర్తిని ఆవాహనం చేశి తెస్తానని నారదముని వారు శెలవు ఇచ్చిన అంతట రాజు తన యొక్క సైన్యం వుండిన స్థలానకు ప్రవేశించెను. అంతలో నారదముని అక్కడ అయిదు దినములు నివాసం చేసిన వారై ఆ నృశింహ మూర్తిని ఆవాహనం చేశి ..... లక్ష్మి పుష్పక విమానమునో Tr పృథివీ దేవి సమేతంగా వుండే నృశింహస్వామిని క్షేంచి వు చేశి నృత్య గీత వాద్యములతో కూడా రాజు వద్దకు చేరెను.

రాజు ఇలా నారదముని వారు తెచ్చిన నృసింహస్వామి వారిని దర్శనం చేసి చాల సంతుష్టుడై నారదముని వారి పూజ చేసిరి ______

ఆ సమయమున విశ్వకర్మ యొక్క కుమారుడు వచ్చి రాజుగారి ఎదుట చేస్తున్న తరుణం రాజు అతన్ని పిలిచి నీలకంఠ స్వామి దక్షిణ భాగమున శతధను అంతరవును పశ్చిమాభిముఖంగా దేవాలయం నిర్మాణం చేయమని సెలవు ఇచ్చినంతట అతడు అదే ప్రకారం దేవాలయం నిర్మాణం చేసి ఇవ్వగా రాజు ఆ నృసింహస్వామి వారిని విధియుక్తంగా సమస్త ఉపచారములతో పూజ చేసి ఆ దేవాలయం ప్రతిష్ఠ చేసిరి ______.

ఇలా నృసింహస్వామి వారికి కుమారుడు గంగా జలంతో కాశీ పంచామృతం గాని నారికేళ జలంతో అభిషేకం చేసి గంధం చామంతి హార మాలల ధూప దీప నైవేద్యం ఘనంగా కర్పూర మిళిత పాయసం ఇలా పూజచేస్తే శ్రీ జగన్నాథ స్వామి వారు దారు బ్రహ్మమూర్తిని దర్శనం చేసిన ఫలమున్ను యాగం చేసిన ఫలమున్ను కలుగును. రాజు దేవాలయం వద్దను దిగిన స్థానంలో అశ్వమేధ యాగం చేయుటానకు గాను ఇంద్రాదులు ...... మున్ను బ్రహ్మాదులు రాజ ఋషులను పాతాళం (P.107) లో వుండే నలు వంటి నాగులున్ను మర్త్యలోకములో వుండే నలు వంటి రాజులు నున్ను ఇలా సమస్తమైన వారిని నిమంత్రణం చేసెను. అదే ప్రకారం వారందరు యాగకాలమందు వచ్చి ప్రవేశించిరి. వారి వారికి యథా యోగ్య ఆసనమున్ను వుండే తాను గృహమును ఇప్పించెను. ఐదు సంవత్సరాలకు సహస్ర

అశ్వమేధ యాగమున్ను సంపూర్ణం అయినది. ఆ యాగ కాలమందు రాజు అనేక గోదానం ఇచ్చినందువల్ల ఆ గోవుల పాదముల చేతనున్ను భూమి త్రవ్వబడి గొప్ప సరోవరము అయి అందు గోవుల మూత్రం పూరితమయినది. ఇదిగాక రాజు దానకాలమందు ఉదకం వల్లనున్ను పూరితమై అందులో ఇంద్రద్యుమ్న సరోవర మని నామాభిధానము కలిగినది. ఇలా సరోవరాన ఎవరు స్నానం చేస్తే మహాపాతకం నాశనమగును.

రాజు యాగానకు వచ్చిన ఇంద్రాది దేవతలు మొదలయిన వారికి యథా యోగ్యం సంభావించే లాగున సన్మాన బహుమానం చేసెను. యాగ పూర్ణాహుతి చేసి అనేక నానా విధమయిన దానములు ఇచ్చిరి. తలను సంతోషపరచి అవభృథ స్నానం చేసెను.

తరువాత చతుశ్శాఖా యుక్తంబైన రక్తవర్ణ శంఖ చక్రాంకితమయిన దారు బ్రహ్మమూర్తి పురుషోత్తమ క్షేత్రము యందు బిల్వేశ్వరం వద్ద సముద్రాన వచ్చిన సమాచారం రాజు విన్నప్పు వంటి వాడై బహు ప్రయత్నం చేసి యాగ స్థలాన్కి తెచ్చి నాల్గు తడికెలు కట్టించెను. ఆ సమయమందు విశ్వ వృద్ధ వడ్లవాడు వచ్చి రాజుతో నేను ఇలా వృక్షానికి దారు బ్రహ్మమూర్తిగా రూపు తీర్చుతాను. నేను ఇలా మరుగున వుండే తడికెలు 21 దినములు వుండి చేస్తాను. ఇదినున్ను వినాగ ఎవరు చూడరాదు. అథవా ఎవరైనా చూచినట్టైతే అతడు అంధకుడున్ను, బధిరుడున్ను అవును గన్క ఎవ్వరినిన్ని చూడనియ్య ఆజ్ఞ ఇస్తే నేను అది ప్రతిమగా

ఉంచబ

~~ఉం~~స్తున్నాడు అని రాజుగారు మనవి చేసి నంతలో రాజు
అదే ప్రకారం కానిమ్మని శెలవు యిచ్చి అదిమొదలు యెవ్వరు
చూడకుండా కాపాడించెను.

త॥ పదిహేను దినములున్ను తదనంత్తరం అతడొకని
పాటు వృద్ధ రూపంగా లోగడ వచ్చిన వడ్లవాడు అదృశ్యుడై
నాల్గు దారు మూర్తులు మాత్రం వుండెను. యీ మూర్తులు యే
లాగున వుండ్డెనంటే ఈ లోగడ జరాసంధునితో వధ
యించరాను(గ సాల్వపురం పశ్చిమము నుంచి యేలాగున
బయలు దేరుదుమిత్తిలా అలాగునే యీ మూర్తు[రూ,లు] ప్రకారం
చెంది. రాజు ఆ మూర్తులను చూచిన వాడై స్తుతి చేసి
దండ ప్రణా[మ]మంబులు సమర్పించి కైవల్యం ఆనందమున
పొందెను. రాజు అప్పుడు నారదముని తోను యీ మూర్తు
లను నీల పర్వతము నందు దేవాలయం కట్టించి
ప్రతిష్ఠ చేయించవలెను గనుక తమరు శుభముహూర్తము
నిశ్చయించి శెలవు యివ్వవలెను. అని నివేదనం చేసెను.
అంతట ఆకాశవాణి పలికినది యేమంటే ఓ రాజా యీ
నాల్గు మూర్తులను 1 బలభద్రునికి శంఖ సమానంగా
శుక్ల వర్ణం

1. జగన్నాథులకు మేఘ మండకత
సమానంగా వర్ణం.

1. సుభద్రకు హరిద్రా వర్ణం.

1. సుదర్శనకు రక్తం వర్ణం.

యీ ప్రకారం ఆ నానా వర్ణంగా వన్నె వేశిరి......

అని ఆకాశవాణి యొక్క వాక్యమున్ను రాజు......

...... ముని విని అక్కడికి .... (P.108) నీల
పర్వతమునకు పోయి కల్ప వట వృక్షమును పశ్చిమం నూరు
హస్తముల యంతరమున శుభదిన స్థిరలగ్న శ్రీ బల్లిత
ముహూర్త విధి యనుక్తంగా అర్ఘ్యం యిచ్చి దేవాలయం
కట్టడాన్ని ప్రారంభించి బహుద్రవ్యం యిచ్చి సహస్రం
హస్తప్రమాణం శిల్ప శాస్త్ర ప్రమాణంగా దేవాలయం
కట్టించి నారదముని చేత గర్భ ప్రతిష్ఠ చేయించిరి.

ఆ సమయమున వక బూద్వది బ్రాహ్మణుడు
రాజు వద్దకి వచ్చి రాజా నీది బహు భాగ్యము అనిన్ని
(ప్రపంచ)ల దేశంలో మానవులు దారు బ్రహ్మమూర్తిని
దర్శనం చేసి కృతార్థులు అవుదురు గనుక స్వామిని యే
లాగు ప్రతిష్ఠ చేయవలెనో ఆ ప్రకారం చేయించవలె
నని చెప్పెను.

తరువాత రాజు నారదముని తోను స్వామి
వారిని యేలాగున ప్రతిష్ఠ కావలెననగా నారదముని
వారు బ్రహ్మ వస్తే గాని ప్రతిష్ఠ కాదు. నేను
పోయి పిల్చుకొని వస్తాను. అనినంతట రాజు నేనున్ను
మీ వెంబడి వస్తాను. పిల్చుకొని పోవలసినది. అనగా
పుత్రవంతం మీరున్ను నా వెంబడి వచ్చేది. అనదంతట
రాజు తన పరివారం విడ్చి తాను నారదుని వెంబడి వారిరి
[వి]మాన రూఢుడై బ్రహ్మ ద్వారమునకు పోయి ద్వారమున పోయి
నంతట అక్కడ యింద్రాది దేవతలున్ను ఋషులున్ను
అనేక దివసములనుంచి బ్రహ్మ యొక్క దర్శనార్థం నిరీక్షించు
చున్నారు. బ్రహ్మ యొక్క ద్వారపాలకుడైన మహేకం చేర

అనువాదు నారదమునితో ఇప్పుడు నీకు బ్రహ్మ యొక్క
దర్శనానికి సమయం కాదు. అనగా నారదముని ఆ
ద్వారపాలకులతో మర్త్య లోకము యొక్క రాజై నా ఇంద్ర
ద్యుమ్న రాజు .... నీ వద్ద నున్నదని. మేము సమయము
చూచి రాజుకు బ్రహ్మ యొక్క దర్శనం చేయిస్తాము అని
నారదముని బ్రహ్మ వద్దకు పోయి దండ ప్రణామము చేసెను.
అప్పుడు బ్రహ్మ వద్ద గాయనం అవుతూ ఉండెను. క్షణ
మాత్రం కాగానే గాయనం నిలువగా నారదముని ఇంద్ర
ద్యుమ్న రాజును బ్రహ్మ వద్దకి పట్టుకొని పోయెను. అంతట
బ్రహ్మ రాజును చూసి వద్దకు పిలిచెను. నీవు ఎంత శ్రమతో
ఏమి కారణం వచ్చినావు అనగా రాజు దారు బ్రహ్మ ఆ
వారము యొక్క వృత్తాంతము సాంతంగా మనవి చేసి
తమరు అక్కడ వస్తే ప్రతిష్ఠ అవును అని మనవి చేసి
నంతట బ్రహ్మ రాజును గురించి నీవు ఇక్కడికి ఎప్పుడు
వచ్చినావు అనగా రాజు కొన్ని గడియలు ఇప్పుడే వచ్చినానని
నివేదనం చేసెను.

అందుకు బ్రహ్మ ఆజ్ఞాపించినది. నీవు ఇక్కడికి
రన్నిగ — వచ్చి 2 గ. డెబ్బై యొక్క చతుర్యుగములు అయినవి. ఇప్పుడు
నీవు (మృత్యు) మర్త్య లోకమునకు పోయి స్వామి వారికి ప్రతిష్ఠా
ర్థం కావలసిన సామగ్రి చేసేది. మేము వస్తాము.
అనగా రాజు చాలా ఆనందం సంతోషి ఉండెను. అది
బ్రహ్మ గ్రహించి రాజు వెంబడి నారదుని [illegible] పద్మనిధి
నిచ్చి విశ్వకర్మను మొత్తం పోయి అక్కడ కావలసిన పదార్థ
ములు నెరవేర్చేది.

అక్కడ బ్రహ్మ ద్వారమున ఉన్న దేవతలకు దూర్వాస
ఋషిగారు. వారి అందర్ని బ్రహ్మ యొక్క దర్శనం
చేయించిరి. అప్పుడు బ్రహ్మ ఈ దేవతలను చూచి
మీలో కొందరు ఇంద్రద్యుమ్న రాజుతో కూడ మర్త్య
లోకానికి పోవలసినది. అని ఆజ్ఞాపించెను. త|| ఇంద్ర
ద్యుమ్న రాజు నారదముని పద్మనిధి విశ్వకర్మను మొత్తం
ఇంకను కొందరు దేవతలతో కూడా మర్త్య లోకము
పురుషోత్తమ క్షేత్రమునకు ప్రవేశించిరి. అక్కడ రాజు
చూడగా - - - - - - - - - - - - - - గాలించినది. - - -
- - - - - - తన వంశం వారు యెవరున్నారు అగపడ.....
2 ..... (తన వంశం వారు ఎవరున్నారు అగపడ)......
...... ఈ అనే రాజు (P.109) అనే వాడు రాజ్యభారం
చేస్తూ వుండి అతడు నీల పర్వతము యందు ఇంద్రద్యుమ్న
రాజు కట్టించిన దేవాలయంలో తాను మాధవ ప్రతిమను
ఉంచి పూజ చేయుస్తూ వుండెను. దారు బ్రహ్మ మూర్తి
ఇంద్రద్యుమ్న రాజు యొక్క యజ్ఞశాలలో వుండి అరణ్య
మై వుండెను. ఈ వృత్తాంతము గాల మాధవ రాజు
తెలియదు. అప్పుడు మ|| రాజు వచ్చి నీల పర్వతంలో వుండే
దేవాలయం నాది అని అంటున్నారని దూతముఖంగా విన్న
వాడై ఆ రాజు ఎవ్వరు మా దేశమునకు రావడానికి
కారణం ఏమి అతనితో యుద్ధము చేస్తాను అని సైన్యం
సిద్ధం కావలెనని సెలవు ఇచ్చినంతట అతని మంత్రి
రాజుతో మనవి చేసెను. నేను లోగడ నుంచి విని నది
ఏమంటే ఇంద్రద్యుమ్న మహా రాజు అనే రాజు నీల పర్వత

మూలలో దేవాలయం కట్టించి విష్ణుప్రతిమను అందులో
ప్రతిష్ఠ చేయించే నిమిత్తం ఆ రాజు ఉద్యుక్తుడు బ్రహ్మను
పిల్చుకొని రావడానకు బ్రహ్మలోకానకు పోయిరాదని విన్నారు.
అనినంతట కాలమాధవ రాజు ఇంద్రద్యుమ్న రాజుగారి దరిశ
నార్థమై పోయి దరిశనం చేసినంతలో ఇంద్రద్యుమ్న రాజు
కాలమాధవ రాజుకు సన్మానం చేసి అతనితో ఇంద్రద్యుమ్న
రాజు శలవిచ్చినది. పైన వ్రాసిన దేవాలయంలో స్వామి
ని మేము ప్రతిష్ఠ చేయిస్తాము. వాటికి కావలసిన పదార్థ
ములు మీరు నెరవేర్చ వలసినది............ వాని ప్రతిష్ఠ
చేయించి బ్రహ్మలోకమునకు పోతున్నాము..............
రాజ్యము నున్ను దేవాలయమున్ను మీవే గాని వేరే లేదు అనగా
కాలమాధవ రాజు చాలా సంతుష్టుడై అదే ప్రకారం సామగ్రిని
సిద్ధం చేయిస్తున్నా.......... మనస్సులో విచారించి ఇం
రాజు అయితే తిరుగ బ్రహ్మలోకా..... లచ్చి నాడు సత్యం
అని విచారించెను. సామగ్రి సిద్ధం చేయించెను........
నారద మునిగారు ఇంద్రద్యుమ్న రాజుతో శెలవిచ్చినది.
పద్మనిధి, విశ్వకర్మ యింకా కొందరు దేవతలు వచ్చి వారు
గనుక దేవాలయం స్వామిని ప్రతిష్ఠ చేయించే యత్నం కాను
వలెనని రాజున్ను నారద మున్నిన్ని పైన వ్రాసిన దేవతలు మొద
లయిన వారిని వారి వారిని ఆయా పనులకు నేమించి బ్రాహ్మ
ణ్యవజ బుద్ధి బ్రహ్మ రాక.......... బ్రహ్మను సాటింగా
దేవాలయం ప్రతిష్ఠ చేసెను.

తే॥ బ్రహ్మలోకము నుండి బ్రహ్మ వచ్చి దారుమూర్తి
దరిశనం చేసి సాష్టాంగ.......... దనం చేసి మూడు రథాలు

చేయించి అందులో పైన వ్రాసిన మూర్తులు నాల్గు వెంచేపు
చేసి రథాన్ని ---------- ర దక్షిణ చేసి దేవాలయానకు
పూర్వ దిగ్భాగమున వున్న సింహద్వారమునకు వచ్చి......
బ్రహ్మ దేవతలు మొదలయిన వారు స్వామిని రథాన నుంచి దింపి
పట్టె తాళ్ళలో దారి ----- మోసి మంత్రవత చేసి స్వామి
వారి శాస్త్రం దేవతలు పట్టుకొని దేవడు నడిచే మర్యాదలాగ
వెంచేపు చేసుకొని దేవాలయంలో గర్భగుడిలో ముందు
సింహాసనం పైన వెంచేపు చేయించి బ్రహ్మదేవునికి పూజ
కాంతు ప్రారంభం కాయవలెనని లేక మంత్రంతో ------
ప్రాంతె కాంతవలెనని కూర్చుండి బ్రహ్మ తనతోటి ఇంకా మూర్తులను
ఎలాగాన ధ్యానం చేయవలెనని విచారించినంతట ఆకాశ
వాణి పలికినది.

౧ కామసుందర మూర్తి అని జగన్నాథ స్వామి
౧ కుంద పుష్ప........ ఇం ల్యంగా బలభద్ర స్వామి
౧ కుంకుమ .... సుభద్ర మూర్తి
౧ రత్నన .... (Page. 110)

[ఇచ్చట కొన్ని పత్రములు శిథిలమై చినిగి పోయినవి]

BREAKS OFF - FOLLS WANTED-

లు చేసి........ వ (P. 111) మొదలయిన వారు అవశ్యం
ధర్మ కార్యం తత్కాలమందే కావలసినది. అని అనేక
ంచి రాజాకం మనవి చేస్తున్నారు. ఇంపన్నెండునూరు మూరల
పొడ్గు కట్టించవలెనంటే బహుదినములు పట్టును. శరీరం
శాశ్వతం కాదు. గనుక ౯౦ (90) తొంబై మూర పొడ్గు అయితే
త్వరగా అవును అని మనవి చేసినంతలో రాజు నేను అయితే

నారు మూరల పొడుగు కట్టించవలెనని నిరూపించినారు. అదే ప్రకారం శాంతపలక్ష్మిదని ఆజ్ఞాపించినంతట మంత్రి సామంతులు మనవి చేస్తారు. పనులకు ఆరంభించి కొన సాగక పోతే పాపం లభిస్తున్నది గనుక తమైన చెప్పిన ప్రకారం అయితే పని తుదకు ముట్టును. అనగా రాజు గారు అదే ప్రకారం శాంతమని శల్యం యిచ్చి భట మిత్రులు అనగా బ్రాహ్మల నున్ను శిల్పవారిని పిలిపించి స్వామి వారి మందిరం రేఖ విధంగా కట్టవలె అనగా భట మిత్రులు మనవి చేస్తారు. ౩౬ విధములుగా కట్టడానికి ధర్మశాస్త్రంలో చెప్పబడినది. అందులో ౨౦ విధములు వృత్తము యిందులో శ్రీవత్స ఖండ నాల విధంగా కట్టి సర్వోత్తమ మున్ను స్వామి వారికి కైవళం ప్రియమైనది. అనగా రాజు విని అదే ప్రకారం శాంతపలక్ష్మి అని నిశ్చయించి రాజు పట్టానకు అయ్యె ౧౪ అంకకు వృశ్చికం ౭ జీవవారం శ్రీ పురుషోత్తమ కటకంలో నీల సుందరగిరి శిఖరమైన విజయ మల్లిక పాలన రాజు గారు విజయంతం చేసి పాత్ర మంత్రాలతో వుండేటప్పుడు పరమహంస సన్యాసిన్ని వుండిరి. అందులో ప్రాంణ్ణాలు ముఖ్యమైన వారి పేర్లు.

౧ దామోదర పుణ్యతీర్థ మహాపాత్ర

౨ నీలకంఠ గురు మహాపాత్ర

౩ బలభద్ర రాజగురు మహాపాత్ర.

౪. జగన్నాథ చంపతి పాలం బాబాకి మహాపాత్ర.

ఇది గాక సమస్త పరివారాలున్ను బ్రాహ్మలంకా అనే వారు స్వామి వారి మందిరాన ప్రధానిగా ఉన్న పనులను

వెలవేక్ష్య వాడున్ను వుండిరి. అప్పుడు రాజగారు మహాపాత్రుడు అనినది ఏమంటే॥ వదెశదేశము యందు కీర్తి లభ్యాత నిమిత్తం శ్రీ పురుషోత్తమ క్షేత్రంలోను నీల సుందర గిరి శిఖరమున శ్రీ జగన్నాథ స్వామి వారు పాదమున శరణం చేసి అత్యంత వైష్ణవ భక్తి కలిగి పూర్వమున వున్న స్వామి వారి మందిర విప్పించడానకు రాజు కర్తవ్యుడు అని దేవళం కట్టడానికి శ్రీ హస్తం రాజా స్వహస్తం కాలత సేవ్య గనక నిలువు రాజు చేతికి యిలయ్యా గా రాజు తన రెండు హస్తం కాలత కాలిచి వచ్చి దండ యిచ్చెను. అప్పుడు తొంభై మూరల యున్నత మున్ను నలభై అంగడం వెడల్పు. యిందులో గుడి ౧౬ పద్ధారు మూరలు స్వామి వారి సన్నిధిని మధ్య మంటపం యిలా దేవ..........చ దానకు స్వామి వారు గుడి పనులు అతిశ్య వరకు వుండడానికి గర్భగుడికి వుత్తరం నవ్వబ.. ....అనగా ఒక రాగికి ఆరు మూరలు లుఁవంటి బికరాల్ని తూవిస్తాది యిందు వెనకే.......త్ర గాను ౩ బికల మందిరం యిలా మండపం పెడువలయింది మండపం యిలా మంత........ శ్రీ తీర్థ చేసి సుమూర్త బరాచి స్వామి వార్ని యిలా మండపాన వెంబెత్తు చేయించి రాజు రెండు ౧౨ అంకకు శాలిమా ఫాల్గుణ శుద్ధం నైన ఏకాదశి గురు వారం నాడు ....౪ లక్షాదిరవలు సంపూర్ణం వృషభలగ్నం అరజి ముహూర్తం యిందు దేవళం కట్ట(P 112) డానికి ప్రారంభం చేయించి సంపూర్ణం చేయించెను. మధ్య మంటపమును కట్టించి ఆ మధ్య మండపానకు చెరినట్టి ౩ మూరల దేవాలయాలు యిందులో వరహా నృసింహ త్రివిక్రమ

ఈ మహాలక్ష్మి నిరా దేవళం అనిపేరు. వెరశి దేవళం
నాల్గు స్వామి గర్భ గృహం ౧. ముఖ మంటపాన్ని ప్రాగ్భాగ (ఉభయపార్శ్వ . . . చంద్రశాలా మండపం)
ముందు జగ మోహన మండపం ౧ రెండూ యిందుకు ప్రాగ్భ
గమున చిత్రా సాపతి నక్షత్రాన మండపాలు ౨ స్వామికి
దక్షిణ భాగమున -అగరు వృక్షం దిగువ ఖండ సాళ ఘటనా
మఖ నృసింహ స్వామి వారి మందిరం ౧. యిందుకు తూర్పున
నృసింహస్వామి వారి మండపం నృసింహ స్వామికి పశ్చిమ నూ
రంభ గణపతికి మందిరం ౧ ఈ పశ్చిమ దారు మందిరం పైన
ఉటికె వేళ్ళ మండపం ౧. ఈ పశ్చిమం సిద్ధ(ప్రకట)బింబ (బటం)
లాక్షి దేవి మందిరం. యిందుకు ముఖ మంటపం సహా
మందిరం ఈ ఉత్తరం సరస్వతీ దేవి ముఖ మండపం
సహా మందిరం ఈ ఉత్తరం లతాంబా దేవి అనగా కాళీ
మందిరం ౧. ఈ ఉత్తరం శ్రీ మహాలక్ష్మి దేవి మందిరం
ముఖ మండపం సహా ౧. ఈ తూర్పున యింద్రదేవుని
మందిరం ౧. ఈ తూర్పు తోరణ మండపం ౧. ఈ తూర్పు
పశ్చిమాభి ముఖ ముఖంగా సప్త దేవి మందిరం. జగన్నాథ
స్వామి వారికి ఈ ఈశాన్య భాగం స్నాన మండపం. స్వామి
వారు స్నానం చేసే స్థలం ౧ స్వామికి ఉత్తర భాగం కైలాస
ఘటనాలలో ఈ కాశీవిశ్వేశ్వరుని దేవళం ౧. ఈ ఉత్తరం
ఉత్తరాణి దేవి చిన్న మందిరం ౧ స్వామి వారికి దక్షిణం
వట వృక్ష మూలమున వటేశ్వరుని మందిరం ౧ సమీ
పమున వట మంగళాదేవి చిన్న మందిరం. ౧ వట గణపతి
మందిరం ౧ వట వృక్ష మూలానకు చదరం అరుగు ఈ పశ్చిమం
అనంత పురుషోత్తముని మందిరం ఈ పశ్చిమా (వామ) దేవ క్షేత్ర పాల

వారి మందిరం ౧. స్వామి వారి దేవాలయం చుట్టూ దిగువ రాళ్ళ
పరచిన ప్రాక్ ద్వారమున్ను ౭ ౨ సోపానాలు దక్షిణ ద్వారాన్ను
౨ ౧ సోపానాలు ఉత్తర ద్వారాన్ను ౨ ౧ పశ్చిమ ద్వారాను
౧౯ సోపానలు గలిగి లోపలె యిదు చుట్టు వలయంగాను
ప్రాకారం చతుర్దిక్కుల నాల్గు గుమ్మటాలు చతుర్ద్వారములు
యిందులో మొదటి ద్వారము జయ విజయులు రెండవ ద్వారమున
చండ ప్రచండులు మూడవ ద్వారమున కుముద కుముదాక్షులు
నాల్గవ ద్వారమున నంద సునందులు అష్ట దిక్కులయందును
అష్ట దిక్పాలకులుల చిన్న మందిరములు ౮ పూర్వ మహాద్వార
ము యిందుకే సింహ ద్వారమని పేరు. యిక్కడ శిలతో
రెండు సింహములు వున్నవి. దేవాలయం పైన రాళ్ళతో
చదరాన్ని సారె కట్టిన స్థలం గుడికి వెలపటను తిరాకు మంది
రం ౧ వెరశి దేవాలయాలు.

జగన్నాథ స్వామి దేవాలయం ౧ (కడప) (కట్టి) చిల్లర
దేవాలయాలు ౨౪ (25) నాల్గు ద్వారములు ...... యిందు నాల్గు
దేవళాలు ౮ వెరశి ౩౦ మండపాలు ౫ నాల్గు దిక్కులకు సోపా
నాలు .... రత్నమైన ప్రాకారం ౧ యిది చతురస్రమై
యున్నది యిక్కడ తెలుగులో నాల్గు ప్రాకారం .... నాలు
నాల్గు పైన వాత్సనతి విక్రమ నృసింహ వరాహాది ఈర
దేవాలయాలు ౩ .... విఘ్నపతి ౨ అష్ట దిక్పాల
కులు ౮ వెరశి ౧౩ సింహద్వారమున వుండే సింహాలు ...
...... ౫౦-౫౮ ఈ దేవాలయాలలో జగన్నాథ
స్వామి దేవాలయంలో కనకమున్ను కనకఖచితమైన మండప
మును సింహాసనమున్ను సింహాసన వద్ద రెండు యిందున్ను

బంగారు తో అచ్ఛాదన చేసినది (P. 113) ముఖమండపానకు
రెండు కవాటములకు వెండి తో అచ్ఛాదన చేశారు. ఇది
గాక జగన్నాథ స్వామి వారి ఆభరణాలు సింహాసనం, స్వామి
వారి వెంచేసే స్థళమున సువర్ణ పీఠమున్ను స్వామి వారు సింహా
సనంపై వెంచేసి ఉన్నప్పుడు బిగించదానకు సువర్ణ కాంతిల
ధూపదీప షోడశోపచారములకు వృషభోగం అర్పించేది
అనిన్ని సువర్ణం తోనున్ను పూజలకు నైవేద్యం మొదలైన
పదార్థముస్ను ఉంచదమునకు సువర్ణ పాత్రములున్ను
స్వామివారు పవ్వళించేటందుకు సువర్ణ ఘట్టములున్ను ఆండ
ళతో వివాహనంపైన మున్ను సువర్ణ మండపం చేయించి మరిన్ని
ఛత్ర చామరములు ప్రతిష్ఠ సంభారములున్ను బ్రాహ్మణులకు
దక్షిణలు సహా గాను ఇందుకు అయిన ద్రవ్యం జమా ఖర్చు:-

జమా:- ౮౭ ౬౬౦౦౦ సేమవల్లను జమా మాడలు అనగా
మొహరీ ౧కి రెండు మాడలు వంతున మాడలు.

ఖర్చు:- ౧౨ ౧౦౦౦౦ నెలకందాయం భాండారం నుంచి
తెపించ్చిన పెటి అనగా పెట్టెలు ౧౩౪ కి ౨౦౦౦౦౦ అంక్క
మొహరీ పెట్టెలు ౨౫ కి పెట్టె ౧కి ౬ వెల మాడలు వంతున అయ్ని
మాడలు.

౧౦౦౦౦౬ విజయ మొహరీ పటి అనగా పెట్టె ౧కి ఒక మాఢలు
లెంక్క వంతున పెటి ౧కి పదివేల వంతున ౧౦౦౦౦౦౦ మాడా
మత్రా పెటి ౧౦౦ కి పదివేలు వంతున ౧౨ ౧౦౦౦౦ పెటిలు
౧౩౪ కి.

౮౦౦౦౦ ఇది గాక భండారం నుంచి రత్నాలు ఇచ్చిన
క్రయం మాడలు ౧౨ ౫౦౦౦౦ ఖర్చు పన్నెండు లక్షలయాభై.

వేల మాడలు రాజా రతొక్క గురు ఉయ్యి నెలకంద......
..... పశానకు ఇచ్చి రాత్రవ్యం పరమహంస పాదపయి
అనే బ్రాహ్మణుని వారి తేనికి వస్త్రం బహుమానం ఇచ్చి
దేవాలయం మొదలైనవి కట్టించమని శెలవ.........
తని వెంబడి వుండేటానకున్ను స్వామి వారి కైంకర్యనకు
సామాయం కాదానకు .... రు స్వర్ణాన్ని మెన్ను
మంది జాగాన్తా అనగా తుపాకులు ధరించిన పదాతులు
(P. 114) లైను చేసి ఇదిగాక రాజా రతొక్క దేశము
లలో వుండే ప్రధానులు పాత్రలున్ను, జమీందార్లు మొద
లయిన వారి పేరను స్వామి వారి కైంకర్య విషయమునకు
గాను పరమహంస బాజ్బపేయీ శాస్త్ర ప్రకారం కావల్సిన
సమానములున్ను అక్కడ అక్కడ వుండే శిల్పవారు నేరాల
జినాలున్ను వచ్చేది. అని వత్స అజ్ఞాపత్రం వారికి పరమ
హంస (బాదప్పయికి) ఇచ్చిరి. అదే ప్రకారం అతడు దేవాల
యములు పనులు సాంతంగా చేయించి స్వామి వారిని దేవా
